NSS_NITW has taken the initiative to visit the Tribal School to help them in improving their studies and extra-curricular activities every weekend. Under this program, NSS_NITW student volunteers not only help with studies but also imbibe values and morals in the students.

As a part of the tribal school visit, NSS_NITW student volunteers interacted with each and every student to clear their ambiguities in academics. Moreover, weekly progress is going on and a plan of action is being strategized accordingly to bring solutions to their problems in future visits.





New Equipments Installed

1. BET Surface area analyzer procured under Plan Grant



2. Gas Chromatograph (GC)



PUBLIC RELATIONS and MEDIA COVERAGE

టార్గెట్.. ట్రాన్సిట్..

2040 ట్రాన్సిట్ ఓరుగల్లే లక్ష్యంగా సలహాలు

- ప్రజా రవాణాతోనే మెరుగైన సమాజ నిర్మాణం
- 50 ఏళ్లుగా ట్రాన్స్‌పోర్ట్ రంగంలో సూచనలు ట్రాఫిక్ సెన్స్‌తో ఇంధన ఆదా, సురక్షిత ప్రయాణం
- 'సాక్షి'తో అట్లాంటిక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీర్స్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మూర్తి బీవీ.బొండాడ



కాజీపేట అర్బన్: మెరుగైన ప్రజా రవాణా వ్యవస్థకు ఓరుగల్లు లక్ష్యంగా నిట్ వరంగల్ వేదిక కానుంది. టార్గెట్-2040 ట్రాన్సిట్(రవాణా) కోసం మున్సిపల్, కుడా అధికారులకు సలహాలు, సూచనలు అందజేసేందుకు యూఎస్ గవర్నమెంట్ సౌజన్యంతో ఫుల్‌బ్రైట్ సంస్థ, నిట్ వరంగల్ అనుసంధానంగా ఫుల్‌బ్రైట్ స్పెషల్ ప్రోగ్రాం చేపట్టనున్నారు. ఈ మేరకు అట్లాంటిక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీర్స్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మూర్తి బీవీ.బొండాడ 'సాక్షి'తో శనివారం తన మనోభావాలను పంచుకున్నారు. కాజీపేట నుంచి వరంగల్ వరకు గల 12 కిలో మీటర్ల నిడివిని తొలుత అధ్యయనానికి తీసుకున్నారు. ట్రాన్సిట్ ఓరుగల్లుగా తీర్చడమే లక్ష్యంగా యూఎస్ నుంచి నిట్ వరంగల్‌లో 42 రోజులపాటు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం చేపట్టారు. ఆ వివరాలన్నీ ఆయన మాటల్లోనే...

కాకినాడ నుంచి యూఎస్‌లోని ఫ్లోరిడా వరకు..

ఏపీలోని కాకినాడకు చెందిన నేను కాకినాడలో ఉన్నత విద్య పూర్తి చేశాను. పీఆర్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి.. ఆంధ్రా, కడప, అనంతపురం పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రొఫెసర్‌గా సేవలందించాను. త్రిపుల్ ఐటీ ఖరగ్‌పూర్‌లో సిటీ ప్లానింగ్‌లో పని చేస్తున్న తరుణంలోనే 1969లో కాకినాడ నుంచి యూఎస్‌లోని ఫ్లోరిడాకు ప్రయాణం ప్రారంభించాను. ట్రాన్స్‌పోర్ట్ అండ్ ట్రాఫిక్ ఇంజనీరింగ్‌లో మాస్టర్, పీహెచ్‌డీ పూర్తి చేశాను. 1972 నుంచి 2022 వరకు అమెరికాలోని పలు ప్రాంతాలకు ట్రాన్స్‌పోర్ట్ రంగంలో యూఎస్ గవర్నమెంట్‌కు సూచనలు అందజేస్తున్నాను.

లాంగ్ రేయిన్ ట్రాన్స్‌పోర్ట్ విధానంతో...

అమెరికాలో ప్రతి ఇంటికి కారు ఉంటుంది. ప్రజా రవాణా వ్యవస్థ(బస్సు) సౌకర్యం ఉన్నా వినియోగం తక్కువ. దీన్ని మెరుగుపర్చేందుకు లాంగ్ రేయిన్ ట్రాన్స్‌పోర్ట్ విధానంపై సూచనలు అందజేస్తూ.. పర్యవేక్షణ కొనసాగిస్తున్నా. ప్రస్తుతం వివిధ రకాల వాహనాలపై ప్రయాణం చేసే వారిని అధ్యయనం చేస్తున్నా. 30 ఏళ్లకు నాటి జనాభాకు అనుగుణంగా లాంగ్ రేయిన్ ట్రాన్స్‌పోర్ట్ విధానంతో మెరుగైన రవాణా, ప్రయాణ వ్యవస్థ సాధ్యమవుతుంది.

ట్రాఫిక్ సెన్స్ కల్పించాలి...

పాలకులు ప్రజా రవాణా సౌకర్యం కల్పించాలి. రహదారులపై సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, బస్సు, కారు, టూ వీలర్లకు అనుగుణంగా మార్కింగ్ ఏర్పాటు చేయాలి. ఆయా మార్కింగ్‌లకు అనుగుణంగా ప్రయాణం చేసేలా ట్రాఫిక్ సెన్స్ కల్పించాలి. తద్వారా సురక్షితమైన ప్రయాణంతోపాటు ఇంధనం ఆదా అవుతుంది. వాహన కాలుష్యం తగ్గుతుంది.

అమెరికాలో సిటీ యాక్ట్...

అమెరికాలో కాళ్లు లేకున్నా కారు మాత్రం ఉంటుంది. ఇంటికో కారుండటం వల్ల పార్కింగ్, ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. దీంతో కంప్లీట్ సిటీ యాక్ట్ పేరిట సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, బస్సు, కారు, టూవీలర్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కువగా కారు ట్రాక్‌లను గతంలో ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం వాటిని తొలగించి కంప్లీట్ సిటీ యాక్ట్ అమలు చేస్తున్నారు.

26న కుడా అధికారులతో...

నిట్ వరంగల్ విద్యార్థులతో 42 రోజులపాటు ఇంటర్న్‌షిప్ అవడంతోపాటు అధ్యయనం చేయిస్తా. ఈనెల 19న రాష్ట్రస్థాయిలో ట్రాఫిక్, కుడా, మున్సిపల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు, సలహాలు స్వీకరిస్తాం. ఈనెల 26న కుడా అధికారులతో భేటీ అయిన తర్వాత ట్రాన్సిట్ ఓరుగల్లుకు సూచనలు చేస్తా.

అందరికీ అనుగుణంగా ప్రజా రవాణా వ్యవస్థ

సామాన్యుడి నుంచి ఉన్నత స్థాయి వారికి అనుగుణంగా ప్రజా రవాణా వ్యవస్థను అందజేయాలి. ఇందుకోసం బస్సులు పెంచాలి. ప్రజా అవసరాలకు అనుగుణంగా బస్సులను కారు మాదిరిగా ఆకర్షణగా, స్టాపులు పెంచడం వల్ల ప్రతి ఒక్కరూ ఎక్కేందుకు ఆసక్తి చూపుతారు. కారు, టూవీలర్ కంటే బస్సు ప్రయాణం సురక్షితం. దీంతో ప్రజలకు ఇంధనం ఆదా.. ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి ట్రాఫిక్ సెన్స్‌ను పెంచేందుకు ట్రాక్‌లు, ప్రజా రవాణాకు బస్సు సౌకర్యం పెంచాలని ఆశిద్దాం.

సాక్షి వరంగల్ సిటీ Sun, 10 July 2022
https://epaper.sakshi.com/c/69086931



ఈ రోడ్డుపై నీళ్లు నిలవవు!

వరంగల్ నిట్‌లో 'పోరస్ ఆస్ఫాల్ట్' రోడ్డుపై పరిశోధన • లోతట్టు, ముంపు ప్రాంతాల్లో ప్రయోజనం

కాజీపేట అర్బన్: ఏ చిన్నపాటి వాన కురిసినా రోడ్లపై నీళ్లు నిలుస్తాయి. వచ్చిపోయే వాహనాలతోపాటు పాదచారులకూ నరకమే. అదే భారీ వర్షాలు కురిస్తే రోడ్లపై నీళ్లతోపాటు లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతుంటాయి. ఇలాంటి పరిస్థితికి చెక్ పెట్టేందుకు తోడ్పడే 'పోరస్ ఆస్ఫాల్ట్' రోడ్లు, పేవ్‌మెంట్ల నిర్మాణంపై వరంగల్ నిట్ నిపుణులు పరిశోధన చేస్తున్నారు. నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు ఇంకిపోయే ఈ తరహా రోడ్లను.. విదేశాల్లో వలుపోట్ల పార్కింగ్ స్థలాలు, ఉద్యానవనాలు వంటి చోట్ల ఇప్పటికే వినియోగిస్తున్నారు. దీనిని మన పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేయడంపై నిట్ సివిల్ విభాగం ట్రాన్స్‌పోర్ట్ డివిజన్ ప్రొఫెసర్ ఎస్.శంకర్, పీహెచ్‌డీ స్కాలర్ గుమ్మడి చిరంజీవి పరిశోధన చేస్తున్నారు. 'పోరస్ ఆస్ఫాల్ట్ రోడ్డు/పేవ్‌మెంట్లతో నీరు నిల్వ ఉండకపోవడం వల్ల దోమలు, ఇతర కీటకాలు వృద్ధి చెందవని.. రోగాలు ప్రబలకుండా ఉంటాయని వారు చెప్తున్నారు.


నిట్‌లో 'పోరస్ ఆస్ఫాల్ట్' శాంపిల్

ఎప్పటికప్పుడు నీటిని పీల్చేసుకుని..

- సురక్షితమైన ప్రయాణానికి వీలు కల్పించే తారు, సీసీ రోడ్డు మాదిరిగానే 'పోరస్ ఆస్ఫాల్ట్' రోడ్డు ఉంటుంది. సాధారణంగా తారు, సీసీ రోడ్లను నాలుగు దశల్లో మట్టి, కంకర, తారు లేదా సిమెంట్ వినియోగించి నిర్మిస్తారు. ఇవి పూర్తిగా గట్టి పొరలా ఉండిపోయి.. లోతట్టు ప్రాంతాల్లో నీళ్లు నిలుస్తాయి.
- 'పోరస్ ఆస్ఫాల్ట్' పేవ్‌మెంట్/రోడ్డును 16 దశల్లో వేర్వేరుగా నిర్మిస్తారు. వివిధ పరిమాణాల్లో ఉన్న కంకరను వినియోగిస్తారు. రోడ్డు దృఢంగా ఉంటూనే.. పెద్ద సంఖ్యలో చిన్నచిన్న రంధ్రాలు ఏర్పడేలా చూస్తారు. నీటి ప్రవాహానికి తగినట్టుగా రంధ్రాలు ఉండేలా చూస్తారు.
- వర్షాలు పడినప్పుడు ఈ రోడ్లు నీటిని పీల్చుకుని భూగర్భంలోకి పంపేస్తాయి. వెంట వెంటనే నీళ్లు ఇంకిపోవడం వల్ల నిల్వ ఉండటం, ముంపునకు కారణం కావడం వంటివి ఉండవు.
- పట్టణాల్లో ఇలాంటి రోడ్లు/పేవ్‌మెంట్లను నిర్మించినప్పుడు వాటి దిగువ నుంచి నీళ్లు డ్రైనేజీల్లోకి వెళ్లిపోయేలా ఏర్పాట్లు చేస్తారు. దానితో ఎంతగా వానపడ్డా నీళ్లు నిలవవు.

ముంపు నివారణ కోసం..



నిట్ వరంగల్ క్యాంపస్‌లో తొలుత పోరస్ ఆస్ఫాల్ట్ రోడ్డును 50 మీటర్ల మేర ఏర్పాటు చేయనున్నాం. దానిని పరిశీలించి అవసరమైన మార్పులు చేస్తాం. గ్రేటర్ వరంగల్‌లో వాన ముంపును నివారించేందుకు ఈ విధానాన్ని అందజేస్తాం. సైడ్ డ్రెయిన్స్ లేని ప్రాంతాల్లో, ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో ఈ రోడ్లను వేయడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. - శంకర్, ప్రొఫెసర్, సివిల్ విభాగం

నిట్ లో బ్లడ్ డొనేషన్

ఇంటర్నేషనల్ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా వరంగల్ నిట్‌లో స్టూడెంట్లు బ్లడ్ డొనేట్ చేశారు. నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు, డీన్ రవి కుమార్ ఈ ప్రోగ్రాంను ప్రారంభించారు. దాదాపు 150 మంది రక్త దానం చేశారు.
- కాజీపేట, వెలుగు



విజ్ఞాన శాస్త్ర ప్రచారానికి జర్నలిస్టులే వారధులు

నిట్ డైరెక్టర్

ఎన్‌వి.రమణారావు



మాట్లాడుతున్న నిట్ డైరెక్టర్ ఎన్‌వి.రమణారావు

కాజీపేట, జూలై 1: జర్నలిస్టులు తమ విధి నిర్వహణతో పాటు విజ్ఞానశాస్త్రాన్ని ప్రచారం చేయడంలో ముందంజలో ఉండాలని నిట్ డైరెక్టర్ ఎన్‌వీ.రమణారావు అన్నారు. నిట్ టీఎల్‌సీ భవన్‌లో శుక్రవారం విజ్ఞాన్ ప్రసార్, భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ స్కోప్ ప్రాజెక్ట్ సౌజన్యంతో విజ్ఞాన ప్రచారం - తెలుగు ప్రింట్, ఎలక్ట్రానిక్ సమాచార మాధ్యమాల పాత్ర అనే అంశంపై జర్నలిస్టులకు ఒక్క రోజు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపులో నిట్ డైరెక్టర్ ఎన్‌వీ.రమణారావు హాజరై మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే స్వభావం, మానవతా ధోరణి, పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ప్రచురణ చేయాలన్నారు. నిట్ రిజిస్ట్రార్ ఎస్. గోవర్ధన్‌రావు మాట్లాడారు. మెరుగైన సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. అణుపరిశోధనల ద్వారా సాటిలైట్స్, విద్యుత్, సౌరశక్తి లాంటి పరిశోధనలు జర్నలిస్టులు చేపట్టాలని అన్నారు. స్కోప్ కో- ఆర్డినేటర్ ఎ.రామచంద్రయ్య మాట్లాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీని మురుగైన సమాజం కోసం తెలుగు పత్రికల ద్వారా, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా ప్రచారానికి గల అవకాశాలను సీనియర్ జర్నలిస్ట్ గోపాలకృష్ణ తెలిపారు. తెలుగు సాహిత్యం, రేడియో, టీవీ తీరుతెన్నులు ఆలిండియా రేడియో మాజీ డైరెక్టర్ నాగ నూరి వేణుగోపాల్ తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



బైక్‌తో విన్యాసం చేస్తున్న స్టంట్ మ్యాన్

రైడర్స్.. అదుర్స్

- మధ్య పేజీలో

- నిట్‌లో అబ్బురపరిచిన బైక్ స్టంట్స్
- స్ప్రింగ్ స్ట్రీలో ఆకట్టుకుంటున్న ఈవెంట్స్
- కట్టిపడేసిన అండర్‌గ్రౌండ్ అథారిటీ బ్యాండ్, సన్‌బార్ డీజే ఆస్ట్రీస్ బృందాలు
- వసంతోవ్వవం నేడు ముగింపు
- రాత్రి 8 గంటల నుంచి 11 దాకా ఫ్యాషన్ షో

సమస్త తెలంగాణ

ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం

హనుమకొండ/నయీంనగర్/వరంగల్/ఆత్మకూరు/నర్సంపేట, జూన్ 14: ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఎక్కువమోతాదు రక్తదానం చేసిన దాతలకు సన్మానాలు చేశారు. అలాగే, వరంగల్ ఏసీపీ కార్యాలయంలో ఎన్‌సీసీ అధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపంతున్న వలంటీర్లతో పాటు 38 సార్లు రక్తదానం చేసిన ఏసీపీ కార్తీక్ ఎన్‌సీసీ అధికారి కోటేశ్వర శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ దీపీ కళాశాల ఎన్‌సీసీ అధికారి ఎన్‌సీసీ అధికారి ఎన్‌సీసీ అధికారి

వాన నీరు ఇంకే సరికొత్త రహదారులు

● అభివృద్ధి చేసిన ఎన్ఐటీ పరిశోధక విద్యార్థి

ఈనాడు, వరంగల్



పోరస్ విధానంలో రూపొందించిన తారు రోడ్డు నమూనా

వర్షాలు బాగా కురిస్తే మట్టి రోడ్లపై నిలిచిన నీరు భూమిలోకి ఇంకినట్లు.. తారు, సిమెంటు రోడ్లపై ఇంకదు. రహదారులపై గుంతలు ఉంటే నీళ్లు వారాల పాటు అలాగే నిలిచిపోతాయి. ఈ సమస్యకు వరంగల్ ఎన్ఐటీ సివిల్ ఇంజినీరింగ్ పరిశోధక విద్యార్థి గుమ్మడి చిరంజీవి.. ప్రొఫెసర్ ఎస్.శంకర్ మార్గదర్శనంలో ప్రత్యామ్నాయం చూపారు. పోరస్ తారు రహదారిని అభివృద్ధి చేశారు. ఈ విధానంలో భారీ వర్షాలు కురిసినా వెంటవెంటనే నీరు రహదారి లోపలికి ఇంకుతాయి. లోపలున్న మరికొన్ని పొరల్లో చేరి నిదానంగా పక్కనున్న డ్రైన్లలోకి వెళతాయి.

వర్షం ద్వారా వచ్చే చెత్తా చెదారాన్ని వడకట్టి నీటిని మాత్రమే లోనికి పంపేంత సూక్ష్మ రంధ్రాలతో తారు, సిమెంటును రూపొందించడం ఈ విధానం ప్రత్యేకత. ఎన్ఐటీ ప్రయోగశాలలో ఈ విధానంలో నమూనా తయారు చేసి పరీక్షించారు. క్యాంపస్‌లో 50 మీటర్ల మేర ఈ విధానంలో రహదారిని త్వరలో నిర్మిస్తామని ఈ పరిశోధనకు గైడ్‌గా ఉన్న ప్రొఫెసర్ శంకర్ తెలిపారు.



తయారీ విధానాన్ని వివరిస్తున్న గుమ్మడి చిరంజీవి

JEE ADVANCED Ranks - 2021
6000 లోపు ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు
60 110 148 191 464
702 1055 1110 1431 1709
2033 3123 5908 అభినందనలు
కృష్ణవేణి కాలేజ్
IIT & Medical Academy
హన్మకొండ: 9705622299
కొత్తగూడెం • మధురై • పాల్వంచ • ఖమ్మం



Workshop at Kolkata: Received Memento from Director, Vigyan Prasar, New Delhi

Workshop on 16-7-22 at SPA, Vijayawada.

ABN ఆంధ్రజ్యోతి

నిట్ కురుక్షేత్రలో అలరించిన వరంగల్ నిట్ స్టూడెంట్స్



సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు

కాజీపేట, సెప్టెంబరు 17 : నిట్ కురుక్షేత్రంలో జరుగుతున్న 'ఏకభారత్ శ్రేష్ఠ భారత్'లో వరంగల్ నిట్ స్టూడెంట్స్ హాజరయ్యారు. వారం నుంచి అక్కడ జరుగుతున్న పలు కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు. పలు ప్రాంతాలను సందర్శించారు. ఆటల పోటీలతో పాటుపలు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ పండుగలు బతుకమ్మ, బోనాలతో వీరు ఇచ్చిన పలుప్రదర్శలు ఆకట్టుకున్నాయి. ఇందుకు నిట్ స్టూడెంట్స్‌కు ప్రథమ బహుమతి లభించిందని స్పోర్ట్స్ ఆఫీసర్ ఎన్‌కె సింగ్ తెలిపారు. కురుక్షేత్ర నిట్‌ను సందర్శించిన వారిలో ప్రొఫెసర్‌లు బి.శ్రీనివాస్, పులి రవికుమార్ పాల్గొన్నారు. నిట్ డైరెక్టర్ ఎన్‌వీ రమణారావు వర్చువల్ మోడ్‌లో విద్యార్థులను అభినందించారు.

Date: 18/09/2022, Edition: Hanumakonda District, Page: 9
Source : https://epaper.andhrajyothy.com

నమస్తే తెలంగాణ

● నయీంనగర్: ఏక్‌భారత్ శ్రేష్ఠ్(ఈడీఎస్‌బీ) తరపున 54మంది వరంగల్ నిట్ విద్యార్థులు ఈబీఎస్‌బీ ఫ్యాకల్టీ ఇన్‌చార్జి బీ.శ్రీనివాస్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎన్‌కే సింగ్లతో కలిసి నిట్ కురుక్షేత్ర హర్యానాను సందర్శించారు. సెప్టెంబర్ 10 నుంచి 15 వరకు నిర్వహించిన సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రసిద్ధ సైన్స్, కృష్ణ మ్యూజియం, దరోహ మ్యూజియాలను సందర్శించి, హర్యానా సంస్కృతీ వారసత్వం గురించి తెలుసుకున్నారు.

Date : 18/09/2022 EditionName : HANUMAKONDA PageNo : Page 03

'కురుక్షేత్ర'లో నిట్ విద్యార్థుల సందడి

- హరియాణా సంస్కృతీ, సంప్రదాయాలు ఆచరణీయం
- నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు



నిట్ కురుక్షేత్రలో వరంగల్ నిట్ విద్యార్థుల సందడి



వర్సువల్ విధానంలో మాట్లాడుతున్న నిట్ డైరెక్టర్ రమణారావు



నృత్యం చేస్తున్న నిట్ వరంగల్ విద్యార్థులు

కాజీపేట అర్బన్: నిట్ కురుక్షేత్ర వజ్రోత్సవ వేడుకల్లో నిట్ వరంగల్ విద్యార్థులు 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. నిట్ కురుక్షేత్ర వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమానికి శనివారం నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు ఆన్‌లైన్‌లో వర్చువల్‌గా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తుండగా, హరియాణా సంస్కృతీ సంప్రదాయాలు ఆచరణీయంగా ఉన్నాయన్నారు. నిట్ వరంగల్‌కు చెందిన 54 మంది విద్యార్థులు కల్చరల్ ఎక్సేంజ్‌లో భాగంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. హర్యానా సంస్కృతీ సంప్రదాయాలు పరస్పరం అందజేసుకోవడంలో భాగంగా చారిత్రాత్మక గ్రామం అభిమన్యపూర్‌ను నిట్ వరంగల్ విద్యార్థులు సందర్శించి వ్యవసాయం, ఆహార అలవాట్లు, సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన పెంచుకున్నారని పేర్కొన్నారు. నిట్ కురుక్షేత్ర విద్యార్థులతో నిట్ వరంగల్ విద్యార్థులు ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు. నేషనల్ డైరీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌డీఆర్ఐ)ను సందర్శించి యానిమల్ బయోటెక్నాలజీ లాబోఏటరీలో పాల ప్రాసెసింగ్, పాల ఉత్పత్తులు, జంతువుల క్లోనింగ్‌పై అధ్యయనం చేశారు. ఈసందర్భంగా నిట్ వరంగల్ విద్యార్థులు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ బోనాలు, పండుగలపై నృత్య రూపక ప్రదర్శన ఇచ్చారు. నిట్ కురుక్షేత్ర డైరెక్టర్ బివి.రమణారెడ్డి, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ నిట్ పులి రవికుమార్, బి.శ్రీనివాస్, ఎన్‌కే.సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

నిట్‌లో ముగిసిన 'స్కెమ్‌కాన్ 2022'



అతిథితో కెమికల్ ఇంజినీరింగ్ ప్యానెల్ సభ్యులు

నిట్ క్యాంపస్, న్యూస్‌టుడే : వరంగల్ నిట్‌లో కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన 'స్కెమ్‌కాన్ 2022' కాన్ఫరెన్సు శనివారం ముగిసింది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీర్స్ హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం సహకారంతో అన్యూవల్ సెషన్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ స్టూడెంట్స్ కాంగ్రెస్‌ను విజయవంతంగా నిర్వహించారు. వృత్తిపరమైన వృద్ధిపై రసాయన ఇంజినీర్లకు అత్యాధునిక పరిశోధనలు, కొత్త సాంకేతికతపై విస్తృత శ్రేణి అంశాలపై శాస్త్రవేత్తలు, నిపుణులు ప్రసంగాలు అందించారు. ప్రత్యక్ష, వర్చువల్ పద్ధతిలో జరిగిన సదస్సులో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విడతల వారిగా కీలక ఉపన్యాసాలు, క్విజ్ పోటీలు, బృంద చర్చలు జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల నృత్యాలు అలరించాయి. నిపుణులు ఎస్.శ్రీధర్, డాక్టర్ శక్తివేల్, అభిజిత్ మజుందార్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సంజయ్, భరద్వాజ్, ధవల్ సక్సేనా, పద్మశ్రీ పురస్కార గ్రహీత జీడీ.యాదవ్, వివిధ సంస్థల నుంచి పాల్గొన్న శాస్త్రవేత్తలు విడతల వారీగా ఉపన్యాసాలు అందించారు. ముగింపు కార్యక్రమంలో అతిథులను సన్మానించారు. నిట్ సంచాలకుడు ఆచార్య రమణారావు, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య ఎస్.శ్రీనాథ్, సహ సమన్వయకర్త ప్రొఫెసర్లు కేఎస్.రాజ్ మోహన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

Date : 25/09/2022 EditionName : TELANGANA (HANUMAKONDA) PageNo : 01

ఈనాడు : Eenadu ...
epaper.eenadu.net

ఆవిష్కరణలకు ఊతం.. మేధోహక్కులు సొంతం

దేశం సాంకేతికంగా దూసుకెళ్లాలంటే అద్భుతమైన ఆవిష్కరణలు జరగాలి. పరిశోధనలు లోతుగా చేసినప్పుడే కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయి. దేశంలోనే మేటి జాతీయ సాంకేతిక సంస్థల్లో ఒకటైన వరంగల్ నిట్ నూతన ఆవిష్కరణలకు నిలయంగా మారుతోంది. ఫలితంగా ఇక్కడి ఆచార్యులు, పరిశోధక విద్యార్థుల ఇన్నోవేషన్లకు ఎప్పటికప్పుడూ మేధోహక్కు(పేటెంట్)లు దక్కుతున్నాయి.

—ఈనాడు, వరంగల్

మీకు తెలుసా?
'నిట్‌కు ఇప్పటి వరకు మొత్తం 72 పేటెంట్లు దక్కాయి. ఇందులో 44 భారతీయ, 13 ఆస్ట్రేలియన్ పేటెంట్లతో పాటు, మరికొన్ని ఇతర దేశాలవి ఉన్నాయి.'

● ఎన్ఐటీలో ఏటా పెరుగుతున్న పేటెంట్లు



● ఒకరు చేసిన ఆవిష్కరణకు సిద్ధాంత పరంగా పూర్తి హక్కులు వారికే కట్టబెట్టేలా భారత ప్రభుత్వంతోపాటు, అనేక దేశాలు పేటెంట్లు ఇస్తాయి.

● నిట్‌కు యుటిలిటీ పేటెంట్లు, ప్రొవిజినల్, డిజైన్, ప్లాంట్ పేటెంట్లు ఉన్నాయి. ఆవిష్కరణల్లో పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రకృతి హిత ఆవిష్కరణలు చేసేందుకు పరిశోధకులు అడుగులు వేస్తున్నారు.

భవనాలకు హరిత గ్రేడింగ్



సుచిత్‌రెడ్డి, రతీశ్‌కుమార్

సివిల్ ఇంజినీరింగ్ ఆచార్యుడు రతీశ్‌కుమార్ మార్గదర్శనంలో పీహెచ్‌డీ విద్యార్థి సుచిత్‌రెడ్డి చేసిన ఆవిష్కరణకు రెండు పేటెంట్లు దక్కాయి. ఒకటి భారతీయ, మరొకటి ఆస్ట్రేలియన్ పేటెంటు. 'ఏ మెథడాలజికల్ ప్రేమ్‌వర్క్ అండ్ సిస్టం ఫర్ అబీవింగ్ సస్టెయినబుల్ బిల్డింగ్ కన్‌స్టక్షన్' అనే సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. దీన్ని యాప్‌నకు అనుసంధానం చేసి భవనాలను అందనా వేస్తారు. దీని కోసం 'ఎస్‌బాట్' అనే యాప్‌ను రూపొందించారు. అందులో సుమారు 60 వరకు ప్రశ్నలు ఉంటాయి. భవనంలో బోరు బావి నీరే వాడతారా లేదా మున్సిపల్ నీళ్లు వస్తాయా? భవనాన్ని ఏ పదార్థాలతో నిర్మించారు, వాన నీరు బయటకెళ్లే మార్గాలు, ముడుగునీటి శుద్ధి, ముడుగునీటిని మొక్కల పెంపకానికి వినియోగిస్తారా? మొక్కలను పెంచేందుకు ఇస్తున్న ప్రాధాన్యం, ఇలా జల వనరులు, నిర్మాణ సామగ్రి, వ్యర్థాల నిర్వహణ, ఆరోగ్యం, జీవన శైలిపై మూడు విధాలుగా అన్ని కోణాల్లో ప్రశ్నలు ఈ సాధనంలో ఉంటాయి. మొబైల్‌తో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే అందనా వేసే విధానం మొదలవుతుంది. ఈ ప్రశ్నలకు అవును కాదు అని జవాబిస్తే దాలు. ఆ భవనానికి మార్కులు వేసి గ్రేడింగ్ ఇస్తారు. 40 కన్నా తక్కువ మార్కులు వస్తే ఆ భవనం ప్రకృతి హితం కాదని, 60 వరకు వస్తే ఫర్వాలేదని, 80 నుంచి 100 సాధిస్తే అది పూర్తిగా హరిత భవనమని నిర్ధారిస్తారు. తాము రూపొందించిన ఈ విధానం నగరాల్లో పురపాలక సంస్థ వారు ఉపయోగించి ఇంటి నెంబర్ల వద్దే కట్టడాలకు గ్రేడింగ్ ఇవ్వొచ్చని, తద్వారా పన్ను విధింపు, సహజ వనరుల సంరక్షణ కోసం తద్వారా తీసుకోవచ్చని సుచిత్‌రెడ్డి వివరించారు.



హరిత భవనాలను లెక్కింపునకు ఉపయోగించే పత్రం

● సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఎం.హీరాలాల్ ఆచార్య రతీశ్‌కుమార్ మార్గదర్శనంలో ఇన్నోవేషన్ పేటెంటు పొందారు. 'స్మార్ట్ రిబిడ్ పేవ్‌మెంట్' కు ఆస్ట్రేలియన్ పేటెంటు ఈ ఏడాది జనవరిలో దక్కింది.

దేటా చౌర్యాన్ని అరికడుతుంది



విద్యుత్తు పంపిణీ సంస్థలు మన ఇళ్లకు విద్యుత్తు సరఫరా చేస్తుంటాయి. ఏ సమయంలో ఎంత లోడు పడుతుందో ఎప్పటికప్పుడు చూసుకోవాలి. అప్పుడే అందుకు తగ్గట్టు సరఫరా చేసే వీలుంటుంది. కొన్ని వేళల్లో గ్రిడ్‌పై ఎక్కువ లోడు, కొన్ని వేళలు తక్కువ భారం ఉంటుంది. దేశవ్యాప్తంగా ఉన్న అయిదు ప్రధాన గ్రిడ్‌లు ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసుకొని సరఫరాను నియంత్రిస్తుంటాయి. వీటి మధ్య బట్వాడా అయ్యే సమాచారం శత్రు దేశాల వారి చేతుల్లో పడితే అంతే. గ్రిడ్ కుప్ప కూలే విధంగా తప్పుడు సమాచారం పంపి అయోమయానికి గురి చేస్తారు. 2012లో అలా ఒకసారి గ్రిడ్ కుప్పకూలి అనేక రాష్ట్రాలు అంధకారంలో ఉన్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి నిట్‌లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ సురేశ్‌బాబు పేర్లి ఒక ఆవిష్కరణ చేపట్టగా దానికి భారత ప్రభుత్వం పేటెంటు దక్కింది. 'మోడల్ టు ఎన్‌హాన్స్ అండ్ ఇంప్రూవ్ ఫాల్ట్ టాలరెన్స్' అనే అల్గారిథమ్ సమాచారాన్ని ఎవరి నుంచి ఎవరికి చేరాలో వారికే చేరుస్తుంది. గోప్యంగా, భద్రంగా ఉంచడం వల్ల మన దేటా ఇతరులకు చిక్కదు. తద్వారా మన వ్యవస్థలకు హాని జరగదు. ఇది ఒక్క విద్యుత్తు రంగంలోనే కాదు, రక్షణ, బ్యాంకింగ్ తదితర కీలక రంగాల్లో వినియోగించి సమాచారాన్ని భద్రపరచుకోవచ్చు.

ఉష్ణోగ్రతను ఒకే చోట నుంచి



మెకానికల్ విభాగానికి చెందిన డాక్టర్ సురేశ్ పెరియన్నన్, కె. బాలసుబ్రహ్మణియన్‌తో కలిసి 'మల్టీ లెవెల్ టెంపరేచర్ మెజర్‌మెంట్ యూజింగ్ అబ్రాసోనిక్ వేవ్ గైడ్స్' ఆవిష్కరణకు యూఎస్ పేటెంటు దక్కింది. మనం జ్వరం చూసేందుకు వాడే థర్మామీటర్ల నుంచి మొదలుకొంటే అణువిద్యుత్తు కేంద్రాల్లో వివిధ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతను ఒకేచోట నుంచి కొలిచే సాంకేతికతను కనుగొన్నారు. దీంతోపాటు సురేశ్ గత సంవత్సరం మరో పేటెంటు కూడా పొందారు.

ఏడాదికి వంద లక్ష్యం..

- ఎన్.వి.రమణారావు, సంచాలకుడు, నిట్, వరంగల్



విద్యా సంస్థలో పేటెంట్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. అయితే 2000 సంవత్సరం కల్లా ఏడాదికి 100 పేటెంట్లు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇక్కడి పరిశోధకులు సాధించే మేధోహక్కులు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలనేది సంస్థ లక్ష్యం. ఆ దిశగా ఆవిష్కరణలు జరుగుతున్నాయి.

07-Oct-22 | Page 02

ఆవిష్కరణల గుమ్మం

- అధ్యాపకుల పరిశోధనలకూ అరుదైన గౌరవం
- వరంగల్ నిట్‌తో ఒప్పందానికి రెడీ అంటున్న సంస్థలు
- ఇక్కడ విద్యనభ్యసించేందుకు విద్యార్థుల ఆసక్తి

నిట్ కళాశాలలో ఇంజనీరింగ్ చేయాలనేది ప్రతి విద్యార్థి లక్ష్యం. అందుకు తగినట్లుగా అక్కడి వాతావరణం, అధ్యాపక బృందం, విద్యాభోధన, విద్యార్థుల్లో కృషి.. ఉన్నత శిఖరాలను చేరేందుకు వేదికగా నిలుస్తోంది. చదువే కాకుండా నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు పెటెంట్ సాధించడంలోనూ తన మార్కు మాయుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న 31 ఎన్‌ఐటీల్లో తన ఒరవడి, ప్రత్యేక తను చాటుకుంటోంది వరంగల్ నిట్. ఏ ఒప్పం దానికైనా ముందుకొస్తూ.. ఉన్నతస్థాయి సంస్థల తో ఎంఓయూ చేసుకునే స్థాయికి ఎదిగిన సాం తికేక విద్యాత్మోటపై ప్రత్యేక కథనం.

– కాజీపేట అర్బన్

పరిశోధనలు, పేటెంట్స్‌కు వేదికగా నిలుస్తున్న 'నిట్'



నిట్ వరంగల్‌లోని సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, కంప్యూటర్ సైన్స్, బయోటెక్నాలజీ బ్రాంచ్‌ల అధ్యాపకులు అత్యుత్తమ సాంకేతిక విద్యను విద్యార్థులకు అందిస్తూనే.. నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు చేపడుతున్నారు. ఆయా విభాగాల్లో అధ్యాపకులు చేపట్టిన పరిశోధనలకు అరుదైన గౌరవం పేటెంట్స్ రూపంలో లభిస్తోంది.

స్థిరమైన భవన నిర్మాణాలపై..

ప్రొఫెసర్ సుచితెడ్డి, ప్రొఫెసర్ పి.రవికిశోకుమార్ సివిల్ విభాగంలో 'ఎ మెథడాలాజికల్ ప్రేమ్‌వర్క్ అండ్ సిస్టమ్ ఫర్ అచీవింగ్ సస్టెనెబుల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్' (స్థిరమైన భవన నిర్మాణాలు) అంశంపై చేపట్టిన పరిశోధనలకు ఆస్ట్రేలియా ప్రభుత్వం మార్చి 23న పేటెంట్ అందజేసింది. 'దృఢమైన నిర్మాణానికి వాడాల్సిన వస్తువులు' అంశంపై చేపట్టిన పరిశోధనలకు భారత ప్రభుత్వం డిసెంబర్ 2021న పెటెంట్‌ను అందజేసింది.

దృఢ రోడ్ల నిర్మాణానికి..

ఆకస్మికీయంగా.. దృఢంగా ఉండే రోడ్ల నిర్మాణానికి ప్రొఫెసర్ పీరాలాల్, ప్రొఫెసర్ రవికిశోకుమార్ పటేల్ చేపట్టిన 'స్మార్ట్ రిజిడ్ పేవ్‌మెంట్స్' అంశంపై పరిశోధనలకు ఆస్ట్రేలియా ప్రభుత్వం జనవరి 2022లో పేటెంట్‌ను అందజేసింది.

సౌర విద్యుత్ నిల్వలకు..

సౌరశక్తితో విద్యుత్‌ను నిల్వ చేసేందుకు చేపట్టిన పరిశోధనలకుగాను ప్రొఫెసర్లు డాక్టర్ ముఖుల్ ప్రభాన్, ఎస్.రుద్ర, ఆర్.వ క్రవర్తిత్ భారత ప్రభుత్వం 2021 డిసెంబర్‌లో పేటెంట్‌ను అందజేసింది.

కొనసాగుతున్న పరిశోధనలు..

నిట్ వరంగల్ మెటలార్జికల్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ అజయ్‌కుమార్ పాండే, ప్రొఫెసర్ బి.శ్రీనివాసరావు, ప్రొఫెసర్ ఎన్.నర్సయ్య జీటీఐం – టీఐ అలాయ్స్‌పై బెంగళూరుకు చెందిన

పొందిన పేటెంట్స్ ఇలా..



పరిశోధన సూక్ష్మాంశాలు

ప్రొఫెసర్ సుచితెడ్డి

డాక్టర్ సుచిశ్రీకాంతాలు ఎలక్ట్రికల్ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్. 'మోడల్ టూ ఎనేహ్యాన్స్ సెక్యూరిటీ అండ్ ఇంప్రూవ్ ద పాస్ట్ టాలరెన్స్' (ఆటంకం లేకుండా సైబర్ వలలో పడకుండా సమాచారాన్ని అందజేయడం) అనే అంశంపై చేపట్టిన పరిశోధనకు భారత ప్రభుత్వం ఈ ఏడాది జూలై ఒకటిన పెటెంట్‌ను అందజేసింది. అలాగే ఆస్ట్రేలియా ప్రభుత్వం 'ఎ వెబ్ ఎన బుల్ స్మార్ట్ హోమ్ గేట్‌వే ఫర్ ఆటోమేటిక్ డివైజ్ అండ్ నెట్‌వర్క్' అంశంపై గృహోపకరణాలకు యూనివర్సల్ కీలా యూఎన్ రూపొందించినందుకు పేటెంట్‌ను డిసెంబర్ 2021న అందజేసింది.

జీటీఆర్‌ఈ సంస్థ సౌజన్యంతో రూ.90.56 లక్షల నిధులతో పరిశోధనలు చేపడుతున్నారు. భారత ప్రభుత్వం రూ.2.24 కోట్ల వ్యయంతో సైంటిఫిక్ అండ్ టెక్నాలాజికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రొఫెసర్ ఎన్.నర్సయ్య సారథ్యంలో చేపడుతున్నారు. ప్రొఫెసర్ దేవ్‌జాని ఇంద్రనీల్ బెనర్జీ సారథ్యంలో బయోటెక్నాలజీతో ఔషధాల తయారీ, వివిధ వ్యాధులకు, వైరస్‌లకు అనే పరిశోధనలకు రూ.91 లక్షలతో భారత ప్రభుత్వం సౌజన్యంతో పరిశోధనలు చేపడుతున్నారు.

నిట్ వరంగల్‌తో ఒప్పందానికి రెడీ..

వెట్–3 టెక్నాలజీ అభివృద్ధిలో భాగంగా బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ విద్యార్థులకు పరిస్కరం విద్యాబోధన, పరిశోధనా సౌలభ్యాన్ని కలగజేసేందుకు బెంగళూరుకు చెందిన టెక్నూలింక్స్ సంస్థ నిట్‌తో ఎంఓయూ కుదుర్చుకుంది. పరిశ్రమల్లో పోటీతత్వాన్ని పెంచిపోందించేందుకు భారత ప్రభుత్వం ఎంఎస్‌ఎంఈ నిట్‌తో ఎంఓయూ కుదుర్చుకుంది. బెంగళూరుకు చెందిన నైన్‌స్టార్ సంస్థ అంతరిక్ష పరిశోధనలకు నిట్ వరంగల్‌లో పరిశోధనల సౌలభ్యానికి ఎంఓయూ. అమెరికాకు చెందిన ఆస్టివస్ సంస్థ మషిన్ లర్నింగ్, డాటా సైన్స్‌ల అభివృద్ధికి వరస్పర

నిట్‌లో సీటొస్తే ఉద్యోగం వచ్చినట్లే..



ప్రియాంక్ రూ.62.5 లక్షల ప్యాకేజీ సాధించిన విద్యార్థి

నిట్ వరంగల్ క్యాంపస్‌లో పీతొస్తే చాలు నా కుమారుడు, కుమార్తెకు జాబ్ వచ్చినట్లే అంటూ తల్లిదండ్రులలో పాటు విద్యార్థులు కలల కంటుంటారు. ఇందుకోసం ప్రపంచవ్యాప్తంగా వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీల తోపాటు వివిధ పరిశ్రమలు నిట్ వరంగల్ విద్యార్థులను ఎంపిక చేసేందుకు పోటీ పడుతుంటాయి. తాజాగా ప్రకటించిన ప్లేస్‌మెంట్ వివరాల్లో అత్యధికంగా 1,150 మంది విద్యార్థులు క్యాంపస్ సెలక్షన్స్‌లో ఎంపిక కాగా.. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ప్రియాంక్ రూ.62.5లక్షల అత్యధిక ప్యాకేజీతో ఎంపికయ్యాడు.

వ్యాధిని పసిగట్టేనందుకు..



అనోసియేట్ ప్రొఫెసర్ రమ

గుండె జబ్బులను ముందుగానే పసిగట్టి, సరైన చికిత్స అందించడం ద్వారా మనిషి ప్రాణాన్ని కాపాడేందుకు ప్రొఫెసర్ వి.రమ 'ఎ టెలీ–హెల్త్ కేర్ సిస్టమ్ అండ్ మెథడ్ ఫర్ ఎర్లీ డిసీజ్ డిటెక్షన్', ముందుగా గుండె వ్యాధిని పసిగట్టేందుకు పరిశోధనలు చేపట్టారు. దీనికి నవంబర్ 2021లో ఆస్ట్రేలియా ప్రభుత్వం పేటెంట్‌ను అందజేసింది.

పరిశోధనలకు ఎంఓయూ. సికింద్రాబాద్‌లోని ఇండియన్ రైల్వే సంస్థతో ప్యాకల్టీ జెవలప్‌మెంట్ ప్రోగ్రాంలు, రైల్వే సిగ్నల్స్‌పై పీజీ డిప్లొమా కోర్సుల నిర్వహణకు ఎంఓయూ కుదుర్చుకుంది. విద్యార్థులు, అధ్యాపకులు జాయింట్‌గా ప్రాజెక్టులను నిర్వహించేందుకు ఇథియోపియాలోని జిమ్‌కాదార్ యూనివర్సిటీ నిట్‌తో ఒప్పందం చేసుకుంది.

సాక్షి Mon, 26 September 2022 https://epaper.sakshi.com/c/70279096

blob:https://web.whatsapp.com/1b70e517-d2f1-4eb2-8c25-7f1e23c2abb1

నగరం.. భిన్నం

- గ్రేటర్ వరంగల్ పరిధిలో కొన్నిరోజులుగా విచిత్ర వాతావరణం
- ఒక ప్రాంతంలో వర్షం..
- మరో ప్రాంతంలో ఎండ
- మధ్యాహ్నం, రాత్రివేళల్లో తీవ్రమైన ఉక్కపోత
- ఎండాకాలంలోనే ఇలా లేదంటున్న నగరవాసులు
- పెరుగుతున్న పట్టణీకరణ..
- కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న సిటీ
- వాతావరణ అసమతుల్యతే కారణమంటున్న నిపుణులు

హన్మకొండ/కాజీపేట అర్బన్/వరంగల్ అర్బన్ :

మధ్యాహ్నం 12.30 గంటలకు నక్కల గుట్టలో ఓ వ్యక్తిగత పని ఉంది. వెళ్లామంటే అతనుండే కాలనీలో జోరుగా వర్షం పడుతోంది. ముఖ్యమైన పని కావడంతో రెయిన్‌కోట్ వేసుకుని బయలుదేరాడు. అతను ఉండే కాలనీ నుంచి నక్కలగుట్ట కిలోమీటర్ దూరం ఉంటుంది. కాలనీ నుంచి అరకిలోమీటర్ దాగానే రుక్మ వర్షం లేదు. విపరీతమైన ఎండ కాయతోంది. ఏమిటీ ఈ భిన్న వాతావరణమని తనలో తానను అనుకున్నాడు.

వరంగల్ పోచమ్మమైదాన్ ప్రాంతానికి చెందిన శివనాగేశ్వర్‌కు హన్మకొండ బొరిస్తెల్ దుకాణం ఉంది. ఉదయం 9 గంటలకు దుకాణం తెరవాల్సి ఉంది. అతను ఇంటి నుంచి బయలుదేరేటప్పుడు ఆకాశం నిర్మలంగా ఉంది. రెండు కిలోమీటర్ల దూరం వెళ్లాక వాతావరణం ఒక్కసారిగా మారింది. దారిస్తుకు వర్షంనీరికి ఉదుములతో భారీ వర్షం పడింది.

... గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో ఇటీవల కురుస్తున్న వర్షాలు ఆసక్తి కలిగిస్తున్నాయి. వర్షం పడుతుందంటే సమీప ప్రాంతాల్లోనూ ఉంటుందనుకుంటాం. దీనికి భిన్నంగా ఈ వర్షాకాలం ఆరం భం నుంచి గ్రేటర్ పరిధిలో కురుస్తున్న వర్షాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఒక ప్రాంతంలో వర్షం కురిస్తే మరో ప్రాంతంలో ఎండలు మండిపోతున్నాయి. మండుతున్న ఎండలతో ఏర్పడుతున్న ఉక్కపోతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రస్తుతం ఏర్పడుతున్న వాతావరణ మార్పులు ప్రజల్లో దర్పకు దారితీశాయి. చెరువులు కుంటలు కుంపోవడం, పట్టణీకరణ పెరగడంతో వాతావరణ అసమతుల్యత కారణంగా ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమవుతోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

వరంగల్ పరిధిలో ఇలా..

జూలై 29న వరంగల్ పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ ప్రాంతంలో దినుకులు పడితే 0.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా.. ఖీలావరంగల్ ఉర్సు ప్రాంతంలో చినుకు పడలేదు. ఎండ వేడితో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. జూలై 30న వరంగల్ కాశిబుగ్గ, పోచమ్మ మైదాన్ ప్రాంతంలో 6 మోస్తరు వర్షం కురిసి 10 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అదే ఖీలావరంగల్, ఉర్సు ప్రాంతంలో ఎండ మండిపోయింది. జూలై 31న వరంగల్‌లో వర్షం పడలేదు. ఆగస్టు 1న వరంగల్ పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ, ఎంజీఎం ప్రాంతంలో భారీ వర్షం కురిసి 104 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా.. ఖీలావరంగల్, ఉర్సు, రంగాయపేటలో చినుకు రాలలేదు. ఈనెల 2న రాత్రి నగర వ్యాప్తంగా వర్షం కురిసింది.

వరంగల్ మహానగరంలో మూసుకుంటే.. కాజీపేటలో వర్షం కురిస్తే హన్మకొండలో ఉండదు లేదు. వరంగల్ ఉర్సు ప్రాంతంలో వర్షం కురిస్తే వరంగల్ పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ ప్రాంతంలో ఎండలు మండిపోతున్నాయి. హన్మకొండ ఎక్స్‌టెన్షన్ కాలనీలో భారీ వర్షం కురిసి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సుబేదారి, నక్కలగుట్ట ప్రాంతంలో ఎండలతో ఈ ప్రాంత ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రంగాయపేటలో వర్షం కురిస్తే.. వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఎండ కొడుతోంది. ప్రజలు ఒక ప్రాంతంలో బయటబీని మరో ప్రాంతానికి చేరుకునే లోపు వర్షంలో తడవడం, వెంటనే ఎండకు తడి ఆరడం జరుగుతోంది. ఈ విం తపై ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి

కొన్నిరోజులుగా మధ్యాహ్నం, రాత్రి వేళల్లో ఉక్కపోతతో నగరవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

హనుమకొండ పరిధిలో ఇలా..

హనుమకొండలో జూలై 29న హనుమకొండ, కాజీపేట ప్రాంతం మొత్తంగా వర్షం కురిసింది. కాజీపేటలో 26.5 మిల్లీ మీటర్లు, హనుమకొండలో 18 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. హసన్‌పర్తిలో 12.1 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. జూలై 30న హనుమకొండ, హసన్‌పర్తి ప్రాంతంలో తేలికపాటి వర్షం కురవగా.. కాజీపేటలో చినుకు రాలలేదు. హనుమకొండలో 4 మిల్లీ మీటర్లు, హసన్‌పర్తిలో 3.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. హనుమకొండలో 6 మోస్తరు వర్షం కురవడంతో.. ఆగస్టు 1న హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురవగా.. హసన్‌పర్తిలో తేలికపాటి జల్లులు పడ్డాయి. హనుమకొండలో 50.6, కాజీపేటలో 52.3, హసన్‌పర్తిలో 1.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఈనెల 2న ఉదయం కాజీపేట, హనుమకొండ ఎక్స్‌టెన్షన్ కాలనీలలో భారీ వర్షం కురవగా.. హనుమకొండలోని నక్కల గుట్ట, సుబేదారి, జులైవాడ తదితర ప్రాంతాల్లో చినుకు రాలలేదు. ఆదిలోజు రాత్రి మాత్రం నగర వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది.

గ్లోబలైజేషన్, అర్బనైజేషన్‌తోనే మార్పులు..



గ్రేటర్ వరంగల్ నగరంలో రోజురోజుకూ జనాభా పెరిగిపోతోంది. అందుక నుగుణంగా గృహ అవసరాలు పెరిగి కాంక్రీట్ భవనాలు పెరుగుతున్నాయి. చెరువులు, వృక్షాలను రక్షించుకోకపోతున్నాం. దీంతో కాలుష్యం తదితర మాటతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దీంతో వర్షా కాలంలోనూ ఎండతీవ్రత, ఉక్కపోత ఉంటుంది. గ్లోబలైజేషన్, అర్బనైజేషన్‌తో వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటాయి. కొన్నిరోజుల అత్యధికంగా ఉష్ణోగ్రత, మరికొన్నిరోజుల వర్ష పాతం ఉంటుంది. గతడాది జూలై మాసంలో వర్షం పడలేదు. కానీ.. ఏడాది అత్యధిక వర్షపాతం నమోదైంది. అర్బనైజేషన్‌లో భాగంగా నివాస గృహాలు పెరిగిపోయి, పంట పొలాలు మాయమై పోతున్నాయి. వాతావరణ సమతుల్యత దెబ్బతింటోంది. నిట్ వరంగల్ సివిల్ విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంపై చేపట్టిన పరిశోధనల్లో రాలేయ 2060లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంతో పోలిస్తేమహా సైజ్‌లో సిటీగా మేజారాంబర ఓరుగల్లులోనూ ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉంది. – ఎస్వీ.ఉమామహేష్, నిట్ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్

ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సమయం లోనూ ఇలాంటి పరిస్థితి కొనసాగలేదు. కానీ.. ప్రస్తుతం 30 డిగ్రీలకంటే తక్కువే నమోదవుతున్నా మివరీతమైన ఉక్కపోత ఉంటోంది. ప్యాన్ లేనిదే

కబ్జా చెరలో చెరువు శిఖాలు

వరంగల్ జిల్లాలో చెరువుల శిఖం భూములు కబ్జాకు గురయ్యాయి. ఆయ చెరువుల దుట్టు కట్టడాలు వెలిశాయి. కాజీపేట శివారు వడ్డెపల్లి చెరువు పరిధి 46 ఎకరాల 10 గుంటల ప్రభుత్వం స్థలం కాగా.. ట్రైబేల్ భూమి 13.30 గుంటలు ఉంది. ఇందులో ప్రభుత్వ చెరువు శిఖం 6 ఎకరాల భూమిలో కొందరు ప్లాట్లు చేసుకొని నిర్మాణాలు చేపట్టారు. కాజీపేట బంధం చెరువు 57 ఎకరాల 13 గుంటలు ఉండగా.. ప్రస్తుతం 40 ఎకరాలకు నీరుంది. వరంగల్ దుస్తువడ్డెపల్లి చెరువు 130 ఎకరాల్లో విస్తరించి ఉండగా.. 27 ఎకరాలు కబ్జాకు గురికాగా.. అందులో భవన నిర్మాణాలు చేపట్టారు. ఉర్సు రంగసముద్రం చెరువు 126 ఎకరాలు ఉండగా.. 24 ఎకరాలు కబ్జాదారుల పరమైంది. వరంగల్ కోట చెరువు 159 ఎకరాల 18 గుంటలు ఉండగా.. అందులో 20 ఎకరాలు మేరకు శిఖాన్ని పట్టాలుగా మార్చేశారు. భద్రకాళి చెరువు సుమారు 110 ఎకరాలు ఉండగా.. అందులో 20 ఎకరాల మేరకు కబ్జాదారుల చెరలో చేరింది.

నగర జనాభా	10.50లక్షలు
మొత్తం భవనాలు	2,02,720
నిర్మాణంలో ఉన్న భవనాలు	సుమారు 6 వేలు
ట్రైపేటీలో	6 చెరువులు

నిద్రపోయే పరిస్థితి లేదని నగరానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి అంటున్నాడు. గతంలో వర్షాకాలంలో ఫ్యాన్ సగం మేసుకోవాపోయేదని, ఐదుండు కనీసం పది నిమిషాలు చేయకుండా ఉండలేకపోతున్నామని చెప్పాడు. సాధారణంగా సముద్రతీర ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితి కొనసాగుతుంటుంది.

వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు రెయిన్ డ్రెయిన్స్

అర్బనైజేషన్‌లో భాగంగా పెరిగిపోయిన నివాస గృహాలకనుగుణంగా మురుగునీరు ప్రవహించేందుకు ఏర్పాటు చేసిన సైడ్ డ్రెయిన్స్ మాదిరిగా వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు రెయిన్ డ్రెయిన్స్ నిర్మాణం చేపట్టాలి. చెరువులు అన్నాక్రాంతమైపోయి వర్షపు నీరు నిల్వ కేయలేని పరిస్థితిలో వర్షపు నీరు రోడ్లపై ఇళ్లలోకి రొదురుపు వస్తోంది. వర్షపు నీటిని నిల్వ చేసేందుకు చెరువులను సంరక్షించడం మాత్రమే కాగితిగే సకాలంలో వర్షాలు, వాతావరణ సమతుల్యాన్ని సాధించేందుకు వీలవుతుంది. ప్రకృతి సంపదను కాపాడుకుంటూ.. ఆకుపచ్చని నగరంగా దీర్చిదిద్దుకుంటే మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా కొనసాగుతుంది.

సాక్షి Fri, 05 August 2022 https://epaper.sakshi.com/c/69584252

ఈనాడు
epaper.eenadu.net

స్వాతంత్ర్య దినోత్సవానికి వేళాయె!



నిట్ ప్రధాన గేటు వద్ద జాతీయ పతాకంతో విద్యార్థులు

హనుమకొండ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాలు సోమవారం ఉదయం 10 గంటలకు హనుమకొండలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరుగనున్నాయి. 10.30 గంటలకు టీఎస్ టీఎస్ దాస్తు వినయ్‌భాస్కర్ జెండావిష్కరణ చేస్తారని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల సత్కారం, శకటాల ప్రదర్శన, ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు అందించారు.

హనుమకొండ కలెక్టరేట్: పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే వేడుకల్లో జిల్లాలో ఉత్తమ సేవలందించిన 187 మంది ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు అందించనున్నారు. వీరిలో జిల్లా స్థాయి అధికారులు డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, టీసీ సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు రాంరెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకురాలు నిర్మల, జిల్లా సంక్షేమాధికారి సవిత, జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు ఉన్నారు. శాఖల వారీగా పోలీస్ విభాగంలో 58 మంది, జిల్లా గ్రామీణాభివృద్ధిలో 21 మంది, కలెక్టరేట్‌లో 15 మంది, రెవెన్యూ-12, ఇంటిలిజెన్స్ విభాగంలో ముగ్గురు, ఎక్సైజ్‌లో ఇద్దరు, ఆర్టీసీలో ఆయుగురు, వైద్య ఆరోగ్యంలో ఏడుగురు ఎంపికయ్యారు. మిగిలిన శాఖల్లో ఒక్కరు, ఇద్దరు, ముగ్గురు చొప్పున ఎంపికయ్యారు.

Date : 15/08/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo :

జాతీయ జెండాతో నిట్ విద్యార్థుల ర్యాలీ



కాజీపేట అర్బన్: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా కాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)లో నిట్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌ను ఆదివారం నిర్వహించారు. 30 మీటర్ల పొడవు, 4 ఫీట్ల వెడల్పుతో ఉన్న జాతీయ జెండాతో నిట్ మెయిన్ గేట్ నుంచి కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీని నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో నిట్ రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు, ఆలుమ్ని అసోసియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Mon, 15 August 2022
https://epaper.sakshi.com/c

NITW students take out procession with tri-colour

STATE BUREAU
Hanamkonda

As a part of the 'Har Ghar Tiranga' campaign, students of the National Institute of Technology (NIT), Warangal, have taken out a rally carrying a 30 feet long national flag here on Sunday as part of the dimond jubilee celebrations of Indian Independence. The rally was held from National Institute of Technology Warangal main gate to the District Collectorate office complex at Subedari to create awareness among people on the importance of hoisting the national flag and to inculcate the spitit of patriotismas part of the Azadi Ka Amruth Mahostav.

National Institute of Technology - Warangal Director Dr NV Ramana Rao flagged off the rally in the presence of National Institute of Technology-Warangal Registrar S Goverdhan Rao and other staff members. About 250 students, staff and NITW Alumni Association have participated in the rally.

ABN ఆంధ్రజ్యోతి

రైల్వే సిగ్నల్, టెలీ కమ్యూనికేషన్‌తో 'నిట్' ఎంఓయూ



ఎంఓయూ ఒప్పందంతో నిట్ డైరెక్టర్

నిట్ క్యాంపస్ (కాజీపేట), సెప్టెంబరు 22 : వరంగల్ నిట్ గురువారం సికింద్రాబాద్ ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్స్ ఇంజనీరింగ్, టెలీ కమ్యూనికేషన్స్‌తో మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ (ఎంఓయూ) కుదుర్చుకుంది. రైల్వేస్‌కు వివిధ అంశాలపై సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో నిట్ ఫ్యాకల్టీ కృషిచేస్తుందని నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు అన్నారు. ఈ ఒప్పందంలో నిట్ డైరెక్టర్ తోపాటు రైల్వే అధికారులు పి. వెంకటరమణ, రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావుతోపాటు నిట్ ప్రొఫెసర్‌లు ఉన్నారు.

Date: 23/09/2022, Edition: Hanumakonda District, Page: 7
Source : https://epaper.andhrajyothy.com

హ్యాకర్ల కంట పడకుండా సమాచార ప్రసారం!

- ప్రత్యేక అల్గారిథం రూపొందించిన వరంగల్ నిట్ అసోసియేట్ ప్రొఫెసర్ సురేశ్‌బాబు
- దీనిపై భారత ప్రభుత్వం నుంచి పేటెంట్ అందుకున్నట్టు వెల్లడి



కాజీపేట అర్బన్: ప్రతి రంగంలోనూ సమాచార ప్రసారం, దాని భద్రత ఎంతో కీలకం. ప్రస్తుతం పెరిగిన టెక్నాలజీలతో ఈ సమాచారం హ్యాకర్ల చేతిలో పడుతోంది. హ్యాకర్లు ఆ సమాచారంతో తప్పుడు పనులకు పాల్పడుతున్న ఘటనలూ ఉన్నాయి. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో సురక్షితంగా సమాచారాన్ని ప్రసారం చేసేందుకు, తప్పుడు సమాచారాన్ని తొంగించి రక్షణ కల్పించేందుకు వీలయ్యే సరికొత్త అల్గారిథమ్‌ను వరంగల్ నిట్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ సురేశ్‌బాబు పేర్ల అభివృద్ధి చేశారు. 'మోడల్ టు ఎన్‌హాన్స్ సెక్యూరిటీ అండ్ ఇంప్రూవ్ ద ఫాల్ట్ టాలరెన్స్'అంశంపై పరిశోధన చేసి రూపొందించిన ఈ అల్గారిథమ్‌కు భారత ప్రభుత్వం నుంచి పేటెంట్ హక్కులు కూడా పొందినట్టు ఆయన వెల్లడించారు. గతంలో దేశంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కంప్యూటర్ నెట్‌వర్క్‌లలో హ్యాకర్లు చొరబడి విద్యుత్ సరఫరాను స్తంభింప జేసిన ఘటనల నేపథ్యంలో ప్రత్యేక అల్గారిథమ్ రూపొందించినట్టు తెలిపారు. అన్ని రంగాల్లో వినియోగించవచ్చు. ''పవర్‌గ్రిడ్, టెలీ కమ్యూనికేషన్స్‌తోపాటు అన్ని రంగాల్లో సమాచారాన్ని పూర్తి రక్షణతో ప్రసారం చేసేందుకు నేను రూపొందించిన అల్గారిథమ్‌ను వినియోగించవచ్చు. ఇది సమాచార ప్రసారంలో హ్యాకర్లను గుర్తించి ఆ సమాచారం అందుకోకుండా ఆపుతుంది. సరైన వ్యక్తులను గుర్తించి సమాచారాన్ని ప్రసారం చేసేందుకు తోడ్పడుతుంది..''అని సురేశ్ బాబు తెలిపారు.

సాక్షి Fri, 09 September 2022
https://epaper.sakshi.com/c/70048424

నిట్‌లో త్రివర్ణ పతాక రెపరెపలు

కాజీపేట అర్బన్: కాజీపేటలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)లోని ప్రధాన భవనం ఎదుట మంగళ వారం హర్‌గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ ఎన్వీ ఉమామహేష్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రతి ఇంటిపై పదిహేను రోజులపాటు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని నిర్ణయించిందని , ఇందులో భాగంగా నిట్ వరంగల్‌లో 15వ తేదీ వరకు రోజూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు ప్రొఫెసర్ ఉమామహేష్ తెలిపారు.

సాక్షి వరంగల్ Wed, 03 August 2022 https://epaper.sakshi.com/c/

ఈనాడు epaper.eenadu.net

పంద్రాగస్టు వరకు నిట్‌లో సంబురాలు

నిట్ క్యాంపస్, న్యూస్‌టుడే: నిట్ కళాశాలలో పంద్రాగస్టు వరకు సంబురాలు నిర్వహించడానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ప్రధాన భవనం ఎదురుగా రోజూ జాతీయ పతాకం ఆవిష్కరించడం, జాతీయ గీతం ఆలపిస్తారు. 13 నుంచి 15 వరకు అన్ని వసతి గృహాల భవనాలపై జాతీయ పతాకం ఎగురవేస్తారు. 14న నిట్ ప్రధాన గేటు నుంచి సుబేదారి కలెక్టరేట్ వరకు మువ్వన్నెల జెండాతో భారీ ప్రదర్శన, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

Date : 03/08/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo :

ఈనాడు epaper.eenadu.net

పుస్తకాలు గప్‌చిప్..!!

శాస్త్ర, సాంకేతిక నిపుణులు రచించిన లక్షలాది పుస్తకాలకు మరింత భద్రత కల్పించేలా వరంగల్ జాతీయ సాంకేతిక విద్యాసంస్థ (నిట్)లోని గ్రంథాలయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నారు. ఇందుకు రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) టెక్నాలజీని అమలు చేశారు. ఎస్ఆర్.రంగనాథన్ జయంతి సందర్భంగా ఇటీవల జరిగిన జాతీయ గ్రంథాలయ దినోత్సవం రోజున ఈ సాంకేతిక

నిట్ గ్రంథాలయంలో ఆర్ఎఫ్ఐడీ సాంకేతికత

తతో పూర్తి స్థాయిలో అనుసంధానం చేసిన లైబ్రరీని డైరెక్టర్ ఆచార్య రమణారావు ప్రారంభించారు. దేశంలో తొలి సారిగా కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ప్రారంభించిన సాంకేతికతతో ప్రతి పుస్తకానికి చిప్ అమర్చడం వంటి భద్రతతో పాటు ఉపయోగకరమైన అంశాలున్నాయి.

– న్యూస్‌టుడే, నిట్ క్యాంపస్



గ్రంథాలయంలో చదువుంటున్న విద్యార్థులు

కనిపించకుండా చిప్..



పలు దేశాల్లో పుస్తకాలకు అమర్చుతున్న క్యూఆర్ కోడ్, ఎలక్ట్రానిక్ చిప్స్, మ్యాగ్నటిక్స్ విధానంలా గ్రంథాలయంలోని పుస్తకంలో ఎవరికీ కనిపించకుండా ఆర్ఎఫ్ఐడీ చిప్‌తో పాటు ఎలక్ట్రానిక్ మ్యాగ్నటిక్ స్ట్రిప్ (ఈఎంఎస్) అమరుస్తారు. చిప్ ఏటీఎం కార్డు మాదిరిగా ఉంటుంది. ఎవరైనా చిప్ చించేస్తే మరో మ్యాగ్నటిక్ స్ట్రిప్ గుర్తిస్తుంది. ఈఎంఎస్ స్ట్రిప్‌ను గుర్తించడం ఎవరి వల్ల సాధ్యం కాదు.

అలారంతో అప్రమత్తం..



అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందికి లైబ్రరీలో సభ్యత్వం ఉంటుంది. సభ్యులను కేటగిరీలుగా విభజించి టెక్నాలజీ చిప్‌తో రూపొందించిన గుర్తింపు కార్డులు జారీ చేశారు. అధ్యాపకులకు ఎరుపు రంగు, విద్యార్థులకు ఆకుపచ్చ, బోధనేతర సిబ్బందికి నీలి రంగు, మాస్టర్స్ విద్యార్థులకు గులాబీ రంగు చిహ్నంతో కార్డులు జారీ చేశారు. లైబ్రరీ ప్రవేశ మార్గంలో 'మెటల్ సెక్యూరిటీ గేట్' ఏర్పాటు చేశారు. ఎవరైనా సభ్యులు అనధికారికంగా పుస్తకం బయటకు తీసుకెళ్తే వెంటనే అలారంతో సిబ్బందిని అప్రమత్తం చేస్తుంది.

నాలులు నెలలు శ్రమించి..

- డాక్టర్ కె.వీరాంజనేయులు, గ్రంథపాలకుడు.



లైబ్రరీలోని అన్ని పుస్తకాలకు ఆర్ఎఫ్ఐడీ అనుసంధానం చేయడానికి నాలుగు బృందాలు కలిసి సుమారు నాలుగు మాసాలు శ్రమించాం. అరుదైన గ్రంథాలు, నిపుణుల రచనలకు జాగ్రత్తగా చిప్‌లు అమర్చాం. కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు, సభ్యులకు మరింత సులభతరంగా పుస్తకాలు ఇచ్చి, పుచ్చుకునే అవకాశం కలిగింది.

రికార్డు స్థాయిలో..



ఆర్ఈసీగా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు సేకరించిన పుస్తకాలు, జర్నల్స్ ఇక్కడ రికార్డు స్థాయిలో ఉన్నాయి. దేశంలో ఎక్కడా లేనంత పుస్తక సంపద నిట్ లైబ్రరీ సొంతం. 1923లో ముద్రించిన 'ఎర్తింగ్ ప్రిన్సిపల్స్ అండ్ ప్రాక్టీస్' అనే పుస్తకం నుంచి 2023 విద్యాసంవత్సరానికి గాను ప్రచురించిన కొత్త గ్రంథాలు సుమారు 1,85,000 వరకు ఉన్నాయి. గతంలో ఏటా ఆడిట్ నిర్వహించినప్పుడు లెక్క తేల్చడానికి ఏడు నెలల సమయం పట్టేది. ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీతో వారం రోజుల్లోనే పూర్తి చేయవచ్చు. అల్మారాలో పుస్తకాలు తారు మారైనప్పుడు స్కానర్ సాయంతో ఎక్కడున్నా గురించవచ్చు. కంప్యూటర్‌లో పుస్తకం కోడ్ ఎంటర్ చేసి స్కానర్ చూపిస్తూ పోతే మాయమైన పుస్తకం ఉన్న చోటు పసిగట్టి అల్లారం వినిపిస్తుంది.

భావితరాలకు అందించేందుకే..

- ఆచార్య ఎన్‌వీ.రమణారావు, నిట్ సంచాలకుడు



దేశంలో ఏ విద్యాసంస్థలో లేనన్ని పుస్తకాలు నిట్‌లో ఉన్నాయి. అరుదైన పురాతన గ్రంథాలతో పాటు, శాస్త్ర, సాంకేతిక నిపుణుల రచనలు, విద్యార్థులకు, అధ్యాపకులకు ఉపయోగకరమైన సంపద లైబ్రరీలో ఉంది. అన్నింటినీ భావితరాలకు అందించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలులోకి తెచ్చాం. పుస్తక పాఠకులకు సమయం ఆదా కావడంతో పాటు, పారదర్శకంగా సేవలు అందుతాయి. ఇక నుంచి ఎట్టి పరిస్థితిలోనూ పుస్తకాలు మాయం కావడం, తారుమారు కావడం లాంటి సమస్యలు తలెత్తవు.

యంత్రంలో నమోదు చేస్తే..



గ్రంథాలయంలో పుస్తకాలు తీసుకోవాలంటే సభ్యుల వివరాలు నమోదు చేసుకుని జారీ చేసేవారు. ఇక నుంచి మరింత సులభతరంగా పుస్తకాలు తీసుకెళ్లవచ్చు. ఏటీఎం మాదిరి యంత్రాలు ఏర్పాటు చేశారు. అవసరమైన పుస్తకం తీసుకెళ్లేవారు యంత్రం వద్ద ఐడీ కార్డు ద్వారా స్వయంగా నమోదు చేసి తీసుకెళ్లవచ్చు. ఎనీ టైమ్ బుక్ సిస్టం పేరుతో ఏర్పాటు చేసిన ఈ యంత్రంలో ఇష్యూ, రెన్యూవల్, రిటన్, అకౌంట్స్ ఆప్షన్లు కనిపిస్తాయి. పుస్తకం తిరిగి ఇవ్వాలనుకునే వారు 'రిటన్ ఆప్షన్' ఎంచుకోవాలి. కొత్తగా తీసుకునే వారు ఇష్యూ ఆప్షన్, గడువు పొడగింపునకు రెన్యువల్, ఖాతా వివరాలకు అకౌంట్ ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. యంత్రం వద్ద పుస్తకం సమర్పించిన తర్వాత నమోదు చేయకుండా అదే పుస్తకం బయటకు తీసుకెళ్తే ప్రవేశమార్గంలో అల్లారం మోగుతూ ఎరుపు రంగు బుగ్గ హెచ్చరిక జారీ చేస్తుంది.

సెలవుల్లోనూ..



సెలవు రోజుల్లోనూ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేందుకు డ్రాప్ బాక్స్ విధానం ప్రవేశపెట్టారు. లైబ్రరీ బయట ప్రవేశ మార్గంలో డ్రాప్ బాక్స్ పేరుతో యంత్రం ఏర్పాటు చేశారు. 24 గంటల పాటు ఎప్పుడైనా సరే పుస్తకాలు తిరిగి ఇచ్చేసే అవకాశం ఉంటుంది. డ్రాప్ బాక్సు వద్ద కంప్యూటర్‌పైన పుస్తకం ఉంచితే వివరాలు కనిపిస్తాయి. 'సబ్‌మిట్ బుక్ ఆప్షన్' ఎంపిక చేస్తే పుస్తకం లోపలికి వెళ్లి రశీదు బయటకు వస్తుంది. వెంటనే సభ్యుల ఖాతా నుంచి పుస్తకం తిరిగి సమర్పించినట్లు నమోదవుతుంది. త్వరలోనే లైబ్రరీ లోపలికి వెళ్లడానికి రాత్రి సమయం పొడిగించి మానవరహిత సేవలు అందించేలా సన్నాహాలు చేస్తున్నారు.

నిట్‌లో అధ్యాపకులు : 328 \ యూజీ విద్యార్థులు : 3815 \ మాస్టర్స్ విద్యార్థులు : 1979 \ పీహెచ్‌డీ విద్యార్థులు : 750 \ నాన్ టీచింగ్ స్టాఫ్ : 250

Date : 18/08/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo : 01

ఈనాడు
epaper.eenadu.net

ఉల్లాసంగా నిట్‌లో క్రీడలు: నిట్ క్యాంపస్: ఆజాదీకా అమృత్ మహోత్సవ్, ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా శనివారం నిట్‌లో 'ఇండిపెండెన్స్ డే కప్ 2022' క్రీడల పోటీలు నిర్వహించారు. వివిధ క్రీడల్లో 185 మంది పాల్గొన్నారు. హర్ ఘర్ తిరంగాలో భాగంగా ఆదివారం ఉదయం 6:30 గంటలకు గేటు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించనున్నారు.

Date : 14/08/2022 EditionName : TELANGANA(HANUMAKONDA)
PageNo :

నిట్ రీసెర్చ్ స్కాలర్‌కు అరుదైన అవకాశం

- ఇండోజర్మన్ పీడీఐఎఫ్ ఇండస్ట్రీయల్ ఫెలోషిప్-22కు ఎంపిక
- అభినందించిన నిట్ యాజమాన్యం



ఇండోజర్మన్ ఫెలోషిప్ ఎంపిక పత్రాలను అందుకుంటున్న అనూష

కాజీపేట అర్బన్: వరంగల్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్) రీసెర్చ్ స్కాలర్ డాక్టర్ ఇ.అనూష ఇండో జర్మన్ సైన్స్‌అండ్ టెక్నాలజీ సెంటర్(ఐజీఎస్‌టీసీ) పీడీఐఎఫ్ ఇండస్ట్రీయల్ ఫెలోషిప్-22కు ఎంపికైంది. నిట్ వరంగల్, ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జీ అండ్ న్యూ మెటీరియల్స్(ఏఆర్‌సీఐ) హైదరాబాద్ సౌజన్యంతో మెకానికల్ ప్రొఫెసర్ ఆడెపు కుమార్, ఏఆర్‌సీఐలో డాక్టర్ ఎస్ఎం.శరీఫ్‌ల పర్యవేక్షణలో అనూష థర్మల్ ప్రాసెసింగ్ కండీషన్స్ ఇన్‌లేజర్ సర్ఫేస్ అనే అంశంపై 2021లో పీహెచ్‌డీ పూర్తి చేసింది. ఈనెల 12వ తేదీన ఇండోజర్మన్ ఫెలోషిప్‌కు ఎంపికైనట్లు పత్రాలను అందజేశారు. ఆ సందర్భంగా నిట్ యాజమాన్యం అనూషను అభినందించింది.

సాక్షి వరంగల్ Sun, 14 August 2022
https://epaper.sakshi.com/c/69711335



కియోస్క్‌ను ప్రారంభిస్తున్న నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణరావు

నిట్ సెంట్రల్ లైబ్రరీలో కియోస్క్ యంత్రాలు ప్రారంభం

నయీంనగర్, ఆగస్టు 12 : నిట్ సెంట్రల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన రెండు చెక్ ఇన్-చెక్ అవుట్ కియోస్క్ యంత్రాలను డైరెక్టర్ ఎన్వీ రమణరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆర్ఎఫ్ఐడీ స్మార్ట్ కార్డును ఉపయోగించి ఈ యంత్రం ద్వారా సొంతగా పుస్తకాలను తీసుకెళ్లడం, అప్పగించడం చేయవచ్చన్నారు. దీని ద్వారా సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఇది సెలవు దినాల్లో కూడా పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నిట్ రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

నిట్‌లో ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీ సేవలు ప్రారంభం

- నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు



ఆర్ఎఫ్ఐడీ సేవలను ప్రారంభిస్తున్న నిట్ డైరెక్టర్

కాజీపేట అర్బన్: కాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్) సెంట్రల్ లైబ్రరీలో ఆర్ఎఫ్ఐడీ (రేడియో ఫ్రీక్వెన్సీ బేస్డ్ టెక్నాలజీ అండ్ మైక్రోచిప్ టెక్నాలజీ) సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు తెలిపారు. నిట్ సెంట్రల్ లైబ్రరీలో ఆర్ఎఫ్ఐడీ సేవలను పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ జయంతి దినోత్సవం, నేషనల్ లైబ్రరీ సందర్భంగా శుక్రవారం ప్రారంభించుకోవడం అభినందనీయమని నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు అన్నారు. నిట్ బీటెక్, ఎంటెక్ విద్యార్థులతో పాటు రీసెర్చ్ స్కాలర్లకు పుస్తక పఠనంలో సమయాన్ని ఆదా చేసేందుకు పుస్తకాలను త్వరితగతిన సేకరించేందుకు లైబ్రరీలోని 1.8 లక్షల పుస్తకాల్లో ఎలక్ట్రో మ్యాగ్నటిక్ స్ట్రిప్స్‌ను ఏర్పాటు చేసి ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీకి అనుసంధానం చేసినట్లు తెలిపారు. దీంతో పుస్తకాలను కనుగొనడం సులభమవుతుందని పేర్కొన్నారు. సెలవుల్లో సైతం పుస్తకాలు తీసుకున్న విద్యార్థులు తిరిగి సెంట్రల్ లైబ్రరీలో ఇచ్చేందుకు ప్రత్యేక ఇన్, అవుట్ స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆర్ఎఫ్ఐడీ సేవలను అందించడంలో కృషి చేసిన లైబ్రరీ సిబ్బందిని నిట్ డైరెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు, డీన్ అకాడమిక్ అండ్ చైర్మన్ లైబ్రరీ అడ్వైజరీ కమిటీ, ప్రొఫెసర్ ఎన్వీ.ఉమామహేశ్, లైబ్రేరియన్ కే.వీరాంజనేయులు పాల్గొన్నారు.

సాక్షి వరంగల్ Sat, 13 August 2022
https://epaper.sakshi.com/c/69699864

నిట్ స్నాతకోత్సవానికి వేళాయె

- 3, 4 తేదీల్లో 20వ స్నాతకోత్సవం
- ముఖ్య అతిథులుగా బనారస్ హిందూ వర్సిటీ బీసీ. సీఎస్ఐఆర్ డైరెక్టర్
- పట్టాలందుకోనున్న 1692 మంది విద్యార్థులు



కాజీపేట అర్బన్: కాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్) 20వ స్నాతకోత్సవం 3, 4 తేదీల్లో నిర్వహించనున్నారు. స్నాతకోత్సవాన్ని తొలిసారిగా రెండ్రోజులు నిర్వహించనుండడం ప్రత్యేతను సంతరించుకుంది. ఈనెల 3, 4 తేదీల్లో 2018-22 బ్యాచ్‌కు చెందిన 1692 మంది విద్యార్థులు ఇందులో డిగ్రీ పట్టాలందుకోనున్నారు. గతేడాది కరోనా నేపథ్యంలో వర్చువల్ విధానంలో విద్యార్థులు పట్టాలందుకున్నారు. ఈఏడాది 20వ స్నాతకోత్సవంలో ప్రత్యక్షంగా పట్టాలందుకోనున్నారు.

1692 మందికి పట్టాలు..

ఈ స్నాతకోత్సవంలో 2018-22 బ్యాచ్‌కు చెందిన ఉత్తీర్ణత సాధించిన 1692 మంది యూజీ, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు పట్టాలందుకోనున్నారు. విద్యార్థులు ఆగస్టు 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కాగా.. విద్యార్థులు స్నాతకోత్సవానికి తెల్లటి పైజామా, కుర్తా, లాల్చీ, చీరలో హాజరు కావాలని, ప్రతీ ఒక్కరు తప్పకుండా షూస్ ధరించాలనే నిబంధన పెట్టారు.

ముఖ్య అతిథులు వీరే..

నిట్ వరంగల్ 20వ స్నాతకోత్సవం కాన్వకేషన్‌ను రెండ్రోజులు నిర్వహించనుండగా.. 3న యూజీ విద్యార్థులు పట్టాలందుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనారస్ హిందూ యూనివర్సిటీ, వారణాసి, వైస్ ఛాన్స్‌లర్, ప్రొఫెసర్ సుధీర్ కె.జైన్ హాజరై యూజీ(బీటెక్) విద్యార్థులకు పట్టాలందించనున్నారు. 4వ తేదీన పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు ముఖ్య అతిథిగా సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్, డీఎస్ఐఆర్ సెక్రటరీ డాక్టర్ ఎన్.కళైసెల్వీ హాజరై పట్టాలందించనున్నారు.

గోల్డ్ మెడల్స్ అందుకోనున్నది వీరే..

స్నాతకోత్సవంలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బ్రాంచ్‌ల వారీగా గోల్డ్ మెడల్స్, ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్స్‌ను అందజేయనున్నారు. సివిల్ ఇంజనీరింగ్‌లో తాటి విక్రమ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో సామవేదం సూర్య షణ్ముఖ సాయి, మెకానికల్ ఇంజనీరింగ్‌లో లావిష్‌గర్గ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో నెక్కంటి శ్రీకీర్తి, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్‌లో శ్రేష్ఠసోమ, కెమికల్ ఇంజనీరింగ్‌లో శ్రీహర్ష, కంప్యూటర్ సైన్స్‌లో జయశివ శ్రీకృష్ణ సాయి, బయోటెక్నాలజీలో నందిని కనోరియా గోల్డ్ మెడల్స్ అందుకోనున్నారు. కాగా.. కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థి బి.శ్రీహర్ష ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ అందుకోనున్నారు.

సాక్షి వరంగల్ Fri, 02 September 2022
https://epaper.sakshi.com/c/69960454

Telangana Today

NITW 'Technozion' from Dec 18

STATE BUREAU
Warangal

The National Institute of Technology (NIT), Warangal, will organise its annual technical festival Technozion-2022 from December 16 to 18 on the campus.

The three-day mega event aims at providing a platform for students across the globe to assemble, interact, share and gain knowledge in various fields of science and technology. It will also provide a platform for budding engineers and scientists to exhibit their skills in a plethora of events designed.

"From its inception in 2006, Technozion has grown in strength and in numbers, and is now considered to be the second biggest among the technical festivals in India," said Prof Anand Kishore Kola, Department of Chemical Engineering, faculty advisor for the festival.

"One of the hallmarks of the fest has always been the presence of notable luminaries gracing the Institute portals, delivering inspiring lectures, video conferencing, and conducting interactive workshops for the benefit of the student community," he said.

As many as 11 core teams viz Treasury, Design and Creative, Event Conduction and Coordination, Publicity and Media Relation, Sponsorship and Public Relations, Hospitality and Transportation, Quality Control and Management, Web Development, App Development, Blogger, Logistics and Security will work in coordination for Technozion. "The core teams for the Technozion-22 are formed and the student coordinators will be nominated in the due course. Dean, Student Welfare, Prof. Ravi Kumar Puli, and Director Prof N V Ramana Rao, are supporting the student community and the Faculty Advisor very much and encouraging them a lot to make the fest a huge success," he added.

30/09/2022 Telangana Pg 04

ఆటిజమ్ స్పెక్ట్రమ్ లోపానికి చెక్

- యూకే యూనివర్సిటీ క్వీన్, గ్రీస్, ప్రొఫెసర్ యానిస్ సైలియానో
- ఆన్‌లైన్‌లో జీయాన్ కోర్సు ప్రారంభం



ఆన్‌లైన్‌లో జీయాన్ కోర్సు ప్రారంభమ్రూ..

కాజీపేట అర్బన్: చిన్నారుల్లో కనిపించే ఆటిజమ్ స్పెక్ట్రమ్(మాట్లాడే, వినికిడి లోపం) లోపానికి ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ స్పీచ్ మోడలింగ్‌తో చెక్ పెట్టవచ్చని యూకే యూనివర్సిటీ క్వీన్, గ్రీస్, యాసిల్ సీనియర్ రీసెర్చ్ సైంటిస్ట్, ప్రొఫెసర్ యానిస్ సైలియానో తెలిపారు. నిట్ వరంగల్‌లో సోమవారం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఆర్‌డీ) సౌజన్యంతో ఆన్‌లైన్‌లో జీయాన్ (గ్లోబల్ ఇన్షియేటివ్ ఆఫ్ అకాడమిక్ నెట్‌వర్క్స్) కోర్సు అడ్వాన్స్‌మెంట్ ఇన్ స్పీచ్ మోడలింగ్ అండ్ అప్లికేషన్స్ అంశంపై ఏర్పాటు చేసిన వారం రోజుల కోర్సును అట్టహాసంగా ఆన్‌లైన్‌లో నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు ప్రారంభించారు. కంప్యూటర్ ద్వారా మానవ భాషను అందించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మిషన్ లర్నింగ్ తోడ్పడుతాయని ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ యానిస్ సైలియానో తెలిపారు. ఆటిజమ్ స్పెక్ట్రమ్ లోపాన్ని గుర్తించిన చిన్నారులకు మాట, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించేందుకు స్పీచ్ మోడలింగ్ మంచి అవకాశమన్నారు. ఈ సందర్భంగా నిట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఎంహెచ్‌ఆర్డీ అందజేస్తున్న జీయాన్ కార్యక్రమానికి దేశంలోనే ఎంపికైన తొలి కళాశాలగా నిట్ వరంగల్ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. జీయాన్ అందజేస్తున్న కోర్సును విద్యార్థులు, స్టాఫ్, ఇంజనీరింగ్ కళాశాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఐఐటీ దార్వాడ్ ప్రొఫెసర్ ఎస్‌ఆర్‌ఎం.ప్రసన్న స్పీచ్ మోడలింగ్ కోర్సు ఆర్టిజమ్ స్పెక్ట్రమ్ లోపాన్ని గుర్తించేందుకు తోడ్పడుతుందని, లోపాన్ని అధిగమించేందుకు వేదికగా కోర్సు నిలవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిట్ ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.శ్రీహరిరావు, ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ టీ.కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 06 September 2022
https://epaper.sakshi.com/c/70006633

కూలింగ్‌తో ఈ-బైక్స్ ఫైరింగ్‌కు చెక్

- బ్యాటరీలను పూర్తిగా కప్పేసి ఉంచడంతోనే ప్రమాదాలు
- 'సాక్షి'తో నిట్ ఎలక్ట్రికల్ బ్రాంచ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్‌బాబు పేర్ల



కాజీపేట అర్బన్: విద్యుత్ చార్జింగ్‌తో నడిచే ద్విచక్ర వాహనాల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నా తరచూ జరుగుతున్న బ్యాటరీల పేలుళ్ల ఉదంతాలు కలవరపెడుతున్నాయి. అయితే ప్రత్యేక పరికరాల ఏర్పాటుతో ఈ ప్రమాదాలను నివారించొచ్చని వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) ఎలక్ట్రికల్ బ్రాంచ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్‌బాబు పేర్ల తెలిపారు. విద్యుత్ వాహనాలు, చార్జింగ్ స్టేషన్లపై రెండేళ్లుగా చేపడుతున్న తమ పరిశోధనల వివరాలను ఆయన గురువారం 'సాక్షి'తో పంచుకున్నారు.

కూలింగ్‌తో ఫైరింగ్‌కు చెక్..

ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ఈ-బైక్స్‌లోని బ్యాటరీలను చల్లబరిచేందుకు ఎలాంటి కూలింగ్ డివైజ్ లేదని సురేష్‌బాబు తెలిపారు. దీనివల్ల విద్యుత్ చార్జింగ్ సమయంలో లేదా వాహనాన్ని నడిపేటప్పుడు బ్యాటరీలో ఏర్పడిన వేడి బయటకు వెళ్లే అవకాశం లేక వాటి నుంచి మంటలు చెలరేగుతున్నాయని ఆయన వివరించారు. అలాగే సాధారణంగా ఈ-బైక్స్‌లో లిథియం అయాన్ బ్యాటరీలను వాడుతున్నారని.. వాటిని చార్జింగ్ పెట్టాక వాడకపోయినా విద్యుత్‌శక్తి అందులోనే ఉండిపోతుందని వివరించారు. దీనికితోడు ఈ-బైక్స్‌లోని బ్యాటరీలు ఎండకు, వానకు దెబ్బ తినకుండా ఉండేందుకు వీలుగా తయారీ కంపెనీలు వాటిని పూర్తిగా ప్లాస్టిక్ మెటీరియల్‌తో కప్పేసేలా డిజైన్ చేయడం కూడా ప్రమాద తీవ్రతను పెంచుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ-బైక్స్‌ను చల్లబరిచేలా ప్రత్యేక పరికరాలను డిజైన్ చేయగలిగితే అగ్నిప్రమాదాలను నివారించొచ్చని అన్నారు. కాగా, వరంగల్‌లో ఈ-బైక్స్‌కు ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై రెండేళ్లుగా పరిశోధనలు చేపట్టామని... ఇందుకు 8 ప్రాంతాలు (పాత మానగర్, అదాలత్ సెంటర్, కేయూసీ, కుమార్‌పల్లి, హన్మకొండ బొరస్తా, ఎంజీ రోడ్డు, భట్టుపల్లి, వరంగల్ స్టేషన్ రోడ్డు) అనువుగా ఉన్నట్లు గుర్తించామని సురేష్‌బాబు వివరించారు.

సాక్షి Fri, 16 September 2022
https://epaper.sakshi.com/c/70143716

ABN ఆంధ్రజ్యోతి

ప్రొఫెసర్ దేవప్రతాప్ సేవలు ఆదర్శనీయం



దేవప్రతాప్‌ను సన్మానిస్తున్న ప్రొఫెసర్లు

నిట్‌క్యాంపస్ (కాజీపేట) ఆగస్టు 30 : నిట్ క్యాంపస్ సివిల్ డిపార్ట్‌మెంట్‌లోనే కాకుండా అడ్మినిస్ట్రేషన్‌కు ప్రొఫెసర్ దేవప్రతాప్ చేసిన సేవలు ఆదర్శనీయం అని నిట్ డైరెక్టర్ రమణారావు అన్నారు. నిట్ క్యాంపస్ అంబేద్కర్ లర్నింగ్ సెంటర్‌లో మంగళవారం ప్రొఫెసర్ దేవప్రతాప్ ఉద్యోగ విరమణ జరిగింది. ఈ సందర్భంగా దేవప్రతాప్ దంపతులను అలుమ్ని, ప్రొఫెసర్‌లు శాలువాలు కప్పి బొకేలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రమణారావు మాట్లాడుతూ.. రిమోట్ సెన్సింగ్, జియో ఇన్‌ఫర్మేటిక్స్ రిమోట్ సెన్సింగ్‌ను ప్రొఫెసర్ దేవప్రతాప్ స్థాపించి ఆదర్శంగా నిలిచారన్నారు. అందుకుగాను ఈ ఏడాది నుంచి ఎంటెక్ విద్యార్థులకు దేవప్రతాప్ పేరు మీద మెడల్స్ ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రార్ ఎన్.గోవర్ధన్ రావు, డాక్టర్ ఎం.శశి, ప్రొఫెసర్ కె.వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

Date : 31/08/2022 EditionName : Hanumakonda District PageNo : 8

ఈనాడు epaper.eenadu.net

జాతీయ సమగ్రత శిబిరానికి ఎంపిక



ఎంపిక పత్రం అందిస్తున్న నిట్ రిజిస్ట్రార్ ఆచార్య గోవర్ధన్‌రావు

నిట్ క్యాంపస్, న్యూస్‌టుడే : నిట్ కళాశాలలో బీటెక్ బయోటెక్నాలజీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని డి.లిఖిత స్వాని ఎన్‌సీసీ ప్రత్యేక జాతీయ సమగ్రత శిబిరానికి ఎంపికయ్యారు. ఓరుగల్లు నుంచి వివిధ కళాశాలోని ముగ్గురు బాలబాలికలు జాతీయ శిబిరానికి ఎంపిక కాగా, అందులో నిట్ నుంచి లిఖితస్వాని ఉన్నారు. రాజమండ్రిలోని ప్రకాశ్ విద్యానికేతన్‌లో ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 9వరకు జాతీయ శిబిరం నిర్వహించనున్నారు. నిట్ రిజిస్ట్రార్ ఆచార్య గోవర్ధన్‌రావు శుక్రవారం ఎంపిక పత్రం అందించి అభినందించారు. నిట్ ఎన్‌సీసీ అధికారి డాక్టర్ డి.హరి పాల్గొన్నారు.

నేటి చికెన్ ధరలు
(కిలో వెల రూపాయలలో)

స్కిన్‌లెస్:	206
లైవ్:	120
రిటైల్:	142
స్కిన్‌లెస్:	234

Date : 24/09/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo : 02

నిట్.. సూపర్ హిట్!

- సాంకేతిక విద్యలో 63 ఏళ్లు
- క్యాంపస్ సెలక్షన్స్‌లో మేటి
- నేటి నుంచి స్నాతకోత్సవం
- పట్టాలందుకోనున్న 1782 మంది విద్యార్థులు

63 ఏళ్ల సాంకేతిక విద్యా ప్రయాణం. వేలాది మంది ఆవిష్కర్తలు. గొప్ప గొప్ప ఆవిష్కరణలు. ప్రపంచ చూపును తనవైపు తిప్పుకున్న నిట్.. తొలిసారిగా రెండ్రోజులు స్నాతకోత్సవాన్ని జరుపుకోనుంది. ఈనెల 3, 4 తేదీల్లో 20వ స్నాతకోత్సవం నిర్వహించనున్న సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం.

- కాజీపేట అర్బన్



అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దేశ వ్యాప్తంగా 15 సాంకేతిక విద్యా కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. నాటి ఎంపీ ఇటికాల మధుసూధన్‌రావు ఓరుగల్లులో సాంకేతిక విద్యా కళాశాల ఏర్పాటు చేయాలని జవహర్‌లాల్ నెహ్రూకు విన్నవించారు. దాంతో 1959 అక్టోబర్ 10న కాజీపేట నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో జాతీయ ప్రధాన రహదారికి అనుకుని ఉన్న 246 ఎకరాల విస్తీర్ణంలో రీజినల్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది.

తొలుత బాలసముద్రంలో..

ఆర్‌ఈసీ తొలిబ్యాచ్ విద్యార్థులకు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ బ్రాంచ్‌లతో హనుమకొండలోని బాలసముద్రంలో తాత్కాలిక షెడ్లలో తరగతులు ప్రారంభించారు. ఆ తర్వాత వరంగల్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో తాత్కాలిక షెడ్లను తరగతి గదులకు ఏర్పాటు చేశారు. ల్యాబ్ సౌకర్యాన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అందించేవారు. 1963లో ప్రధాన భవనం, తరగతి గదులు, ల్యాబ్స్, హాస్టల్స్, సెమినార్‌హాల్స్, ఆడిటోరియం నిర్మాణం పూర్తయ్యింది.

3 బ్రాంచ్‌లతో మొదలై..

సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లతో ఆర్‌ఈసీని ప్రారంభించారు. అనంతరం కెమికల్, మెటలార్జికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్, ఎంటెక్ లోనూ కంప్యూటర్‌సైన్స్, బయోటెక్నాలజీ బ్రాంచ్‌ను ప్రారంభించారు. ప్రస్తుతం బీటెక్‌లో 8 బ్రాంచ్‌లు, ఎంటెక్‌లో 22 బ్రాంచ్‌లు, ఎంఎస్సీలో మూడు, ఎంబీఏలో ఒకటి, ఎంసీఏలో ఒకటి, పీహెచ్‌డీలో వివిధ బ్రాంచ్‌లలో సుమారు 135 ప్రోగ్రాంలు నిట్ వరంగల్ అందజేస్తోంది. 2002లో డీమ్డ్ యూనివర్సిటీ హోదాను సాధించి దేశవ్యాప్తంగా ఉన్న 31ఎన్‌ఐటీలో ఒకటిగా నిట్ రూపాంతరం చెందింది. ప్రస్తుతం అన్ని బ్రాంచ్‌ల్లో 327 మంది అధ్యాపక బృందంతో 5782 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగ నిధిగా..

ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక కళాశాలగా పేరుగాంచిన నిట్ వరంగల్ క్యాంపస్ సెలక్షన్స్‌లో ముందంజలో ఉంది. వివిధ కంపెనీలు నిట్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలిచ్చేందుకు ప్రతీ ఏడాది పోటీ పడుతుంటాయి. కాగా.. ఈఏడాది క్యాంపస్ ఇంటర్వ్యూల్లో నిట్ వరంగల్‌కు చెందిన విద్యార్థి 62.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగానికి ఎంపికయ్యాడు.

ప్రతిష్టాత్మకంగా స్నాతకోత్సవం

నిట్ వరంగల్ స్నాతకోత్సవాన్ని శని, ఆదివారాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. ఈస్నాతకోత్సవంలో 1782 మంది పట్టాలందుకోనున్నారు. విభాగాల వారీగా.. బీటెక్‌లో 893 మంది, ఎంటెక్‌లో 553, పీహెచ్‌డీలో 98, ఎంఎస్సీలో 144, ఎంబీఏలో 39, ఎంసీఏలో 55 మంది పట్టాలందుకోనున్నారు.

ఏర్పాట్లు పూర్తి చేశాం..



నిట్ వరంగల్ స్నాతకోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశాం. తొలిసారిగా రెండ్రోజులు స్నాతకోత్సవం నిర్వహిస్తున్నాం. మొదటిరోజు శనివారం ముఖ్య అతిథి బనారస్‌హిందూ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సుధీర్ కె.జైన్ చేతుల మీదుగా బీటెక్ విద్యార్థులు పట్టాలందుకుంటారు. ఆదివారం ఎంటెక్, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు సీఎస్ఐఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.కళైసెల్వీ చేతుల మీదుగా పట్టాలందుకోనున్నారు. నిట్ ఎన్ఐఎఫ్ఆర్‌లో 21వ ర్యాంకు సాధించింది. రాబోయే రోజుల్లో టాప్‌టెన్‌లో నిలిచేలా కృషి చేస్తున్నాం.

- ఎన్వీ.రమణారావు, నిట్ డైరెక్టర్

స్టీఫెన్ హాకింగ్ స్ఫూర్తితో పరిశోధనలు



మాది హైదరాబాద్. నిట్ వరంగల్‌లో బీటెక్ పూర్తి చేయడం, 9.7 సీజీపీఏ సాధించడం చాలా ఆనందంగా ఉంది. స్టీఫెన్ హాకింగ్ స్ఫూర్తితో పరిశోధనలు చేపడ్తా. నేను ఇన్‌స్టిట్యూట్ టాపర్ గోల్డ్ మెడల్ విన్నర్ అవుతానని అనుకోలేదు. నిట్ వరంగల్ అధ్యాపకుల బోధన నన్ను విజేతగా నిలిపింది. పాఠ్యాంశాల్లోని అంశాలతో పాటు ఇంటర్నేషనల్ స్టడీ మెటీరియల్‌ను అధ్యయనం చేశా. యూసీఎల్ (యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా)లో మాస్టర్స్ చేస్తున్నాను. హైడ్రోజన్ మాలిక్యూల్స్‌పై పరిశోధన చేపడుతున్నా. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్‌లో జాబ్ ఆఫర్ వచ్చింది. కానీ నేను పరిశోధనలు చేపడతా.

- శ్రీ.హర్ష, కెమికల్ ఇంజనీరింగ్, ఇన్‌స్టిట్యూట్ టాపర్

సాక్షి Sat, 03 September 2022
https://epaper.sakshi.com/c/69964608

ఈనాడు epaper.eenadu.net

సరస్సు తీరంలో పరిశుభ్రత



వ్యర్థాలు తొలగిస్తున్న నిట్ ఎన్‌సీసీ కెడెట్లు

నిట్ క్యాంపస్, న్యూస్‌టుడే : ఎన్‌సీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పునీత్ సాగర అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా విద్యాసంస్థల్లో ఏర్పాటైన ఎన్‌సీసీ కెడెట్లు నడుము, సరస్సుల తీరంలో వ్యర్థాలు తొలగించే కార్యక్రమాలు చేపడుతున్నారు. వరంగల్ నగరంలో నిట్ ఎన్‌సీసీ విభాగం విద్యార్థులు శుక్రవారం ఉదయం కళాశాల ప్రధాన గేటు నుంచి వడ్డేపల్లి సరస్సు వరకు షకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ తీశారు. అనంతరం సరస్సు ఆయకట్టపై వ్యర్థాలు తొలగించారు.

ఉత్తమ క్యాడెట్ల ఎంపిక..

నిట్ క్యాంపస్ : ఈ నెల 17, 18 తేదీల్లో మామునూరులోని పోలీస్ శిక్షణ కళాశాలలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో సీడబ్ల్యూఎస్ ఎంపికకు పోటీలు నిర్వహించారు. నిట్ కళాశాల విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనగా నలుగురు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. బీటెక్ చదువుతున్న అభిషేక్ వర్మ, ప్రశాంత్ కుమార్, సుష్మా సారిక కొర్రె, హర్షిత అగర్వాల్ శుక్రవారం బెస్ట్ కెడెట్లు పోటీకి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను నిట్ రిజిస్ట్రార్ ఆచార్య గోవర్ధన్‌రావు తన ఛాంబర్‌లో అభినందించారు.

Date : 24/09/2022 EditionName : TELANGANA(HANUMAKONDA)
PageNo : 03

ABN ఆంధ్రజ్యోతి

వడ్డేపల్లి చెరువు వ్యర్థాలను తొలగించిన నిట్ ఎన్‌సీసీ

నిట్‌క్యాంపస్ (కాజీపేట), సెప్టెంబరు 23: పునీత్‌సాగర్ అభ్యాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిట్ ఎన్‌సీసీ స్టూడెంట్స్ వడ్డేపల్లి చెరువులో వ్యర్థ పదార్థాలను తొలగించారు. అంతకుముందు నిట్ నుంచి వడ్డేపల్లి చెరువు వరకు ఎన్‌సీసీ భారీ ర్యాలీ నిర్వహించింది. బీచ్‌లు, నదులు శుభ్రంగా ఉంచాలని ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిట్ ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ డి. హరి మాట్లాడారు. పునీత్ సాగర్ అభ్యాన్ అనే కేంద్ర పథకంలో నదులు, బీచ్‌లు, చెరువుల వద్ద ఎన్‌సీసీ శుభ్రం చేస్తోందన్నారు. ఈ ఏడాది ఎన్‌సీసీ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌కు నిట్ మూడో సంవత్సరం చదువుతున్న డి.లిఖిత స్వామి ఎంపికైందన్నారు. అందుకు ఆమెను రిజిస్ట్రార్ ఎస్.గోవర్ధన్‌రావు, నిట్ ఎన్‌సీసీ అధికారి డి.హరిలు ప్రశంసాపత్రాన్ని ఇచ్చి అభినందించారు.

Date: 24/09/2022, Edition: Hanumakonda District, Page: 6
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

రైల్వే సిగ్నల్, టెలీ కమ్యూనికేషన్‌తో 'నిట్' ఎంవోయూ



ఎంఓయూ ఒప్పందంతో నిట్ డైరెక్టర్

నిట్ క్యాంపస్ (కాజీపేట), సెప్టెంబరు 22 : వరంగల్ నిట్ గురువారం సికింద్రాబాద్ ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్స్ ఇంజనీరింగ్, టెలీ కమ్యూనికేషన్స్‌తో మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ (ఎంఓయూ) కుదుర్చుకుంది. రైల్వేస్‌కు వివిధ అంశాలపై సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో నిట్ ఫ్యాకల్టీ కృషిచేస్తుందని నిట్ డైరెక్టర్ ఎన్‌వీ రమణారావు అన్నారు. ఈ ఒప్పందంలో నిట్ డైరెక్టర్ తోపాటు రైల్వే అధికారులు పి. వెంకటరమణ, రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావుతోపాటు నిట్ ప్రొఫెసర్‌లు ఉన్నారు.

Date: 23/09/2022, Edition: Hanumakonda District, Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు epaper.eenadu.net

నిట్‌తో పరస్పర ఒప్పందం



పత్రాలు మార్చుకుంటున్న ఆచార్యులు

నిట్ క్యాంపస్, న్యూస్‌టుడే : వరంగల్ జాతీయ సాంకేతిక సంస్థతో ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీరింగ్, టెలీ కమ్యూనికేషన్స్ సంస్థకు పరస్పర ఒప్పందం కుదిరింది. ఇథియోపియా దేశానికి చెందిన బహీర్‌దార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బహీర్‌దార్ విశ్వవిద్యాలయంతో ఎంఓయూ జరిగింది. ఈ ఒప్పందాల ద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు సదస్సులు, వృత్యాంతర అభివృద్ధి, శిక్షణ తదితర అంశాల్లో ప్రయోజనాలు కలగనున్నాయి. గురువారం నిట్ కళాశాల సంచాలకుడు ఆచార్య రమణారావు, బహీర్‌దార్ విశ్వవిద్యాలయం ఆచార్య నాగేశ్వర్‌రావు, తదితరులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.

Date : 23/09/2022 EditionName : TELANGANA(HANUMAKONDA)
PageNo :

NIT-W inks two MoUs



Director NIT Warangal along with IRISET representatives during an MoU event on the campus on Thursday.

STATE BUREAU
Warangal

Indian Railways Institute of Signal Engineering & Telecommunications (IRISET) and the National Institute of Technology Warangal (NITW) signed a Memorandum of Understanding here on Thursday. According to the MoU, IRISET will design and conduct faculty development programmes and industrial training programmes for nominated NIT faculty, while the latter will offer short-duration certificate courses and PG diploma courses on Railway Signal Engineering and Kavach.

Both the institutes will also faculty for conducting faculty development programmes and share training facilities like laboratories available.

The MoU was signed by National Institute of Technology Warangal director Prof NV Ramana Rao and Additional DG of IRISET P Venkata Ramana. In another development, the Bahir Dar Institute of Technology – Bahir Dar University (BiT- BDU) of Ethiopia and NIT signed another MoU to exchange students, teachers and researchers in addition to taking up joint projects, and organise workshops, conferences and seminars. Prof DK Nageswar Rao, Bahir Dar University participated in the event.

blob:https://web.whatsapp.com/4047d51b-0f7e-487f-8ab9-061e2b7300a0

నమస్తే తెలంగాణ



ఐఆర్‌ఐఎస్‌ఈటీతో ఒప్పందం కుదుర్చుకుంటున్న నిట్

పలు సంస్థలతో నిట్ ఎంహోయూ

నయీంనగర్, సెప్టెంబర్ 22 : సికింద్రాబాద్‌లోని ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీరింగ్, టెలికమ్యూనికేషన్స్(ఐఆర్‌ఐఎస్‌ఈటీ)తోపాటు ఇథియోపియాలోని బహిర్‌దార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బహిర్‌దార్ యూనివర్సిటీ(బీఐటీ-బీడీయూ)తో గురువారం వరంగల్ నిట్ ఎంహోయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలపై నిట్ తరఫున డైరెక్టర్ ఎన్వీ రమణారావు, ఐఆర్‌ఐఎస్‌ఈటీ తరఫున ఐఆర్‌ఐఎస్‌ఈటీ సికింద్రాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ పీ వెంకటరమణ సంతకాలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకుల మార్పిడి జాయింట్ ప్రాజెక్టు, వర్క్‌షాపులు, సమావేశాలు, సెమినార్లను నిర్వహించడంలో ఈ సంస్థలు సహకరిస్తాయి. కార్యక్రమంలో గ్లోబల్ ప్రెసిడెంట్ అలపాటి ప్రసాద్, రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు, సీఎస్‌ఆర్‌కే ప్రసాద్, డీకే నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఎంహోయూ పరిధి..

ఐఆర్‌ఐఎస్‌ఈటీ నామినేట్ చేయబడిన నిట్ వరంగల్ ఫ్యాకల్టీ సభ్యుల కోసం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలను డిజైన్ చేసి నిర్వహిస్తుంది. నిట్ అమోదించబడిన పాఠ్యాంశాల ప్రకారం రైల్వే సిగ్నల్ ఇంజినీరింగ్, స్వల్ప కాలిక సర్టిఫికెట్ కోర్సులు, పీజీ డిప్లొమా కోర్సులను అందిస్తుంది. నిట్ వరంగల్, ఐఆర్‌ఐఎస్‌ఈటీ సికింద్రాబాద్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలను నిరంహించడానికి ఫ్యాకల్టీని మారిడి చేసుకుంటాయి.

Date : 23/09/2022 EditionName : HANUMAKONDA PageNo : Page 07

నిట్ వరంగల్‌తో పలు సంస్థల ఎంఓయూ



రైల్వేతో నిట్ ఒప్పంద పత్రాలను అందజేస్తున్న నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు



బహిర్‌దార్ యూనివర్సిటీతో నిట్ ఒప్పందం

- రైల్వే, బహిర్‌దార్ యూనివర్సిటీ ఒప్పందం

కాజీపేట అర్బన్ : వరంగల్ నిట్‌తో మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్(ఎంఓయూ) ఒప్పందానికి వివిధ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. గురువారం రెండు సంస్థలు ఎంఓయూలు చేసుకున్నాయి. నిట్.. సికింద్రాబాద్‌లోని ఇండియన్ రైల్వేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్(ఐఆర్‌ఐఎస్‌ఈటీ)తో ఎంఓయూ కుదుర్చుకుంది. నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు, ఐఆర్‌ఐఎస్‌ఈటీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ పి.వెంకటరమణలు పరస్పరం ఒప్పంద పత్రాలపై సంతకం చేశారు. నిట్ వరంగల్ ఫ్యాకల్టీకి డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలు, రైల్వే సిగ్నల్ ఇంజనీరింగ్ వ్యవస్థపై సర్టిఫికెట్, పీజీ డిప్లొమా కోర్సుల నిర్వహణకు రైల్వే సిబ్బందితో పాటు నిట్ అధ్యాపకులు పరస్పరం ఆలోచనలను పంచుకునేందుకు ఈ ఎంఓయూ తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐఆర్‌ఐఎస్‌ఈటీ అడ్వయిజర్, కార్పొరేట్ రిలేషన్స్ ఆండ్ రిసోర్స్ మొబిలైజేషన్ ఆఫీసర్ నీకే.ప్రసాద్, నిట్ అలూమ్ని అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బహిర్‌దార్ యూనివర్సిటీతో..

నిట్ వరంగల్‌తో బహిర్‌దార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బహిర్‌దార్ యూనివర్సిటీ ఇథియోపియా ఎంఓయూ కుదుర్చుకుంది. విద్యార్థులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్‌లతో పరస్పరం జాయింట్ ప్రాజెక్ట్ నిర్వహణకు ఎంఓయూ తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో నిట్ డైరెక్టర్ ఎన్వీరమణారావు, బహిర్‌దార్ యూనివర్సిటీ ప్రాఫెసర్ డీకే.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి వరంగల్ Fri, 23 September 2022
https://epaper.sakshi.com/c/70248711

THE HINDU

NIT Warangal convocation today

SPECIAL CORRESPONDENT
HYDERABAD

The 20th convocation of the National Institute of Technology, Warangal, will be held on September 3 for undergraduate students and September 4 for Ph.D and post-graduate students.

Prof. Sudhir K. Jain, Vice-Chancellor, Banaras Hindu University, Varanasi, will be the chief guest for the undergraduate event while Dr. N. Kalaiselvi, Director General, CSIR., will be the chief guest for Ph.D and post-graduates' convocation.

A total of 1,782 candidates will be awarded degrees at the convocation of which 98 are Ph.D. awardees, 553 are M. Tech., 144 are MSc., 39 - MBA, 55 - MCA degree awardees, while 893 students are from the B. Tech.

NITW to conduct convocation for 2 days: Director

STATE BUREAU
Warangal Telangana Today 03-09-2022

National Institute of Technology (NIT) Warangal, will conduct its 20th convocation for two days for the first time. No other NIT in the country has conducted the convocation for two days so far. The convocation will be held on September 3 and 4, said NITW Director Prof NV Ramana Rao. Addressing a presse, Prof Rao said that they could not conduct convocation offline (physical form) due to Covid-19. "Banaras Hindu University, V-C Prof Sudhir K Jain will be the chief guest for the convocation on Sept 3, while Director General, CISR, Dr N Kalaiselvi will attend as the chief guest for PG and Ph.D holders," he said.

THE HANS INDIA

LATEST NEWS HYDERABAD NEWS ENTERTAINMENT CRICKET PHO

Home > News > State > Telangana

NITW's 20th Convocation today

The Hans India

Hans News Service | 2 Sept 2022 11:58 PM IST


Atlassian
Make an Impact
Open

NITW director Prof. NV Ramana Rao disclosing details of convocation in Warangal on Friday

HIGHLIGHTS

The National Institute of Technology, Warangal, (NITW) is to conduct its 20th Convocation on September 3 and 4.

More Details: https://www.thehansindia.com/telangana/nitws-20th-convocation-today-760175

నేడు, రేపు నిట్ స్నాతకోత్సవం



ఎన్వీ రమణారావు

నయీంనగర్, సెప్టెంబర్ 2: వరంగల్ నిట్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) 20వ స్నాతకోత్సవం శని, ఆదివారాల్లో నిర్వహించనున్నట్టు నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఈ స్నాతకోత్సవంలో మొత్తం 1,782 మందికి డిగ్రీలు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. ఇందులో 98 మంది పీహెచ్‌డీ, 553 మంది ఎంటెక్, 144 మంది ఎమ్మెస్సీ, 39 మంది ఎంబీఏ, 55 మంది ఎంసీఏ, 893 మంది బీటెక్ విద్యార్థులు ఉన్నట్టు చెప్పారు. ఇంజినీరింగ్‌లోని ప్రతి బ్రాంచ్ టాపర్‌కి రోల్ ఆఫ్ హానర్ గోల్డ్ మెడల్ ఇస్తామని, అన్ని బ్రాంచీల్లో టాపర్‌కు ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ అందజేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో బీ శ్రీహర్ష ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ మెడల్ అందుకోనున్నట్టు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు అండర్ గ్రాడ్యుయేట్లకు, 4వ తేదీన పోస్ట్ గ్రాడ్యుయేట్లకు, పీహెచ్‌డీ గ్రహీతలకు ఆడిటోరియంలో పట్టాలు అందజేయనున్నట్టు తెలిపారు.



మాట్లాడుతున్న నిట్ డైరెక్టర్

నిట్‌లో నేటి నుంచి 20వ స్నాతకోత్సవం

హాజరు కానున్న బనారస్ యూనివర్సిటీ వీసీ సుధీర్ కె.జైన్, ఎన్.కలైసెల్వీ

నిట్‌క్యాంపస్ (కాజీపేట), సెప్టెంబరు 2 : నిట్ 20వ స్నాతకోత్సవం శని, ఆదివారాల్లో మనంగా నిర్వహిస్తున్నామని నిట్ డైరెక్టర్ ఎన్‌వీ రమణారావు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వారణాసి బనారస్ హిందూ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ సుధీర్ కె.జైన్, కేంద్ర సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.కలైసెల్వీ హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈమేరకు నిట్ క్యాంపస్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో స్నాతకోత్సవాల వివరాలను డైరెక్టర్ ఎన్‌వీ రమణారావు వెల్లడించారు.

ఈ స్నాతకోత్సవంలో మొత్తం 1,782 మంది విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేయనున్నారని తెలిపారు. 553 మంది ఎంటెక్ విద్యార్థులు, 144 ఎమ్మెస్సీ, 39 ఎంబీఏ, 55 ఎంసీఏ, 893 మంది బీటెక్ విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేయనున్నట్టు చెప్పారు. ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో బీటెక్‌లో టాపర్‌కు రోల్ ఆఫ్ హానర్ గోల్డ్ మెడల్, అన్ని బ్రాంచ్‌లలో టాపర్‌లకు ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్‌ను అందజేయనున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థి బి.శ్రీహర్షకు ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్‌ను అందజేస్తున్నామని చెప్పారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఎస్.గోవర్ధన్‌రావు, అకడమిక్ డీన్ ప్రొఫెసర్ ఎన్‌వీ ఉమామహేశ్ పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు

తాటి విక్రమ్(సివిల్ ఇంజనీరింగ్), లావిష్ గార్గ్ (మెకానికల్ ఇంజనీరింగ్), నెక్కంటి శ్రీకీర్తి (ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్), సెప్టో మయ్ (మెటలర్జికల్, మెటీరియల్స్ ఇంజనీరింగ్), బి.శ్రీహర్ష (కెమికల్ ఇంజనీరింగ్), బుదాటి జయశివశ్రీ కృష్ణసాయి (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్), నందిని కనోరియా (బయోటెక్నాలజీ).

నమస్తే తెలంగాణ



సమావేశంలో మాట్లాడుతున్న నిట్ డైరెక్టర్ రమణారావు

నేడు నిట్ స్నాతకోత్సవం

నయీంనగర్, సెప్టెంబర్ 2 : వరంగల్ నిట్ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నట్టు డైరెక్టర్ ఎన్వీ రమణారావు తెలిపారు. నిట్ సెమినార్ హాల్ కాంప్లెక్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్నాతకోత్సవంలో మొత్తం1,782 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. ఇందులో 98 మంది పీహెచ్‌డీ, 553 మంది ఎంటెక్, 144 మంది ఎమ్మెస్సీ, 39 మంది ఎంబీఏ, 55 మంది ఎంసీఏ, 893 మంది బీటెక్ విద్యార్థులు ఉన్నట్టు వివరించారు. బీటెక్ ప్రతి బ్రాంచ్‌లో టాపర్‌కు రోల్ ఆఫ్ హానర్ గోల్డ్ మెడల్, అన్ని బ్రాంచ్‌ల టాపర్‌కు ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ ప్రదానం చేయనున్నట్టు చెప్పారు. ఈ సంవత్సరం కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థి బీ శ్రీహర్ష ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ అందుకోనున్నట్టు తెలిపారు. శనివారం ఉదయం పది గంటలకు అండర్ గ్రాడ్యుయేట్లు, ఆదివారం పోస్ట్ గ్రాడ్యుయేట్లు, పీహెచ్‌డీ అభ్యర్థులకు పట్టాలు అందజేయనున్నట్టు తెలిపారు. ముఖ్య అతిథులుగా వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ సుధీర్‌కే జైన్, డైరెక్టర్ జనరల్ సీఎస్ఐఆర్ కలైసెల్వీ హాజరుకానున్నట్టు వివరించారు. అనంతరం 8 మంది రోల్ ఆఫ్ హానర్, ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ విజేతల వివరాలను వెల్లడించారు. సమావేశంలో నిట్ రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు, డీన్ అకడమిక్ ఉమామహేశ్ పాల్గొన్నారు.

Date : 03/09/2022 EditionName : HANUMAKONDA
PageNo : Page 07



నిట్.. సూపర్ హిట్!

- నేడు, రేపు 20వ స్నాతకోత్సవం
- పట్టాలు అందుకోనున్న 1,782 మంది విద్యార్థులు

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ 20వ స్నాతకోత్సవం శని, ఆదివారాల్లో జరగనుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిట్ డైరెక్టర్ ఎన్‌వీ రమణారావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. తొలిసారిగా రెండు రోజుల పాటు స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ స్నాతకోత్సవంలో మొత్తం 1,782 మంది డిగ్రీ పట్టాలందుకోనున్నారు. 8మంది బంగారు పతకాలు అందుకోనున్నారు.

- కాజీపేట అర్బన్

- వివరాలు 10లో

సాక్షి Sat, 03 September 2022
https://epaper.sakshi.com/c/69975365

నేడు నిట్ వరంగల్ లో 20వ స్నాతకోత్సవం



نیشنل انسٹی ٹیوٹ آف ٹکنالوجی ورنگل (نٹ) میں دوروزہ کانوکیشن کا آج سے آغاز

ڈائرکٹر پروفیسر این وی رمناراؤ کی پریس کانفرنس



ورنگل 2ستمبر (اسٹاف رپورٹر) بورڈ آف گورنرس چیئرمن، ڈائرکٹر آف نیشنل انسٹی ٹیوٹ آف ٹکنالوجی ورنگل (NIT) کی جانب سے 3اور 4ستمبر کو صبح 10 بجے آڈیٹوریم میں کانوکیشن پروگرام (یوجی، پی جی، پی ایچ ڈی) کا انعقاد عمل میں لایا جارہا ہے۔ پروفیسر این وی رمناراؤ چیرپرسن بورڈ آف گورنرس اینڈ ڈائرکٹر، نٹ ورنگل نے آج دوپہر پریس کانفرنس کو مخاطب کرتے ہوئے کہا کہ اس کانوکیشن میں مہمان خصوصی کی حیثیت سے پروفیسر سدھیر کے جین وائس چانسلر، بنارس ہندو یونیورسٹی وارنسی شرکت کریں گے۔ انہوں نے کہا کہ اسی طرح 4ستمبر کو 10 بجے صبح 2واں کانوکیشن پی ایچ ڈی ایند پی جی کیلئے مقرر ہے جس میں مہمان خصوصی کی حیثیت سے ڈاکٹر این وی سلوی ڈائریکٹر جنرل سی ایس آئی آر ایند سکریٹری ڈی ایس آئی آر، گورنمنٹ آف انڈیا شرکت کریں گے۔ انہوں نے بتایا کہ جملہ 1782 طلباء اس کانوکیشن میں ایوارڈ حاصل کریں گے۔ 98 طلباء کو پی ایچ ڈی عطا کی جائے گی۔ تمام ٹاپرس کو گولڈ میڈل عطا کیجائے گی۔ پروفیسر این وی رمناراؤ نے اس موقع پر نیشنل انسٹی ٹیوٹ آف ٹکنالوجی ورنگل کی ترقیاتی کاموں پر تفصیلی روشنی ڈالی۔ اس موقع پر جنرل این آر آداوا ہول بھی موجود تھے۔

నిట్ స్నాతకోత్సవానికి వేళాయె

- 3, 4 తేదీల్లో 20వ స్నాతకోత్సవం
- ముఖ్య అతిథులుగా బనారస్ హిందూ వర్సిటీ వీసీ, సీఎస్ఐఆర్ డైరెక్టర్
- పట్టాలందుకోనున్న 1692 మంది విద్యార్థులు



కాజీపేట అర్బన్: కాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్) 20వ స్నాతకోత్సవం 3, 4 తేదీల్లో నిర్వహించనున్నారు. స్నాతకోత్సవాన్ని తొలిసారిగా రెండ్రోజులు నిర్వహించనుండడం ప్రత్యేతను సంతరించుకుంది. ఈనెల 3, 4 తేదీల్లో 2018-22 బ్యాచ్‌కు చెందిన 1692 మంది విద్యార్థులు ఇంజినీరింగ్ డిగ్రీ పట్టాలందుకోనున్నారు. గతేడాది కరోనా నేపథ్యంలో వర్చువల్ విధానంలో విద్యార్థులు పట్టాలందుకున్నారు. ఈఏడాది 20వ స్నాతకోత్సవంలో ప్రత్యక్షంగా పట్టాలందుకోనున్నారు.

1692 మందికి పట్టాలు..

ఈ స్నాతకోత్సవంలో 2018-22 బ్యాచ్‌కు చెందిన ఉత్తీర్ణత సాధించిన 1692 మంది యూజీ, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు పట్టాలందుకోనున్నారు. విద్యార్థులు ఆగస్టు 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కాగా.. విద్యార్థులు స్నాతకోత్సవానికి తెల్లటి పైజామా, కుర్తా, చీరలో హాజరు కావాలని, ప్రతీ ఒక్కరు తప్పకుండా మాస్ ధరించాలనే నిబంధన పెట్టారు.

ముఖ్య అతిథులు వీరే..

నిట్ వరంగల్ 20వ స్నాతకోత్సవం కాన్వకేషన్‌ను రెండ్రోజులు నిర్వహించనుండగా.. 3న యూజీ విద్యార్థులు పట్టాలందుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనారస్ హిందూ యూనివర్సిటీ, వారణాసి, వైస్ ఛాన్స్‌లర్, ప్రొఫెసర్ సుధీర్ కె.జైన్ హాజరై యూజీ(బీటెక్) విద్యార్థులకు పట్టాలందించనున్నారు. 4వ తేదీన పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు ముఖ్య అతిథిగా సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్, డీఎస్ఐఆర్ సెక్రటరీ డాక్టర్ ఎన్.కళైసెల్వీ హాజరై పట్టాలందించనున్నారు.

గోల్డ్ మెడల్స్ అందుకోనున్నది వీరే..

స్నాతకోత్సవంలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బ్రాంజ్‌ల వారీగా గోల్డ్ మెడల్స్, ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్స్‌ను అందజేయనున్నారు. సివిల్ ఇంజినీరింగ్‌లో తాటి విక్రమ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో సామవేదం సూర్య షణ్ముఖ సాయి, మెకానికల్ ఇంజినీరింగ్‌లో లావిష్‌గర్గ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో నెక్కంటి శ్రీకీర్తి, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్‌లో శ్రేష్ఠసోమి, కెమికల్ ఇంజినీరింగ్‌లో శ్రీహర్ష, కంప్యూటర్ సైన్స్‌లో జయశ్రీ శ్రీకృష్ణ సాయి, బయోటెక్నాలజీలో నందిని కపోరియా గోల్డ్ మెడల్స్ అందుకోనున్నారు. కాగా.. కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థి బి.శ్రీహర్ష ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ అందుకోనున్నారు.

సాక్షి Fri, 02 September 2022
https://epaper.sakshi.com/c/69960454

NIT WARANGAL CONVOCATION

Learning is a continuous process, says BHU V-C

PNS ■ WARANGAL



Prof Sudhir K Jain

Prof Sudhir K Jain, Vice-Chancellor of Banaras Hindu University, on Saturday exhorted the students that learning is a continuous process.

He was the chief guest at the 20th convocation of the National Institute of Technology (NIT) Warangal.

He said NIT Warangal is a very prestigious university. He advised the students to be disciplined and continue to learn. He urged the graduates not to think that they had gained knowledge and there was nothing more for them to learn. Success depended on life skills, values and positivity. Relationships are real wealth; manage them well, he told the students.

Prof N V Ramana Rao, Director NIT Warangal, presented a report on the progress of the institute over the last one year. 'The NIRF rank is currently 21 and we are developing strategies to be in the top ten institutes,' he said.

A total of 893 undergraduate students were awarded degrees at the function. A record number of 1,132 students, who included 646 undergraduate students and 486 postgraduate students, were selected in 2021-22 during campus interviews. It was an increase of 32.24% over the previous year. The highest pay package was Rs. 62.5 lakh and the average pay package increased by almost 17% in the academic year 2021-22.

A number of research projects, worth over Rs 10 crore are being carried out with funding from various sponsoring agencies, he said.

The pioneer 04-09-2022

Nit Warangal is a very prestigious university







Prof. Sudhir K Jain, the Vice Chancellor of Banaras Hindu University, 20th Convocation of NITW held on a colourful note

Yamsani Srinvas Bureau chief, Warangal, Sept.03 : The 20th Convocation of National Institute of Technology of Warangalwas held on colourful note here at University auditorium in Haramkonda district on Saturday.Attending as a Chief Guest Prof.Sudhir K Jain, the Vice Chancellor of Banaras Hindu University, Varanasi said that Nit Warangal s a very prestigious university and he first knew about itwhile he was studying. He had shared a few valuable pieces of advice to the graduate students.

He said learning never ends and we have to be a continuous learner. Success depends on life skills, values and positivity. Relationships are the real wealth should manage them well. Remove hardships of underprivileged people May be atleast to a few members.

NIT Warangal is stuck to your life and you have to stay connected to NIT Warangal and be responsible alumni of the institute. Always show your attection to your institute.

Congratulations b you and your family on this wonderful occasion. Your family 'as a ot of role to play in you getting into the nstitute to you graduating n flying colors from this nstitute. Life will bring challenges. You will have o make decisions and choices, he suggested.

Pro'. N. V. Ramana Rao, the Director NIT Warangal has presented a report on the progress the nstitute has made over the ast one year.

He said that the NIRF ank of the University currently is 21 ard are developing strategies to be in he top ten institutes. 893 UG students are awarded their cegrees today. A record number of 1132 of students, which includes 646 UG students and 486 PG students, were selected in 2021-22 an increase of 32.24% over the previous year. The highest pay package was Rs. 62.5 lakhsand the average pay package has also increased by almost 17% in the academic year 2021-22, relative to the previous year. Implementation of NEP Policy, NIT Warangal has carried out a stupendous task of revising curriculum of all the programs with effect from current academic year 2020-21.

Seven Patents were granted. A number of research projects, worth over Rs. 10 crores are being carried out with funding from various sponsoring agencies. 71 books and book chapters published. 416 papers have been published by our faculty. 150 faculties have been added to the rolls of the institute over the last three recruitments. With the addition of 45 new Professors, we are now a strong team of around 120 Senators to decice all academic matters.

Introduction of RFID-enabled Library Services for the benefit of students, scholars and faculty. The RFID-enabled Library services were inaugurated on National Librarians' Day on 12th August 2022.

I wish you all the best of luck. I am proud to announce that this year the institute GoldMedal goes to Mr. B. Sree Harsha of Chemical Engineering for securing the highest CGPA among all B.Tech students of all Departments. Special congratulations to him" he said. Once again, I would like to congratulate all the graduating students and wish them the best of luck in the future. We look forward to your continued association in the Institute's growth and in mentoring your juniors, he added.

Students' learning process must be continuous: BHU VC

893 students awarded degrees at NIT Warangal convocation fete

DC CORRESPONDENT
WARANGAL, SEPT. 3



A student receives a gold medal at the Convocation ceremony of NIT in Warangal on Saturday.

PRESTIGIOUS INSTITUTION

- 893 Undergraduate students awarded degree at 20th NITW convocation
- NITW ranked 21st at NIRF ranking
- Institute has 150 faculty members

Q We are taking several measures for developing strategies to take the institute to the top ten in the country in the coming days
– Prof. N.V. Ramana Rao, NITW director

Students must not think that their education is complete once they get their graduation certificate. Learning never ends and the students must be a continuous learner, said the vice-chancellor of the Banaras Hindu University Prof. Sudhir K. Jain attending as the chief guest at the 20th Convocation ceremony held here at the National Institute of Technology Warangal (NITW) on a grand note after two years of break due to the outbreak of Covid-19 pandemic in Hanamkonda on Saturday.

Some 893 undergraduate students were awarded their degree on the occasion, the officials informed.

Speaking on the occasion, Sudhir said that he heard a lot about the prestigious institute NITW when he was studying and was pleased to visit the university as a chief guest for the Convocations ceremony.

He said that success depends on life skills, values and positivity which the students develop within along with maintaining good relationships which are considered to be the real wealth at least by helping few people who are underprivileged.

Referring to the students who completed their graduation and received certificates, Prof.Sudhir said that the NITW institute had played a key role in the lives of the outgoing students and they must not forget it and should stay connected with the university always.

He also advised the students not to forget the efforts put by their parents in making them emerge with flying colours as a graduate from the prestigious university.

Earlier, the NITW director Prof.N.V. Ramana Rao explained the progress the university had made over that last few years along with rolling of around 150 faculty members over the last three recruitments with the addition of 45 professors.

He said that the university currently stands at 21 st spot in National Institutional Ranking Framework (NIRF) and is taking several steps for developing various strategies to take the institute to the top ten in the country.

1,782 students graduate from NIT Warangal

TNN@timesgroup.com

Hyderabad: A total of 1,782 students graduated from National Institute of Technology (NIT) Warangal in its 20th graduation ceremony on Saturday.

In all, 98 PhD, 533 MTech, 144 MSc, 39 MBA and 55 MCA were degree holders. They will be awarded their degrees on Sunday.

A total of ten students received gold medals at the ceremony as well. The institute gold medal was awarded to B Sree Harsha of chemical engineering. "The institute has made several progress this year including bagging NIRF rank 21. Our goal is to reach the top 10 in the ranking," said Professor NV Ramana Rao, Director, NIT Warangal.

The chief guest, professor Sudhir Jain, vice chancellor of Banaras Hindu University said, "My advice to all students is to understand that learning never ends. They should know that continuous learning is the key as only that can remove hardships that people face in the society."

Meanwhile, the institute noted that it had seen a 32.24% rise in campus placements in the outgoing batch with 1,132 students getting placed successfully. This is the highest ever placement seen on campus. Of these, 646 students were BTech graduates and 486 MTech graduates. The highest package drawn was by a computer science graduate with 62.5 LPA, followed by electronics and communication graduate bagging 45.03 LPA. The overall average pay package increased by 17%, noted the director.

32.24% JUMP IN PLACEMENTS

- Total | 1,132 students placed (646 BTech, 468 MTech)
- Highest package | ₹62.5 LPA for computer science BTech

HIGHEST AVG PACKAGES (STREAMWISE)

- Computer science (BTech) | ₹25.5 LPA
- VLSI design system (MTech) | ₹21.6 LPA

20th Convocation of NITW held

YAMSANI SRINIVAS



Warangal, Sept 3: The 20th Convocation of National Institute of Technology of Warangal was held on colourful note here at University auditorium in Hanamkonda district on Saturday.

Attending as a Chief Guest Prof. Sudhir K Jain, the Vice Chancellor of Banaras Hindu University, Varanasi said that Nit Warangal is a very prestigious university and he first knew about it while he was studying. He had shared a few valuable pieces of advice to the graduate students.

He said learning never ends and we have to be a continuous learner, success depends on life skills, values and positivity. Relationships are the real wealth should manage them well.

Prof. N. V. Ramana Rao, the Director NIT Warangal presented a report on the progress the institute has made over the last one year.

He said that the NIRF rank of the University currently is 21 and are developing strategies to be in the top ten institutes. 893 UG students are awarded their degrees on Saturday.

A record number of 1132 of students, which includes 646 UG students and 486 PG students, were selected in 2021-22, an increase of 32.24% over the previous year.

The highest pay package was Rs. 62.5 lakhs and the average pay package has also increased by almost 17%.

Call to work for underprivileged

The Hans India

Hans News Service | 4 Sept 2022 12:03 AM IST



Prof Sudhir K Jain, Vice Chancellor of Banaras Hindu University, Varanasi, addressing the attendees on the first day of NITW's 20th Convocation on the NIT, Warangal, campus, on Saturday

HIGHLIGHTS

Learning never ends. it's a continuous process, the Chief Guest Prof Sudhir K Jain, Vice Chancellor of Banaras Hindu University, Varanasi, said, addressing the attendees on the first day of NITW's 20th Convocation at NIT campus Warangal on Saturday.

ప్రతిభకు 'పట్టా'భిషేకం!

అంబరాన్నంటిన నిట్ స్నాతకోత్సవం

పట్టాలందుకున్న బీటెక్ విద్యార్థులు
తరలివచ్చిన తల్లిదండ్రులు..

కాజీపేటలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్) వరంగల్ 20వ స్నాతకోత్సవం వైభవంగా జరిగింది. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ స్నాతకోత్సవంలో మొదటిరోజు శనివారం 2018-22 బ్యాచ్‌కు చెందిన బీటెక్ విద్యార్థులు 893 మంది.. డైరెక్టర్ ఎన్వీ రమణారావు చేతులమీదుగా డిగ్రీ పట్టాలు అందుకున్నారు. ముఖ్య అతిథిగా బనారస్ హిందూ యూనివర్సిటీ, వారణాసి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సుధీర్ కే.జైన్ హాజరయ్యారు. తమ పిల్లలు పట్టాలందుకోవడాన్ని నేరుగా చూసేందుకు తల్లిదండ్రులు తరలివచ్చారు. క్యాంపస్ ఆవరణలో సెల్ఫీలు దిగి సందడి చేశారు. అదివారం పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు పట్టాలందుకోనున్నారు.

- కాజీపేట అర్బన్ - వివరాలు 8లో▸

సాక్షి వరంగల్ Sun, 04 September 2022
https://epaper.sakshi.com/c/69988651



పట్టాలందుకున్న ఆనందంలో విద్యార్థులు, కూతురును ముద్దు చేస్తున్న తల్లి

సాక్షి వరంగల్ Sun, 04 September 2022
https://epaper.sakshi.com/c/69988649

ఈనాడు
epaper.eenadu.net

వరంగల్ నగరంలోని జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (నిట్) 20వ స్నాతకోత్సవం శనివారం కనులపండువగా జరిగింది. నిట్ సంచాలకుడు ఆచార్య ఎన్వీ రమణారావు అధ్యక్షత వహించగా బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సుధీర్‌కుమార్ జైన్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు సందేశమిచ్చారు.

ఈనాడు, వరంగల్, నిట్ క్యాంపస్, స్టూడెంట్‌జే



పట్టాలు అందుకున్న అనంతరం విద్యార్థుల ఉత్సాహం

పట్టాలకు అర్హత సాధించిన యూజీ విద్యార్థులు : 893

అందుకున్న వారు : 740



అంబరాన్నంటిన ఆనందం!

డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థులు తెలుపు, కాషాయ రంగు కలయికతో ఏకరూప దుస్తులు ధరించారు. నిట్ లోగోతో రూపొందించిన కండువాను మెడలో కప్పుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రొఫెసర్లు గుణేశ్వర్‌రావు (సివిల్ ఇంజినీరింగ్), సురేష్‌బాబు (మెకానికల్), శైలజాకుమారి (ఎలక్ట్రికల్), శ్రీహరి రావు (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్), శ్రీనాథ్ (కెమికల్), మహేష్ కుమార్ (మెటలర్జికల్), నర్సింహులు (బయోటెక్నాలజీ), రవిచంద్ర (కంప్యూటర్ సైన్స్) విభాగాధిపతులు హోదాలో ప్రాంగణిలవారీగా విద్యార్థుల పేర్లు చదువుతూ వేదికపైకి ఆహ్వానించారు. డిగ్రీ పట్టాలను రిజిస్ట్రార్ ఆచార్య రమణారావు అందించారు. ముఖ్యఅతిథి తొమ్మిది మంది విద్యార్థులకు స్వర్ణ పతకాలు మెడలో వేశారు. కార్య

తొలిరోజు సందడిగా నిట్ స్నాతకోత్సవం

క్రమం సజావుగా జరగడంతో రిజిస్ట్రార్ ఆచార్య గోవర్ధన్‌రావు, డీన్స్, అడ్వైజర్లు, పరీక్షల విభాగాధిపతి డి. శ్రీనివాసాచారి, వీఆర్వో, ఆసిస్టెంట్ ప్రొఫెసర్ రాహుల్ తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.

స్నాతకోత్సవం సాగేందిలా..

- ఉదయం 9:58 ముఖ్య అతిథి బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సుధీర్ కుమార్ జైన్, నిట్ సంచాలకుడు ఆచార్య ఎన్వీ రమణారావు, డీన్స, ప్రొఫెసర్లు వేదిక మందిరానికి చేరుకున్నారు.
- 10:02 జాతీయ గీతం ఆలాపన
- 10:05 స్నాతకోత్సవం ప్రారంభం, సంచాలకుడి 20 నిమిషాల ప్రసంగం
- 10:25 ముఖ్యఅతిథి పరిచయం
- 10:30 ఆచార్య సుధీర్ కుమార్ జైన్ ప్రసంగం
- 10:50 యూజీ విద్యార్థులకు పట్టాల ప్రదానం
- 12:15 స్వర్ణ పతకాలు అందజేత
- 12:20 విద్యార్థుల ప్రతిజ్ఞ
- 12:25 ముఖ్య అతిథికి సత్కారం
- 12:27 వందన సమర్పణ
- 12:30 స్నాతకోత్సవం ముగిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రకటన
- 12:36 జాతీయ గీతాలాపన
- 12:35 వేదిక మందిరం నుంచి సభికుల నిష్క్రమణ

చదువుకున్న సంస్థకు సంపదలో కొంత ఇవ్వాలి

విద్యార్థులు తాము చదువుకున్న సంస్థను ఎప్పటికీ మరచిపోవద్దని.. విద్యాభ్యాసం చేసిన సంస్థకు మంచి పేరు వస్తే మనకూ అది దక్కుతుందని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఉపకులపతి, పద్మశ్రీ ఆచార్య సుధీర్‌కుమార్ జైన్ అన్నారు. చదువు పూర్తయ్యాక విద్యార్థులు తమ సంపాదనలో ఒకటి, రెండు శాతం తాము చదివిన కళాశాలకు విరాళంగా ఇవ్వాలని సూచించారు. విద్యావ్యాసానికి అంతం ఆనేది ఉండదని, మారుతున్న కాలానికి అనుగుణంగా మనం మారాలంటే అధ్యయనం నిరంతరం కొనసాగాలని అన్నారు. విజయానికి కొలమానం మార్కులు కావని, విలువలు, జీవిత నైపుణ్యాలతోనే విజయం మన దరి చేరుతుందని దిశానిర్దేశం చేశారు.


బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సుధీర్ కుమార్ జైన్‌కు జ్ఞాపిక అందిస్తున్న నిట్ డైరెక్టర్ ఆచార్య రమణారావు

ఎంతో పురోగతి సాధించాం.

నిట్ డైరెక్టర్ ఆచార్య ఎన్వీ రమణారావు మాట్లాడుతూ.. విద్యార్థులు, అధ్యాపకులు అంకితభావంతో ముందుకెళ్లడం ద్వారా అనేక మైలు రాళ్లు దాటుతున్నామని చెప్పారు. క్యాంపస్ ఇంటర్వ్యూల్లో అన్ని విభాగాల్లో 1032 మంది ఉద్యోగాలు సాధించారని చెప్పారు. గతేడాది కంటే 32.24 శాతం ఉద్యోగ నియామకాలు పెరిగాయన్నారు. అత్యధికంగా ఓ విద్యార్థి ఏడాదికి రూ.62.05 లక్షల ఉద్యోగం సంపాదించడం సంతోషకరమన్నారు.

సివిల్ సర్వీసెస్ లక్ష్యం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లా రాజాం చిన్న నగరానికి చెందిన కెల్ల అనుదీప్ 2018లో తనీఖీ కోర్సులో చేరి పట్టా అందుకున్నారు. ఆయన చిన్నాగుదు. కేతనతో ఎంట్రన్స్‌లో పీహెచ్‌డీ విభాగంలో ఆల్ ఇండియా 24వ ర్యాంకు సాధించి వరంగల్ నిట్‌లో ప్రవేశం పొందారు. సివిల్ సర్వీసెస్ చేయాలనేది జీవిత లక్ష్యమని ఆయన 'న్యూస్‌టుడే'తో చెప్పారు.


నా బంగారు కొండ.. చల్లగా ఉండు కన్నా...!

ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ సాధించిన మనవడు శ్రీ హర్షను ముద్దాడుతున్న అమ్మమ్మ భృష్టవేణి


నిట్ డైరెక్టర్ ఆచార్య రమణారావు నుంచి ఇన్‌స్టిట్యూట్ బంగారు పతకం అందుకుంటున్న శ్రీహర్ష. వివిధ విభాగాల వారీగా బంగారు పతకాలు పొందిన తాటి విక్రమ్, సామవేద సూర్య షణ్ముఖ సాయి మాధవ్, లావిష్ గార్గ్, నెక్కంటి శ్రీకీర్తి, శ్రీష్ణ సోమయ్, జి.జయ శివ శ్రీకృష్ణ సాయి, నందిని కనోరియా

స్వర్ణ పతకం.. చిరకాల జ్ఞాపకం

భాంచేల వారీగా ప్రతిభ కనబర్చిన ఎనిమిది మంది విద్యార్థులను 'రోల్ ఆఫ్ హానర్ గోల్డ్ మెడల్ విన్నర్'గా ఎంపిక చేశారు. కళాశాల స్థాయిలో ఒకరు 'ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ విన్నర్'గా ఎంపికయ్యారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సుధీర్ కె జైన్ స్వర్ణ పతకాలు సాధించిన విద్యార్థులకు పతకాలు అందించారు.

నేడు పీహెచ్‌డీ, పీజీ విద్యార్థులకు..

నిట్‌లో పీహెచ్‌డీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ఆదివారం ఉదయం 10 గంటలకు స్నాతకోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఏసీఐఐబీ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్.కల్లెపల్లి హాజరు కానున్నారు. పీహెచ్‌డీ 98 మంది, ఎంటెక్ 553, ఎమ్మెస్సీ 144, ఎంబీఏ 39, ఎంసీఏ 55 మంది పట్టాలు అందుకోనున్నారు.

అందరి మధ్యలో సంతోషంగా..

మా స్వస్థలం హైదరాబాద్. నాన్న మల్లేశ్వరుడు వ్యాపారం చేస్తుంటారు. అమ్మ దుర్గ గృహిణి. ఇంటర్ పరీక్షలో కుములేటివ్ గ్రేడ్ పాయింట్ యావరేజ్ (సీజీపీఏ) 9.4 సాధించాను. 'ఇండక్షన్ హీటింగ్' పేరుతో ప్రొఫెసర్ పొన్నంది సెల్వి పర్యవేక్షణలో పరిశోధనాత్మక గ్రంథం సమర్పించాను. క్యాంపస్ ఇంటర్వ్యూ ద్వారా టాక్సాస్‌లో ఉద్యోగం సాధించాను.

- సామవేద సూర్య షణ్ముఖ సాయి మాధవ్, త్రివుల్ తం

చాలా ఘనంగా...

హైదరాబాద్ మా నివాసం. నాన్న రాజేష్ గార్గ్ కిరాణ దుకాణం నడుపుతారు. అమ్మ వీణ గార్గ్ గృహిణి. ఇంటర్ పరీక్షలో 9.39 సీజీపీఏ సాధించాను. 'ఏనాలసిస్ ఆఫ్ ట్రైబో ఎలక్ట్రిక్ నానో జనరేటర్' అనే అంశంపై ఆచార్య సయ్యద్ ఇస్త్రాయిల్ పర్యవేక్షణలో కార్బొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్)లో క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగం పొందాను.

- లావిష్ గార్గ్, మెకానికల్ ఇంజినీరింగ్

సమాజానికి ఉపయోగపడతాను

బీహార్ రాష్ట్రం పట్నా నగరం మాది. నాన్న నిరంజన్ కుమార్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. అమ్మ అరుంధతి కుమారి సీనియర్ బీజీ టీచర్‌గా జీవిస్తున్నారు. ఇంటర్ పరీక్షలో 9.03 సీజీపీఏ సాధించాను. ఆచార్య మహేష్ తల్లారి పర్యవేక్షణలో 'ఇంజినీరింగ్ చార్జ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ గ్రాఫేన్ కాపర్ ఆక్సైడ్ ఇంటర్ ఫేస్' అనే థైటిలోతో పరిశోధనాత్మక గ్రంథం సమర్పించాను.

- శ్రీష్ణ సోమయ్, మెటలర్జికల్, మెటీరియల్స్ ఇంజినీరింగ్

ఎంటర్‌ప్రెన్యూర్ అవుతా..

మాది మహారాష్ట్ర నాగ్‌పూర్ జిల్లా. నాన్న భైతన్య కనోరియా ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. అమ్మ అంజలి కనోరియా అర్థిస్సు. ఆచార్య అసీం బిశ్వాస్ దాస్ పర్యవేక్షణలో 'డ్రిడక్టింగ్ రిస్క్ వర్ ప్రాస్పేక్ట్ క్యాప్చర్' అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించాను. ఎంబీఏ పూర్తి చేసి మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలనేది నా లక్ష్యం.

- నందిని కనోరియా, బయో టెక్నాలజీ

Date : 04/09/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo :

ఆంధ్రజ్యోతి
హనుమకొండ
HANUMAKONDA
7



నిజాయితీ, నిబద్ధతతోనే ఉన్నత శిఖరాలు

కన్నుల పండువగా..

- ప్రకాశంలో చదువుకున్నారు ఇరుకుల కోర్సులు
- వరంగల్ నిట్ వేడుకలోకి అత్యున్నత విద్యా సంస్థ
- బాలుర హాస్టల్ పక్కనున్నాయి వీసీ ప్రశాంత్ నిట్‌కి కితాబు
- ఘనంగా నిట్ 20వ స్నాతకోత్సవం
- మెడల్ రోజా పట్టభద్రులకు పట్టాల పంపిణీ

▼ బంగారు పతక విజేతలు

▼ నేడు రెండో రోజు స్నాతకోత్సవం

నమస్తే తెలంగాణ



నిట్ స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న బనారస్ హిందూ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య సుధీర్‌కుమార్ జైన్

నిరంతర అభ్యాసకులుగా ఉండాలి

- విద్యార్థులతో బనారస్ హిందూవర్సిటీ వీసీ జైన్
- వరంగల్ నిట్‌లో సంబురంగా స్నాతకోత్సవం

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 3: దేశ్యుక్రోభరం ఎప్పటికీ అంతంకాదని, నిరంతర అభ్యాసకులుగా ఉండాలని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సుధీర్‌కుమార్‌జైన్ పిలుపునిచ్చారు. వరంగల్ జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (నిట్)లో శనివారం 20వ స్నాతకోత్సవ సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు వేడుకలకు బనారస్ వీసీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం తీలిక, ఎంలిక, పీహెచ్‌డీ కోర్సుల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వీ రమణారావుతో కలిసి బంగారు పతకాలు, పట్టాలను ప్రదానం చేశారు. గోల్డ్ మెడల్స్, పట్టాలు అందుకొన్న విద్యార్థులు ఆనందంతో మురిసిపోయారు. ఈ సందర్భంగా ఆచార్య సుధీర్‌కుమార్ జైన్ మాట్లాడుతూ.. నిట్ వరంగల్ చాలా ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయమన్నారు. సంబంధాలే నిజమైన సంపద అని, వాటిని చక్కగా నిర్వహించాలని పేర్కొన్నారు. కొందరికైనా సహాయం చేయాలని సూచించారు. జీవితం సవాళ్లను తెచ్చిపెడుతుంటుందని, వాటిని అధిగమించాలన్నారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంక్ ప్రమోషన్ 21గా ఉన్నందని మాట్లాడుతూ.. నిట్ వరంగల్‌లో ఉండేలా వ్యూహాలను అభివృద్ధి చేస్తున్నామని నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వీ రమణారావు తెలిపారు.

Date : 04/09/2022 EditionName : Telangana PageNo : Page 06

ప్రతిభకు 'పట్టా'భిషేకం



ఆనందంలో కూతుర్ని ముద్దాడుతున్న తల్లిదండ్రులు

- అంబరాన్నంటిన స్నాతకోత్సవ సంబరం
- పట్టాలందుకున్న జిటెక్ విద్యార్థులు
- నేడు పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు..
- నేటి ముఖ్య అతిథి సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్ కలైసెల్వీ



స్నాతకోత్సవంలో నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు, ముఖ్య అతిథి సుధీర్‌జైన్, నిట్ అధ్యాపక బృందం

నేడు పట్టాలందుకోనున్న పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

రెండ్రోజుల నిట్ 20వ స్నాతకోత్సవంలో భాగంగా ఆదివారం పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు పట్టాలందుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్, డీఎస్‌ఐఆర్ సెక్రటరీ డాక్టర్ ఎన్.కలైసెల్వీ పాల్గొని పట్టాలను అందజేయనున్నారు. కాగా.. 98 మంది పీహెచ్‌డీ విద్యార్థులు, 553 మంది ఎంటెక్, 144 మంది ఎంఎస్సీ, 39 మంది ఎంబీఏ, 55 మంది ఎంసీఏ విద్యార్థులు పట్టాలందుకోనున్నారు.

కాకీపేట అర్బన్: కాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్) వరంగల్ 20వ స్నాతకోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. కళాశాల ఆడిటోరియంలో శనివారం 2018–22 బ్యాచ్‌కు చెందిన బీటెక్ విద్యార్థులు 893 మంది నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు చేతుల మీదుగా డిగ్రీ పట్టాలను, ఎనిమిది బ్రాంచ్‌లకు గాను ఎనిమిది మంది గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌కు చెందిన శ్రీహర్ష బ్రాంచ్ గోల్డ్ మెడలిస్ట్‌తో పాటు ఇన్‌స్టిట్యూట్ టాపర్‌గా మెడల్ అందుకున్నారు. బనారస్ హిందు వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్, ప్రొఫెసర్ సుధీర్.కే.జైన్ హాజరై క్యోతి ప్రజ్ఞలను చేశారు. జాతీయ గీతాలాపనతో 20వ స్నాతకోత్సవాన్ని నిట్ రిజిస్ట్రార్ గోవర్ధనరావు అధ్యక్షతన ప్రారంభించారు. హాజరైన విద్యార్థులు తెల్లటి కుర్తా పైజామా, లాల్చీ, చీరతో పాటు కాషాయ రంగు కండువాతో ఆకట్టుకున్నారు. డిగ్రీ పట్టాలను అందుకున్నారు.

అత్యుత్తములుగా ఎదగాలి..

పట్టాలందుకున్న ప్రతీ విద్యార్థి నిట్ కీర్తిని కొనసాగించేలా.. సమాజంలో అత్యుత్తమ స్థాయికి ఎదగాలని నిట్ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బనారస్ హిందూ వర్సిటీ వీసీ సుధీర్ జైన్ అన్నారు. నిట్ వరంగల్‌లో చదివిన ఎంతో మంది దేశంలోనే అత్యుత్తమ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారని ఆయన పేర్కొన్నారు. పేదలు కట్టిన ట్యాక్స్‌లతోనే నిట్ విద్యార్థులు చదివారని, స్థిర పడ్డాక ప్రతి ఒక్కరూ పేదల రుణం తీర్చుకోవాలన్నారు. సూరత్‌లోని ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు (అల్యూమ్ని) తమ సంపాదనలో 50శాతాన్ని తాము చదువుకున్న కళాశాలకు అందజేస్తున్నారని, అదే తరహాలో నిట్ వరంగల్‌లోని 30 వేల మంది అల్యూమ్ని విద్యార్థులు తమ సంపాదనలో కొంత మొత్తాన్ని కళాశాలకు కేటాయించి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.

స్నాతకోత్సవం ఇలా..

- ఉదయం 10 గంటల వరకు విద్యార్థులు, అతిథులు నిట్ ఆడిటోరియానికి చేరుకున్నారు.
- 10.02 నిమిషాలకు జాతీయ గీతాలాపన.
- 10.04 నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు 20వ స్నాతకోత్సవ ప్రకటన.
- 10.05: ఇన్‌స్టిట్యూట్ రిపోర్ట్‌ను అందజేసిన నిట్ డైరెక్టర్
- 10.25: ముఖ్య అతిథి గురించి రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు పరిచయం
- 10.30: ముఖ్య అతిథి సుధీర్ జైన్ సందేశం
- 11.00: బీటెక్ విద్యార్థులకు పట్టాల అందజేత
- 12.30: గోల్డ్‌మెడల్స్ అందజేత
- 12.43: పట్టాలందుకున్న విద్యార్థుల ప్రతిజ్ఞ
- 12.45: ముఖ్య అతిథికి మెమెంటో అందజేత
- 12.50: నిట్ రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు వందన సమర్పన
- 12.55: నిట్ డైరెక్టర్ చేత 20వ స్నాతకోత్సవ ముగింపు ప్రకటన
- 12.57: జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగింపు.

స్నాతకోత్సవం ఓ మధురానుభూతి



స్నాతకోత్సవంలో నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు మాట్లాడుతూ.. విద్యార్థి జీవితానికి స్నాతకోత్సవం ఓమధురానుభూతి అన్నారు. ప్రతీ ఏడాది క్యాంపస్ సెలక్షన్స్‌లో జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు నిట్ వరంగల్ విద్యార్థులను ఎంపిక చేసుకునేందుకు పోటీ పడుతున్నాయన్నారు. 2022లో 1132 మంది విద్యార్థులు క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగం సాధించారని, అత్యధిక ప్యాకేజీ 62.5 లక్షలు వార్షిక వేతనం సాధించడం నిట్‌కు దక్కిన గొరవమని లభ్రిప్రాయపడ్డారు. నిరంతర పరిశోధనల్లో భాగంగా ఈఏడాది ఏడు పేటెంట్ హక్కుల్ని సాధించే పరిశోధనలను అధ్యాపకులు చేపట్టినట్లు, రూ.10 కోట్లతో పరిశోధనలు కొనసాగుతున్నాయన్నారు. నిట్ వరంగల్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు ఎంపికై 2022–23 విద్యా సంవత్సరానికి గాను దాసా(డైరెక్ట్ అడ్మీషన్ ఆఫ్ స్టూడెంట్ అబ్రాడ్) విద్యార్థులకు ప్రవేశాలు కల్పించే అవకాశం దక్కించుకున్నారు. నిట్ వరంగల్‌తో ఒప్పందం కుదుర్చుకునేందుకు దేశ, విదేశీ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, బెంగళూరుకు చెందిన టెక్‌లింక్స్, నైస్‌సాఫ్ట్, యూఎస్‌ఏకు చెందిన ఆప్టివస్ సంస్థలు ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నాయని తెలిపారు. విద్యార్థుకు నాణ్యమైన విద్య, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని నిట్ డైరెక్టర్ రమణారావు పేర్కొన్నారు.

రూ.62.5 లక్షల ప్యాకేజీ.. నిట్‌కి థాంక్స్



మాది రాజస్థాన్. నాన్న బ్యాంకింగ్ రంగంలో ఉన్నారు. అమ్మ టీచర్. నేను నిట్ వరంగల్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో 8.4 సీజీపీఏతో ఉత్తీర్ణత సాధించా. నిట్‌లో చదవడం వల్లనే న్యూయార్క్‌కు చెందిన దేశాన్ సాఫ్ట్‌వేర్ సంస్థలో సాఫ్ట్‌వేర్ డెవలపర్ జాబ్‌కు ఎంపికయ్యా. రూ.62.5 లక్షల వార్షిక ప్యాకేజీని సాధించా. ఎంట్రపెన్యూర్‌గా ఎదిగి ఓ కంపెనీని స్థాపించి వేలాదిమందికి ఉద్యోగాలు అందించడమే నాలక్ష్యం.

- ప్రియాంశ్ మహేశ్వరీ,
కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్

నిట్ వరంగల్‌పై అవగాహన కల్పిస్తా



నిట్ వరంగల్‌లో లభించే అత్యుత్తమ విద్యా, పరిశోధనలపై సామాన్యులకు అవగాహన కల్పిస్తా. తప్పకుండా నిట్ వరంగల్‌లో విద్యనభ్యసించే అవకాశాన్ని పొందాలని చెబుతా. నిరుపేదలకు చేయూతనందించేందుకు కృషి చేస్తా. నేను ఎక్కడ స్థిరపడ్డా నిట్ వరంగల్‌లో పరిశోధనల అభివృద్ధికి తప్పకుండా నా వంతు కృషి చేస్తా.

- శ్రీహర్ష, ఇన్‌స్టిట్యూట్ టాపర్,
కెమికల్ ఇంజనీరింగ్

ఇంజనీరింగ్ సర్వీసెస్ నా లక్ష్యం..



మాది బాపట్ల జిల్లా తాటి వారిపాలెం. నిట్ వరంగల్‌లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 9.4 సీజీపీఏ సాధించి గోల్డ్ మెడల్ అందుకోవడం ఆనందంగా ఉంది. దేశంలో నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి పరిశోధనలు చేపడుతూ యూపీఎస్సీ నిర్వహించే ఇంజనీరింగ్ సర్వీసెస్‌లో రాణించడమే నాలక్ష్యం.

- తాటి విక్రమ్, గోల్డ్ మెడలిస్ట్,
సివిల్ ఇంజనీరింగ్

సమాజానికి తోడ్పడే పరిశోధనలు



ప్రస్తుతం సమాజాన్ని వణికిస్తున్న కరోనా వైరస్‌పై బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో నిట్ వరంగల్‌లో పరిశోధనలు చేపడుతున్నారు. అందులో నేనూ భాగస్వామ్యమవడం ఆనందంగా ఉంది. రాబోయే రోజుల్లో సమాజానికి తోడ్పడే పరిశోధనలు చేపట్టి నిట్ వరంగల్ కీర్తిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు కృషి చేస్తా.

- నందిని కన్నోలియా,
గోల్డ్‌మెడలిస్ట్, బయోటెక్నాలజీ



ఇవ్వే సెల్ఫీ ప్లీజ్



ముఖ్య అతిథి సుధీర్ జైన్‌కు మెమెంటో అందిస్తున్న నిట్ డైరెక్టర్



పట్టా అందుకుంటున్న విద్యార్థి



గోల్డ్‌మెడల్ అందుకుంటున్న జయ శివ శ్రీకృష్ణ సాయి

సాక్షి Sun, 04 September 2022
https://epaper.sakshi.com/c/69980064



గ్రాండ్ గా నిట్ కాన్వొకేషన్

కాజీపేట, వెలుగు: వరంగల్ నిట్ 20వ కాన్వొకేషన్ తొలి రోజు సందడిగా సాగింది. గోల్డ్ మెడల్స్, డిగ్రీ పట్టాలు అందుకున్న పిల్లలను చూసి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రోగ్రాంకు చీఫ్ గెస్టుగా బనారస్ హిందూ యూనివర్సిటీ వీసీ ప్రొ. సుధీర్ కే జైన్, నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు హాజరయ్యారు. మొత్తం 893 మంది అండర్ గ్రాడ్యుయేట్లకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ కే జైన్ మాట్లాడుతూ.. నిరంతర సాధన వల్లే లక్ష్యాలు చేరుకోవచ్చున్నారు.సమాజంలోకి అడుగుపెడుతున్న గ్రాడ్యుయేట్లకు నైతిక విలువలు అవసరమని,సంపాదనే ముఖ్యం కాకుండా బంధాలకు విలువనివ్వాలన్నారు. ఎన్వీ రమణారావు మాట్లాడుతూ.. 2021–22 విద్యా సంవత్సరంలో యూజీ, పీజీ విద్యార్థులతో కలుపుకొని రికార్డ్ స్థాయిలో 1,132మంది వివిధ కంపెనీల్లో ప్లేస్ మెంట్లు సాధించారని తెలిపారు. పట్టాలు పొందిన స్టూడెంట్లు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కాగా, అన్ని బ్రాంచ్ ల వారీగా టాపర్ గా నిలిచిన కెమికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వి.శ్రీహర్ష ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ అందుకున్నాడు.



నిట్ టాపర్ వి. శ్రీహర్ష

వెలుగు Sun, 04 September 2022
https://epaper.v6velugu.com/c/69981682

నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ

హనుమకొండ

ఆదివారం 4 సెప్టెంబర్ 2022 పేజీలు : 12 వాతావరణం కనిష్టం 34° గరిష్టం 25.5°

కవివో..
కర్ణకుండ
- పండిత, పామరులను మెప్పించిన కవి
- నేడు మహాకవి పోతన
- బమ్మెరలో తత్వవాలకు
- తరలిరానున్న ప్రముఖ
- పాల్గొనుకానున్న మంత్రి ఎర్రబెల్లి దయాక

- మధ్య పేజీలో



పట్టాలు పొందిన ఆనందంలో విద్యార్థులు

సంబురంగా నిట్ స్నాతకోత్సవం

పట్టాలు అందుకొని మురిసిన విద్యార్థులు
- వరంగల్ నిట్ ప్రతిష్టాత్మక యూనివర్సిటీ
- నేర్చుకోవడం ఎప్పటికీ అంతం కాదు
- మనం నిరంతరం అభ్యాసకులుగా ఉండాలి
- బనారస్ హిందూ విశ్వవిద్యాలయం వీసీ సుధీర్‌కుమార్ జైన్
- ఇన్‌స్టిట్యూట్ టాప్ టెన్‌లో ఉండేలా కృషి
- నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు

వరంగల్ నిట్‌లో శనివారం 20వ స్నాతకోత్సవ సంబురం అంబరాన్నంటింది. వివిధ విభాగాల్లో డీగ్రీ పూర్తిచేసిన విద్యార్థుల పట్టాలు అందుకోగా, ఎదిబిది మంది ప్రతిభావంతులు బంగారు పతకాలు అందుకొని ఆనందంతో మురిసిపోయారు. రెండు రోజుల వేడుకలో భాగంగా తొలిరోజు కార్యక్రమానికి బనారస్ హిందూ విశ్వవిద్యాలయ వీసీ సుధీర్‌కుమార్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సలహాలు, మార్గనిర్దేశం చేశారు. నిట్‌ను టాప్ టెన్‌లో ఉండేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకువెళ్తామని నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వీ రమణారావు చెప్పారు.

- మధ్య పేజీలో

- హనుమకొండ కాలనీస్, సెప్టెంబర్ 3

గణేశ్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

నమస్తే తెలంగాణ



పట్టాలు పొందిన అనంతరం ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

పట్టాలు అందుకొని మురిసిన విద్యార్థులు
- వరంగల్ నిట్ ప్రతిష్టాత్మక యూనివర్సిటీ
- నేర్చుకోవడం ఎప్పటికీ అంతం కాదు
- మనం నిరంతరం అభ్యాసకులుగా ఉండాలి
- బనారస్ హిందూ విశ్వవిద్యాలయం వీసీ సుధీర్‌కుమార్ జైన్
- ఇన్‌స్టిట్యూట్ టాప్ టెన్‌లో ఉండేలా కృషి
- నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు

సంబురంగా నిట్ స్నాతకోత్సవం

హనుమకొండ కాలనీస్, సెప్టెంబర్ 3 : వరంగల్ జాతీయ సాంకేతిక విద్యాసంస్థ(నిట్)లో స్నాతకోత్సవాలు సంబురంగా ప్రారంభమయ్యాయి. బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో అత్యున్నత ప్రతిభ చూపిన విద్యార్థులకు విభాగాల వారీగా బంగారు పతకాలు, పట్టాలు ప్రదానం చేయగా అందుకొని ఆనందంతో మురిసిపోయారు. శనివారం నిట్ ఆడిటోరియంలో 20వ కాన్వొకేషన్ వైభవంగా జరిగింది. రెండు రోజుల వేడుకల్లో భాగంగా మొదటిరోజు ముఖ్య అతిథిగా బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సుధీర్‌కుమార్ జైన్ పాల్గొని పతకాలు అందజేశారు. అనంతరం జైన్ మాట్లాడుతూ నిట్ వరంగల్ లాంటి ప్రతిష్ఠాత్మకమైన విశ్వవిద్యాలయమని అన్నారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్లకు కొన్ని సలహాలు, మార్గదర్శనాలు ఇచ్చారు. లెర్నింగ్ అనేది ఎప్పటికీ ముగియదని గ్రాడ్యుయేట్ అవుతున్నందున ఈ రోజు నా చదువు ముగిసిందని అనుకుంటే పొరపాటేనని, నేర్చుకోవడం ఎప్పటికీ అంతం కాదని, మనం నిరంతర అభ్యాసకులుగా ఉండాలని చెప్పారు. వసుధైక కుటుంబం అనే భావనతో ముందుకు సాగాలని, ఇతరులకు సహాయపడాలని సూచించారు. కష్టపడి చదివి, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు ఆవిష్కరణలపై దృష్టి సారించాలని, ఇందుకు ఇన్‌స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన తిలక

ఆంధ్రప్రభ

నిరంతర అభ్యాసకులుగా ఉండాలి

- చదువు దేశ భవిష్యత్‌కు ఉపయోగపడాలి
- ప్రొఫెసర్ సుధీర్ కె జైన్
- ఘనంగా ప్రారంభమైన నిట్ స్నాతకోత్సవం



విద్యార్థికి సర్టిఫికెట్‌ను అందిస్తున్న డైరెక్టర్

కాజీపేట, సెప్టెంబర్ 3 (ప్రభన్యూస్) : చదువును అభ్యసించడంలో విద్యార్థులు నిరంతరం అభ్యాసకులుగా ఉండాలని, నేర్చుకోవడం అనేది ఎప్పటికీ ముగియదని వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ సుధీర్ కే జైన్ అన్నారు. జాతీయ సాంకేతిక విశ్వవిద్యాలయం నిట్‌లో 20వ స్నాతకోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమైనాయి. మొదటి రోజు ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన విద్యార్థులకు డిగ్రీల ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ సుధీర్ కే జైన్ హాజరైనారు. నిట్ ఆవరణలోని ఆడిటోరియంలో ముందుగా వందేమాతరం గీతాలాపనతో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ సుధీర్ మాట్లాడుతూ నిట్ వరంగల్ చాలా ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయం తన చదువుతున్నప్పుడు మొదటి సారి నిట్ వరంగల్ గురించి విన్నానన్నారు. ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ పూర్తి చేసినంత మాత్రాన చదువు ముగిసింది అని కాదని నేర్చుకోవడం అనేది నిరంతర ప్రక్రియ అని సూచించారు. విద్యలో నూతన పద్ధతులు పుట్టుకొస్తూనే ఉంటాయని, అందుకను గుణంగా నిరంతర అభ్యాసకులుగా ఉండాలన్నారు. విజయం జీవిత నైపుణ్యాలు విలువలు సానుకూలతపై ఆధారపడి ఉంటుందని, అభ్యసించడంలో సంబంధాలే నిజమైన సంపద విద్యార్థులు నేర్చుకున్న చదువును మరికొందరికి ఉపయోగపడేలా సూచనలివ్వాలన్నారు. నిట్ వరంగల్లో విద్యను అభ్యసించిన వారికి జీవిత పాఠాలు నేర్పిస్తుందన్నారు. బాధ్యత గల పూర్వ విద్యార్థులుగా ఎల్లప్పుడు నిట్ వరంగల్‌కి అభిమానులుగా ఉండాలన్నారు. అనంతరం నిట్ డైరెక్టర్ ఎన్‌వి. రమణరావు మాట్లాడుతూ గత ఏడాదిలో ఇన్సిస్ట్యూట్ సాధించిన ప్రగతిపై డైరెక్టర్ నివేదిక సమర్పించారన్నారు. ప్రస్తుతం ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు 21గా ఉందని, భవిష్యత్తులో మరింత ముందు ఉండేలా కృషిచేసామన్నారు. 893 మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన విద్యార్థులకు డిగ్రీలపట్టాను ప్రధానం చేశారు. 2021-22లో 646 యూజీ, 486 పీజీ విద్యార్థులతో సహా రికార్డు స్థాయిలో 1132 మంది విద్యార్థులు నియామకాలయ్యారని, గత ఏడాది 32.24 శాతం పెరిగిందన్నారు. అత్యధిక వేతన ప్యాకేజీ 62.5 లక్షలు సగటు ప్యాకేజీ మునుపటి ఏడాదితో పోలిస్తే 2021-22 విద్యాసంవత్సరంలో దాదాపు 17 శాతం పెరిగిందని వివరించారు. పరిశోధన ప్రాజెక్టులు 10 కోట్లతో స్పాన్సర్ ఏజెన్సీల నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ఉన్నత స్థాయిలో ఉంచడమే లక్ష్యంగా ముందు కెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఇనిస్ట్యూట్ రోల్ ఆఫ్ హానర్‌గా కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థి బి. శ్రీహర్ష గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే సివిల్ ఇంజనీరింగ్ తాటి విక్రమ్, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ సామవేద సూర్య పండుకా సాయి మెకానికల్ ఇంజనీరింగ్‌ల విష్‌గార్డ్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ శ్రీకీర్తి మెటలర్జికల్ ఇంజనీరింగ్ స్ట్రైస్ట్రోయామ్ కెమికల్ ఇంజనీరింగ్‌లో శ్రీహర్ష కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ జయ శివ శ్రీకృష్ణసాయి బయోటెక్నికల్ నందిని కనోరియాలు గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Date: 04/09/2022, Edition: Warangal, Page: 9
Source : https://epaper.prabhanews.com/

निट वरंगल एक बहुत ही प्रतिष्ठित विश्वविद्यालय



प्रो. सुधीर के जैन, बनारस हिंदू विश्वविद्यालय के कुलपति, रंगारंग नोट पर आयोजित एनआईटीडब्ल्यू का 20वां दीक्षांत समारोह यमसानी श्रीनिवास ब्यूरो चीफ

वारंगल, सितम्बर : वारंगल के राष्ट्रीय प्रौद्योगिकी संस्थान का 20वां दीक्षांत समारोह शनिवार को हनमकोंडा जिले के विश्वविद्यालय सभागार में रंगीन नोट पर आयोजित किया गया। मुख्य अतिथि के रूप में उपस्थित बनारस हिंदू विश्वविद्यालय, वाराणसी के कुलपति प्रो सुधीर के जैन ने कहा कि नाइट वारंगल एक है बहुत प्रतिष्ठित विश्वविद्यालय और जब वह पढ़ रहे थे तब उन्हें इसके बारे में सबसे पहले पता चला। उन्होंने स्नातक छात्रों को सलाह के कुछ मूल्यवान अंश साझा किए थे। उन्होंने कहा कि सीखना कभी समाप्त नहीं होता है और हमें निरंतर शिक्षार्थी बनना है। सफलता जीवन कौशल, मूल्यों और सकारात्मकता पर निर्भर करती है। रिश्ते ही असली दौलत हैं उन्हें अच्छी तरह से मैनेज करना चाहिए। कम से कम कुछ सदस्यों के लिए हो सकता है वंचित लोगों की कठिनाइयों को दूर करें। एनआईटी वारंगल आपके जीवन से जुड़ा हुआ है और आपको एनआईटी वारंगल से जुड़े रहना होगा और संस्थान के जिम्मेदार पूर्व छात्र बनना होगा। अपने संस्थान के प्रति हमेशा अपना स्नेह दिखाएं।

आपको और आपके परिवार को इस शानदार अवसर पर बधाई। आपको संस्थान में प्रवेश दिलाने में आपके परिवार की बहुत बड़ी भूमिका है और आप इस संस्थान से उड़ान के रंग में स्नातक हैं। जीवन चुनौतियां लेकर आएगा। उन्होंने सुझाव दिया कि आपको निर्णय और विकल्प लेने होंगे।

एनआईटी वारंगल के निदेशक प्रो. एन. वी. रमण राव ने पिछले एक साल में संस्थान की प्रगति पर एक रिपोर्ट प्रस्तुत की है।

उन्होंने कहा कि विश्वविद्यालय का एनआईआरएफ रैंक वर्तमान में 21 है और शीर्ष दस संस्थानों में शामिल होने के लिए रणनीति विकसित कर रहा है। 893 यूजी छात्रों को आज डिग्री प्रदान की जाती है। छात्रों की एक रिकॉर्ड संख्या, जिसमें 646 यूजी छात्र और 486 पीजी छात्र शामिल हैं, का चयन 2021-22 में किया गया, जो पिछले वर्ष की तुलना में 32.24% अधिक है। उच्चतम वेतन पैकेज रु. 62.5 लाख और औसत वेतन पैकेज में भी पिछले वर्ष के सापेक्ष शैक्षणिक वर्ष 2021-22 में लगभग 17% की वृद्धि हुई है। एनईपी नीति का कार्यान्वयन। एनआईटी वारंगल ने एक शानदार काम किया है

वर्तमान शैक्षणिक वर्ष 2020-21 से सभी कार्यक्रमों के पाठ्यक्रम में संशोधन।

सात पेटेंट दिए गए थे। कई शोध परियोजनाएं, जिनकी कीमत रु। विभिन्न प्रायोजक एजेंसियों से वित्त पोषण के साथ 10 करोड़ रुपये किए जा रहे हैं। 71 पुस्तकें और पुस्तक अध्याय प्रकाशित। हमारे संकाय द्वारा 416 पत्र प्रकाशित किए गए हैं। पिछली तीन भर्तियों में 150 संकायों को संस्थान के रोल में जोड़ा गया है। 45 नए प्रोफेसरों को जोड़ने के साथ, अब हम सभी शैक्षणिक मामलों को तय करने के लिए लगभग 120 सीनेटरों की एक मजबूत टीम हैं।

छात्रों, विद्वानों और शिक्षकों के लाभ के लिए आरएफआईडी-सक्षम पुस्तकालय सेवाओं की शुरुआत। आरएफआईडी-सक्षम पुस्तकालय सेवाओं का उद्घाटन 12 अगस्त 2022 को राष्ट्रीय पुस्तकालय दिवस पर किया गया था।

मेरी और से आप सभी को शुभकामनाएं। मुझे यह घोषणा करते हुए गर्व हो रहा है कि इस वर्ष संस्थान गोल्डमेडल उच्चतम हासिल करने के लिए केमिकल इंजीनियरिंग के श्री बी श्री हर्ष को जाता है।

सभी विभागों के सभी बी.टेक छात्रों के बीच सीजीपीए। उन्हें विशेष बधाई उन्होंने कहा।

एक बार फिर, मैं सभी स्नातक छात्रों को बधाई देना चाहता हूं और उन्हें शुभकामनाएं देता हूं भविष्य के लिए सौभाग्य की शुभकामना। हम संस्थान के साथ आपके निरंतर सहयोग की आशा करते हैं

विकास और अपने जूनियर्स को सलाह देने में, उन्होंने कहा।

ఈనాడు
epaper.eenadu.net

విద్యార్థులతో మమేకం కావాలి



- విలువలతో కూడిన విద్య అవసరం
- బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఉపకులపతి సుధీర్‌కుమార్ జైన్

ఆసియాలోనే అతిపెద్ద యూనివర్సిటీల్లో ఒకటి వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం. దీనికి ఉపకులపతిగా పనిచేస్తున్నారు సుధీర్ కుమార్ జైన్. ఐఐటీ గాంధీనగర్‌కు మూడుసార్లు సందాలకుడిగా పనిచేసిన జైన్ వేలాది మంది విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. విద్యాసంస్థల్లో పలు సంస్కరణలు తీసుకొచ్చి మార్గదర్శిగా నిలిచారు. భూకంపాలపై అనేక పరిశోధనలు చేశారు. ఐఐటీ కాన్పూర్‌లో జాతీయ భూకంప సమాచార కేంద్రాన్ని నెలకొల్పేందుకు కృషి చేశారు. ఎర్త్‌క్వేక్ ఇంజనీరింగ్‌పై దేశవిదేశాల్లో విస్తృత పరిశోధనలు కొనసాగించిన జైన్‌కు బంధంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ఇచ్చి గౌరవించింది. వరంగల్ నిట్ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుధీర్ జైన్‌తో 'ఈనాడు' ప్రాయ దినోత్సవం' సందర్భంగా 'ఈనాడు' ముఖాముఖి నిర్వహించింది.

ఈనాడు, వరంగల్

నేటి తరం విద్యార్థులు విజయపథంలో సాగాలంటే ఉండాల్సిన ప్రధాన లక్షణం ఏంటి?

నేను భూకంపాలపై చేసిన విస్తృత పరిశోధనల్లో బాగంగా మందలాది మంది విద్యార్థులకు పాఠాలు బోధించా. గతంలో పని చేసిన సాంకేతిక సంస్థల్లో ఎన్నో సంస్కరణలు చేశా. విద్యార్థులు సమాజంతో సత్సంబంధాలు కలిగి ఉండాలి. జనాలతో మమేకమయ్యే విద్యార్థులనే విజయం, అద్భుత్తం పరిస్తుందని భృదంగా నమ్ముతా. విలువలు, మన సంస్కృతి పరిరక్షణ చాలా ముఖ్యం. కల్చరల్ పొందేమిగా ఆఫ్ ఐఐటీ గాంధీనగర్ అనే పుస్తకం రాశా. అందులో విద్యార్థులకు సంబంధించిన అనేక విషయాలు ప్రస్తావించా. ముఖ్యంగా విలువలతో కూడిన విద్య బోధించాలి.

వర్సిటీల ప్రాధాన్యం తగ్గిపోతోంది. వాటి బలోపేతానికి మీరిచ్చే సూచనలేంటి?

విశ్వవిద్యాలయాలు గొప్ప సమాజాన్ని తీర్చిదిద్దే దేవాలయాలు. వీటికి మూడు లక్షణాలు ఉండాలి. మంది అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది. ఇక రెండోది వర్సిటీలకు కావాల్సిన వనరులు కల్పించడం. తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర సౌకర్యాలు ఉండాలి. మూడోది విలువలు, సంస్కృతి. విద్యార్థులకు మంది వాతావరణం కల్పించడం. ఈ మూడు ఉంటే విశ్వవిద్యాలయాలు ఉన్నతంగా ఉంటాయి.

విశ్వవిద్యాలయానికి ఉపకులపతి గుండెకాయలాంటి వారు. మరి వారి పాత్ర ఎలా ఉండాలంటారు?

పరిశోధనలు, అభివృద్ధి, పరిపాలనకన్నా ముందు విద్యార్థులకు మంది విలువల నేర్పించడం వీసీల ప్రధాన లక్షణం అని నేను భావిస్తాను. గురుశిష్యులుగా వీరి మధ్య సత్సంబంధాలు ఉండాలి. వారి యోగక్షేమాన్ని తెలుసుకొని కావాల్సిన సౌకర్యాలు కల్పించాలి. వీలున్నప్పుడల్లా విద్యార్థులతో మమేకం కావాలి. అప్పుడే వీసీల బాధ్యత పరిపూర్ణమవుతుంది. విశ్వవిద్యాలయాలు ఆశించిన పలితాలు సాధిస్తాయి.

ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయిస్తున్నాయంటారా?

ప్రతి వర్సిటీకి నిధుల కొరత ఉంటుంది. ఎంత కేటాయించినా ఇంకా కావాలనే అంటాం. కాకపోతే ఉన్న వనరులతో మేలిమి బోధన ఎలా అందిస్తామన్నదే ఇక్కడ ముఖ్యం. నిధుల కేటాయింపు క్రమంగా పెంచుతూ పోవాలి.

సాంకేతిక సంస్థల్లో చేసే పరిశోధనలు సమాజానికి చేరాలంటే ఏం చేయాలి?

మొదటగా విద్యార్థులు, అధ్యాపకులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజల అవసరాలు తెలుసుకోవాలి. వారితో మాట్లాడితే ఎన్నో విషయాలు తెలుస్తాయి.

అప్పుడే సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేసే అవకాశం ఉంది. ఈ దిశగా అడుగులు పడుతున్నాయని అనుకుంటున్నా.

ఉత్తర భారతదేశంలో ఎక్కువగా, రక్షిణ భారతంలో తక్కువ భూకంపాలు రావడానికి కారణాలు?

భాగోళక స్వరూపాన్ని బట్టి వస్తాయి. దిల్లీ, బిహార్, జమ్ము తదితర ప్రాంతాల్లో ఎక్కువ భూకంపాలు రావడానికి కారణం పర్వత ప్రాంతాలే. అదే రక్షిణ భారత దేశంలో కంపనాలు తక్కువగా వస్తాయి.

తాత్పర్యేతలు తుపాన్లను ముందుగానే పసిగడుతూ హెచ్చరిస్తున్నారు. అలా భూకంపాలను ముందుగా పసిగట్టలేరా?

ముందే పసిగట్టడం సాధ్యం కాదు. కాకపోతే వచ్చే ప్రదేశాలు, తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉపగ్రహాలు, అనకట్టలు, వంతెనల డిజైన్లు రూపొందించాలి. ఆదునిక సాంకేతిక పరిజ్ఞానం పెరిగాక ఇంజనీర్లు ఈ రకంగానే డిజైన్లను రూపొందిస్తున్నారు. అందులో మరిన్ని పరిశోధనలు కొనసాగుతున్నాయి.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ధన్న అంతాల్లో తమిదైన వైలిలో సేవ చేస్తూ సమాజంలో గుర్తింపు పొందిన వారిపై ప్రత్యేక కథనం 6వ.

ప్రతిభావంతులకు పట్టాభిషేకం





ప్రసంగిస్తున్న కొన్నిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సీఎస్ఐఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్.ఎన్.కలైసెల్వి చిత్రంలో నిట్ డైరెక్టర్ రమణరావు తదితరులు

కాజీపేట, న్యూస్‌టుడే: వరంగల్ నిట్‌లో రెండు రోజులుగా జరిగిన 20వ స్నాతకోత్సవాలు ఆదివారం ముగిశాయి. ముగింపు రోజు పీహెచ్‌డీ, పీజీ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) డైరెక్టర్ జనరల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ కార్యదర్శి డాక్టర్ ఎన్ కలైసెల్వి హాజరయ్యారు.

అద్భుతాలు సృష్టించినప్పుడే ప్రతిష్ఠ..

నిట్ డైరెక్టర్ ఆచార్య రమణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా ప్రతిష్ఠ చేశారు. విద్యార్థులకు పట్టాలు అందించిన అనంతరం ముఖ్యఅతిథి ఆకైసెల్వి సూర్యప్రకాశ ప్రసంగం చేశారు. ఇక్కడ ఒక స్థానంలో ఉన్న వరంగల్ నిట్‌ను ఒకటో ర్యాంకు తీసుకురావడానికి విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు పొందిన జ్ఞానంతో అద్భుతాలు సృష్టించినప్పుడు వరంగల్ ఎన్ఐటీ ప్రతిష్ఠ పెరుగుతుందని సూచించారు. దేశంలో దిగుమతులు చేసుకునే స్థాయి నుంచి ఎగుమతులు పెంచే స్థాయికి తీసుకురావడానికి సాంకేతికతను అభివృద్ధి చేయాలని కోరారు. పట్టా పొందిన ప్రతి ఒక్కరూ దేశంపై, తాము చదువుతున్న విద్యాసంస్థపై, తల్లిదండ్రులపై గౌరవం కలిగి ఉండాలని కోరారు. జాతీయ నూతన విద్యావిధానం-2020 ఆదునిక విద్యార్థుల కోసం ఉపయోగపడుతుందని అభివృద్ధి చేయాలని కోరారు. తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానాన్ని సమాజ నిర్మాణానికి ఉపయోగించుకోవడంలో విద్యార్థులు చొరవ పోత్రు వహించాలని కోరారు. వరంగల్ ఎన్ఐటీలాంటి విద్యాసంస్థలో చదువుతున్న అభ్యాసకులు చేసిన ఆవిష్కరణలు ప్రపంచం ఎక్కువ ఎదగాలనే ఉద్దేశంతో అంకితం చేస్తున్నానని చెప్పారు. విద్యార్థులతో ప్రతిష్ఠ చేయించిన అఖిల్ అనే విద్యార్థికి తన జ్ఞాపికను అందించారు.

ఎదగడానికి కృషి..

వరంగల్ ఎన్ఐటీ చరిత్రలో మొదటిసారి స్నాతకోత్సవాలను రెండు రోజులు నిర్వహించామని వరంగల్ ఎన్ఐటీ డైరెక్టర్ ఎన్వీ రమణరావు అన్నారు. విద్యాసంస్థలో మౌలిక సదుపాయాలను పెంచుకుంటూ దేశంలో టాప్ టెన్ ఎన్ఐటీలో ఒకటిగా ఎదగడానికి కృషి చేస్తున్నామని అన్నారు. స్నాతకోత్సవంలో అతిథులు అందరూ వేదిక మీద నుంచి దిగి వెళ్లే వరకు. ఒకరు కూడా ఆడిటోరియం బయటకు వెళ్లలేదు. అతిథులు స్టేజ్ దిగుతుందగా, అందరూ లేచి నిల్చొన్నారు.

సన్మాన జ్ఞాపిక విద్యార్థికి అందజేసి..

సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ ఆకైసెల్వి ఎన్ఐటీ డైరెక్టర్ ఎన్వీ రమణ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాను ఎక్కడికి వెళ్లినా సన్మానాలు అంగీకరించనని అన్నారు. అందుకే తనకు వచ్చిన జ్ఞాపికను విద్యార్థులందరికీ అందిస్తున్నానని, తనకంటే ఎత్తుకు ఎదగాలనే ఉద్దేశంతో అంకితం చేస్తున్నానని చెప్పారు. విద్యార్థులతో ప్రతిష్ఠ చేయించిన అఖిల్ అనే విద్యార్థికి తన జ్ఞాపికను అందించారు.



విజయ సంకేతం చూపుతున్న విద్యార్థులు

కుటుంబ సభ్యులతో సందడి..



తాము పొందిన పట్టా ఆనందాన్ని విద్యార్థులు కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. ఆడిటోరియం బయట వచ్చిన వారు ముందుగా పట్టాలను తల్లిదండ్రులకు చూపించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. మరికొందరు గురువులతో పంచుకున్నారు. కుసుమ ఈశ్వర్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థి తనకు వచ్చిన పట్టాను తన ఏడాది కుమారుడు రిత్విక్‌కు చూపిస్తూ ఆనందించారు.

Date : 05/09/2022 EditionName : TELANGANA(HANUMAKONDA) PageNo :

سیاست The Siasat Daily 5/29

معیاری تعلیم وغذا، نوجوانوں کیلئے نہایت ضروری

ورنگل نٹ کا دوروزہ کانوکیشن، محمد صفوان کونمایاں مقام

پروفیسر سدھیر کے جین، ڈاکٹر این کلائی سلوئی، پروفیسر این وی رمناراؤ کا خطاب

ورنگل۔4 ستمبر سیاست ڈسٹرکٹ نیوز)بورڈ آف گورنرس، چیئرمن، ڈائریکٹر آف نیشنل انسٹی ٹیوٹ آف ٹکنالوجی ورنگل (نٹ) کی جانب سے آج صبح 10 بجے اڈیٹوریم میں دوروزہ کانوکیشن پروگرام (یو جی، پی ایچ ڈی) کا انعقاد عمل میں لایا گیا۔ پروفیسر این وی رمناراؤ چیرپرسن بورڈ آف گورنرس اینڈ ڈائریکٹر، نٹ ورنگل نے صدارت کی۔ کانوکیشن میں مہمان خصوصی کی حیثیت سے پروفیسر سدھیر کے جین وائس چانسلر، بنارس ہندو یونیورسٹی وارنسی شرکت کرتے ہوئے کہا کہ نٹ کا مقام ملک پہلا ہے۔ یہاں کے طلباء وطالبات سارے ملک میں نمایاں مقام حاصل کررہے ہیں۔ طلباء کو چاہئے کہ وہ ساری زندگی طالب علم کی طرح ہرشعبہ حیات میں سیکھتے رہیں سیکھنے کے طریقہ کار کو کبھی ختم نہ کریں۔ انہوں نے کہا کہ ساری زندگی مثبت پہلوؤں پر عمل کرتے ہوئے گذاریں، صحت کیلئے معیاری غذا کا استعمال کریں۔ اس موقع پر جملہ 1782 طلباء کو ایوارڈ پیش کیا گیا۔98 طلباء کو پی ایچ ڈی کی ڈگری عطا کی گئی۔ تمام ٹاپرس کو گولڈ میڈل عطا کیا گیا۔ پروفیسر این وی رمناراؤ نے اس موقع پر نیشنل انسٹی ٹیوٹ آف ٹکنالوجی ورنگل کی ترقیاتی کاموں پر تفصیلی روشنی ڈالی۔ اس موقع پر محمد صفوان ناظم ولد محمد ناظم الدین والدہ سیدہ تسنیم گورنمنٹ ٹیچر کو بہترین ٹاپرس میں گولڈ میڈل و پٹہ سند عطا کیا گیا۔



کیلئے پیشہ وارانہ تعلیمات کو فروغ دیا جارہا ہے۔ ملک کی ترقی نوجوانوں کے کاندھوں پر ہے۔ ملک کا نوجوان معیاری تعلیم معیاری غذا کا استعمال کرتا ہے تو معیاری ترقی ہوگی۔ ہمارے نوجوانوں نے سائنس و ٹکنالوجی میں جو مظاہرہ کررہے ہیں اسکی سابق میں نظیر نہیں ملتی۔ انہوں نے کہا کہ تعلیم ہی سب سے بڑا ہتھیار ہے۔ ہرفرد کو معیاری تعلیمات سے آراستہ ہونا ضروری ہے۔ اس موقع پر جملہ 1782 طلباء کو ایوارڈ پیش کیا گیا۔98 طلباء کو پی ایچ ڈی کی ڈگری عطا کی گئی۔ تمام ٹاپرس کو گولڈ میڈل عطا کیا گیا۔ پروفیسر این وی رمناراؤ نے اس موقع پر نیشنل انسٹی ٹیوٹ آف ٹکنالوجی ورنگل کی ترقیاتی کاموں پر تفصیلی روشنی ڈالی۔ اس موقع پر محمد صفوان ناظم ولد محمد ناظم الدین والدہ سیدہ تسنیم گورنمنٹ ٹیچر کو بہترین ٹاپرس میں سپتھ لے جانے پر سند عطا کیا گیا۔ اور انکی کوششوں کو خوب سراہا گیا۔ اس خصوص میں ورنگل کے کئی ایک اشخاص حسن الدین قائد ٹی این جی او، محمد سراج الدین معتمد مسلم ویلفیر سوسائٹی، سوامی، وحید گشن صحافی، اقبال علی موظف ڈپٹی کمرشیل ٹیکس آفیسر، ڈاکٹر محمد بہادر علی موظف پرنسپل اسلامیہ ڈگری کالج، ڈاکٹر میر کوکب علی پرنسپل، سید عثمان اقبال سماجی خدمت گذار، ممتاز شاعر تاج مقطر نے مبارکباد پیش کی ہے۔

Daily Etemaad

نیشنل انسٹی ٹیوٹ آف ٹکنالوجی ورنگل (نٹ) کا ملک میں پہلا مقام

پروفیسر سدھیر کے جین وائس چانسلر بنارس ہندو یونیورسٹی کا بیان

ورنگل 3 ستمبر (اعتماد نیوز) بورڈ آف گورنرس، چیئرمن، ڈائریکٹر آف نیشنل انسٹی ٹیوٹ آف ٹکنالوجی ورنگل (نٹ) کی جانب سے آج صبح 10 بجے آڈیٹوریم میں کانوکیشن پروگرام (یو جی، پی ایچ ڈی) کا انعقاد عمل میں لایا گیا۔ پروفیسر این وی رمناراؤ چیرپرسن بورڈ آف گورنرس اینڈ ڈائریکٹر، نٹ ورنگل نے صدارت کی۔ کانوکیشن میں



مہمان خصوصی کی حیثیت سے پروفیسر سدھیر کے جین وائس چانسلر، بنارس ہندو یونیورسٹی وارنسی شرکت کرتے ہوئے کہا کہ نٹ کا مقام ملک پہلا ہے۔ یہاں کے طلباء وطالبات سارے ملک میں نمایاں مقام حاصل کررہے ہیں۔ طلباء کو چاہئے کہ وہ ساری زندگی طالب علم کی طرح ہرشعبہ حیات میں سیکھتے رہیں سیکھنے کے طریقہ کار کو کبھی ختم نہ کریں۔ انہوں نے کہا کہ ساری زندگی مثبت پہلوؤں پر عمل کرتے ہوئے گذاری، صحت کیلئے معیاری غذا کا استعمال کریں۔۔ اس موقع پر جملہ 1782 طلباء کو ایوارڈ پیش کیا گیا۔98 طلباء کو پی ایچ ڈی کی ڈگری عطا کی گئی۔ تمام ٹاپرس کو گولڈ میڈل عطا کیا گیا۔ پروفیسر این وی رمناراؤ نے اس موقع پر نیشنل انسٹی ٹیوٹ آف ٹکنالوجی ورنگل کی ترقیاتی کاموں پر تفصیلی روشنی ڈالی۔ اس موقع پر محمد صفوان ناظم ولد محمد ناظم الدین والدہ سیدہ تسنیم گورنمنٹ ٹیچر کو بہترین ٹاپرس میں گولڈ میڈل و پٹہ سند عطا کیا گیا۔

आकाश ज्योति

AKASH JYOTI Hindi Daily | PUBLISHED FROM HYDERABAD & CHENNAI | हिंदी दैनिक

हैदराबाद | प्रधान संपादक - वी.सुजाता | सोमवार, 5 सितंबर 2022 | वर्ष 22 | अंक : 303 | पृष्ठ : 8+4 | रु : 1/-

डॉ. एन. कलैसेल्वी सीएसआईआर के महानिदेशक) को बेहतर दुनिया के लिए प्रौद्योगिकी के लिए प्रयास करना चाहिए



కలల వారధికి 'పట్టా'లు!

ముగిసిన నిట్ స్నాతకోత్సవం



సెల్ఫీ తీసుకుంటున్న పట్టా పొందిన విద్యార్థులు

రాష్ట్రాలు దాటొచ్చారు. కుటుంబాలకు, అమ్మానాన్నలకు దూరంగా ఉంటూ గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విన్నారు. రేయింబవళ్లు ఎంతో శ్రమించి చదివారు. 'పట్టా' సాధించాలనే తపనతో అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పూర్వ కళాశాలకు తల్లిదండ్రులతో సహా తరలివచ్చారు. ముఖ్యఅతిథుల చేతులమీదుగా పట్టాలు అందుకుని సంబరపడ్డారు. పాత మిత్రులంతా కలుసుకుని పరవశించిపోయారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కళాశాలలో కలియతిరిగారు. కాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)లో రెండ్రోజుల స్నాతకోత్సవం ఆదివారం ముగిసింది. పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు చేతుల మీదుగా పట్టాలందుకున్నారు.

- కాజీపేట అర్బన్ - వివరాలు 8లో▸



కుటుంబ సభ్యులతో ఫొటో దిగుతున్న విద్యార్థిని

సాక్షి Mon, 05 September 2022 https://epaper.sakshi.com/c/70014974

'NITW a resourceful entity'



Council of Scientific and Industrial Research (CSIR) director general and secretary of the Department of Scientific and Industrial Research Dr N Kalaiselvi speaking at the 20th Convocation of the National Institute of Technology, Warangal (NITW), on the second day on Sunday



Graduates jubilant after receiving degrees at NITW campus on Sunday

HANS NEWS SERVICE
WARANGAL

KNOWLEDGE is power and wisdom. Classroom learning and exposure to the existing world are two important components. Students need to understand it, Council of Scientific and Industrial Research (CSIR) Director General and Secretary of the Department of Scientific and Industrial Research Dr N Kalaiselvi said. She was speaking at the 20th Convocation of the National Institute of Technology, Warangal (NITW), on the second day on Sunday.

The NITW has a blend of science, technology and other interdisciplinary divisions together. I have heard NITW campus placements have increased. This is a very notable achievement and recognition from a third party about the student's calibre, she said. The NIT Warangal is one of the richest in the country for its resources and the institute is the first in the chain of NITs, she said.

Kalaiselvi told the students to pick at least one sustainable goal, form a team and work on it. "Take a pledge that you will reduce carbon footprint, reduce water waste and work on them," she said. Quoting Abdul Kalam, 'India has technically qualified Human Resource', she asserted that change can happen through technology. She advised that every senior student adopt at least four of their juniors and give them counselling and career guidance. She told the students to work hard to put their institute among the top 5 in the next few years. Kalaiselvi heaped praise on the New Education Policy -2020.

NITW director Prof NV Ramana Rao said that 150 faculties have been added to the rolls of the institute over the last three recruitments. With the addition of 45 new professors, we are now a strong team of around 120 senators to decide all academic matters.

In all, 889 students received their degrees on the occasion. The break up: 98 Ph.Ds; 553 M. Tech., 144 MSc., 39 MBA and 55 MCA.

Telangana Today

NIT-W graduates urged to guide juniors



NIT Director NV Ramana Rao at the 20th convocation held in Warangal, on Sunday.

STATE BUREAU
Warangal

Classroom learning and exposure to the world are two important components where students must have to give utmost importance to gaining exposure, said Council of Scientific and Industrial Research Director General Dr N Kalaiselvi. She expressed happiness that National Institute of Technology-Warangal (NIT-W) has a blend of science, technology and other interdisciplinary divisions together.

She was addressing the postgraduates and Ph.D. candidates during the 20th convocation of the NIT-Warangal held on the campus here on Sunday.

Kalaiselvi, who is also the Secretary of the Department of Scientific and Industrial Research, said, "As alumni of this prestigious institute, you all have greater responsibility in spreading the name of the NIT Warangal to the world. I also wish that you extend all support and work hard in bringing NIT Warangal into the top five in the five years."

On the growth of the NIT-W, Kalaiselvi appreciated the rise in campus placements this year. "This is a very notable achievement and recognition from a third party about the students' calibre. NIT Warangal is one of the richest institutions in the country of its resources. You should all work together to make it stronger," she said.

Observing that the faculty at the institution had numerous patents, projects and consultancies with government bodies, she wanted the students to make their teachers proud. "Each of you should adopt at least four of your juniors and give them counselling and career guidance," she appealed to the graduates.

A total of 893 Ph.D., MTech , MSc, MBA and MCA have been handed over the degrees at the convocation. NIT-W Director Prof NV Ramana Rao, Registrar S Goverdhan Rao and others attended.

05/09/2022 Telangana Pg 03

కలల వారధికి 'పట్టా'లు!



- మగిసిన బిట్ స్నాతకోత్సవం
- పట్టాలందుకున్న పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు
- తల్లిదండ్రులతో ఆనందోత్సాహం



జాతీయ గీతాలాపనలో బిట్ డైరెక్టర్, ముఖ్య అతిథి

స్నాతకోత్సవం సాగిందిలా..

ఉదయం 10.00: నిట్ అధికారులతో ప్రవేశం
10.02: జాతీయ గీతాలాపన
10.04: స్నాతకోత్సవాన్ని ప్రారంభించిన నిట్ డైరెక్టర్
10.05: నిట్ డైరెక్టర్ వేద మంత్రాల పఠనం అందజేత
10.15: ముఖ్య అతిథి కల్లపల్లి ప్రసంగం
10.20: కల్లపల్లి ప్రసంగం
10.50: పీజీ, పీహెచ్‌డీ పట్టాల అందజేత
12.02: విద్యార్థుల ప్రతిజ్ఞ
12.04: ముఖ్య అతిథికి జ్ఞాపిక అందజేత
12.06: ప్రతిభావంతులకు మెడిసిన్ నిట్ రిజిస్ట్రార్
12.08: స్నాతకోత్సవ ముగింపు ప్రకటన
12.09: జాతీయ గీతాలాపన

కాజీపేట అర్బన్: కాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)లో రెండోరోజు స్నాతకోత్సవం అట్టహాసంగా ముగిసింది. పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు చేతుల మీదుగా పట్టాలందుకున్నారు. ముఖ్య అతిథిగా సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్, సీఎస్‌ఐఆర్ సెక్రటరీ డాక్టర్ ఎన్ కలైసెల్వి హాజరయ్యారు. మొదట నిట్ అడిటోరియంలో 20వ స్నాతకోత్సవానికి విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు. జాతీయ గీతాలాపన అనంతరం నిట్ డైరెక్టర్ ఎన్వీర మణారావు స్నాతకోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్(కాన్వకేషన్) గరిమ నిట్ రిజిస్ట్రార్ జి.ఉపేంద్ర ప్రసాద్‌లు ముఖ్య అతిథి సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.కలైసెల్వి గురించి నిట్ రిజిస్ట్రార్ జి.ఉపేంద్ర ప్రసాద్ పరిచయం చేశారు. అనంతరం ముఖ్య అతిథి కలైసెల్వి ప్రసంగించారు.

జాగరూకత్వం వహించాలి..

స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.కలైసెల్వి మాట్లాడుతూ.. ఎంటీ, ఐఎస్‌ఆర్ వీటన్నిటి నిట్ వరంగల్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని, క్యాంపస్ నుంచి బయటకు వెళ్లిన తర్వాత ఉద్యోగాలకోసం వచ్చిన అవకాశాలను జాగరూకత్వంతో పరిశీలించాలని సూచించారు. ఇంజినీరింగ్ విద్యకు కలుపుకొని నిట్ వరంగల్ దేశంలో ఏర్పాటైన ప్రతిష్టాత్మక కాలు కులలోనివన్నారు. భారత పరిశ్రమలు నిట్ వరంగల్ విద్యార్థుల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. క్యాంపస్‌లో పీజీ, పీహెచ్‌డీ పూర్తి చేసి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఆగాయిద్దరు పదుగురు ప్రతిభ గురించి వివరించారు. కాకాల్లో ప్రొఫెసర్లుగా రాణించాలని సూచించారు.

నిట్ ఋణం తీర్చుకోవాలి..

నిట్‌లో పీజీ, పీహెచ్‌డీ పట్టాలందుకున్న విద్యార్థులు నిట్ అభ్యాసమ్మిగా కళాశాల అభివృద్ధికి పాటు పడుతూ ఋణం తీర్చుకోవాలని నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు అన్నారు. నిట్ పీహెచ్‌డీ పట్టాలందుకున్న విద్యార్థులు నిట్ వరంగల్ విద్యార్థులు ఎల్లప్పుడూ ఉద్యోగాలకోసం వచ్చిన అవకాశాలను ఎల్లాగా వినియోగించుకోవాలని సూచించారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనలతో సమాజానికి తోడ్పడాలన్నారు. ఉన్నత స్నాతకోత్సవాన్ని పొందినవారు నిర్వహించారు. 1782 మంది, పీహెచ్‌డీ, పీహెచ్‌డీ విద్యార్థులు పట్టాలందుకోవడం అనందంగా ఉందని నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు అన్నారు.



మాజీరాయుతున్న నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు



అతిథేయిలంలో విద్యార్థులు



ఆనందంలో కండువాలు గాల్లోకి ఎగురవేస్తున్న విద్యార్థులు



పట్టాలు అందుకొస్తున్న డైరెక్టర్

నా మెమొంటో నీకే..



నా మెమొంటో నీకే అన్న రీతుకే అంటూ నిట్ 20వ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్ కలైసెల్వి స్నాతకోత్సవంలో విద్యార్థులతో ప్రత్యేక కొంచంసేపు నిభిరేక అందించారు. నిభిలో నిట్ వరంగల్‌లో మెటలార్జికల్ ఇంజినీరింగ్ విభాగంలో 9.56 సీజీపీఏతో ఎంటెక్ పూర్తి చేసి, బాబ్‌లో నిభిరాం. ఎపిసెట్ బెంగళూరు కళాశాలలో పీహెచ్‌డీకి రేసుందుకు అవకాశం సాధించారు. కలైసెల్వి తనకు మెమొంటో ఇవ్వడం మరిచిపోలేని అనుభవని అని నిభిలో తెలిపారు.

టీచరగా జ్ఞానాన్ని పంచుతా..



మాది పెద్ది, అమ్మనాన్న రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగులు. నేను చదువుకున్న రంగంలో టీచరగా ఎదిగి గురువులు నాకు పంచిన జ్ఞానాన్ని పంచుతా. నిట్ వరంగల్‌లో అందించే అత్యుత్తమ విద్యాబోధనను రాబోయే తరాలకు తెలియజేస్తా. ఎలక్ట్రికల్ విభాగంలో ఎంటెక్ పూర్తి చేశా. బంగారుయక్క పెయిన కెమిస్ట్రీ(బ్రహ్మ సంపద్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ ట్రైనింగ్ పొందేందుకు అవకాశం సాధించా.

- నీతుమాన్, ఎంటెక్ విద్యార్థి

డేటా అనలిస్ట్ నా లక్ష్యం..



మాది పెనుమర్రులు. అమ్మనాన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు. నిట్ వరంగల్‌లో ఎంబీఏ పూర్తి చేసి పట్టా అందుకోవడం ఆనందంగా ఉంది. ప్రస్తుతం టీసీఎస్‌లో డేటా అనలిస్ట్‌గా చేస్తున్నాను. రెలాయబిల్ డేటా అనలిస్ట్‌గా రాణించడమే నా లక్ష్యం.

- పిసాధేవీ, పెనుమర్రుకొండ, పీజీ విద్యార్థి

ఆనందోత్సాహం..

నిట్ స్నాతకోత్సవంలో అవినాం రెండో రోజు 98 మంది పీహెచ్‌డీ, 553 ఎంటెక్, 144 మంది ఎంఎస్సీ, 39 మంది ఎంబీఏ, 55 మంది ఎంసీఏ విద్యార్థులు పట్టాలందుకున్నారు. పట్టాలందుకున్న అనంతరం తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో విద్యార్థులు ఆనందంతో క్యాంపస్‌లో గడిపారు. పెట్టాలు మీగాల. పట్టాలందుకున్న విద్యార్థులు గత స్మృతులను మరుకున్నారు. కాగా.. నిర్ధిత సమయానికంటే అరగంట ముందే స్నాతకోత్సవం ముగిసింది.

కంట్రోల్ ఇంజినీర్ ఉద్యోగం సాధించా..



మాది పెనుమర్రుకొండ అవాంతి ఎలక్ట్రికల్ పెనెర్జీస్ సీఎస్ కు బ్రోల్లెం నిలిలో పరోక్షణలు చేసే డాక్టరేట్ పట్టాను అందుకోవడం ఆనందంగా ఉంది. ప్రస్తుతం ఇండు ప్యాపోర్స్ కు చెనిలో కంట్రోల్ ఇంజినీర్‌గా ఉద్యోగం సాధించా.

- కుముమ ఈశ్వర్, పెనుమర్రుకొండ

సాక్షి Mon, 05 September 2022
https://epaper.sakshi.com/c/70014985

సాంకేతికతతోనే మార్పు సాధ్యం

- నూతన ఆవిష్కరణలతోనే ప్రగతి
- చదువు, ఉద్యోగంతోనే సరిపెట్టుకోకూడదు.
- నిరంతర శ్రమతోనే ఉన్నత శిఖరాలు
- నూతన విద్యావిధానం విప్లవాత్మకం
- వచ్చే బడ్జెట్‌లో నిధుల టార్గెట్-5లో నిలబెట్టాలి
- సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కల్లపల్లి పిలుపు
- ఘనంగా రెండోరోజు నిట్ 20వ స్నాతకోత్సవం
- విద్యార్థులకు పట్టాల ప్రదానం
- ముగిసిన స్నాతకోత్సవం

స్నాతకోత్సవం సమాప్తం

791 మంది పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు పట్టాలు ప్రదానం



స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్ కల్లపల్లి

నమస్తే తెలంగాణ
4 | నెమ్మన్న తలంగాణ

- నిట్‌ను టాప్-5కి తీసుకురావాలి
- సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ జనరల్ కలైసెల్వి
- పీహెచ్‌డీ పట్టాలతో విద్యార్థుల సంబురాలు
- ఉత్సాహంగా ముగిసిన స్నాతకోత్సవం



ఫిలాసఫీలో డాక్టరేట్ అందుకొని మురిపిపోతున్న విద్యార్థిని

వరంగల్ నిట్‌లో ఆదివారం విద్యార్థులు, అధ్యాపకులతో సందడి నెలకొంది. 20వ స్నాతకోత్సవంలో భాగంగా రెండో రోజు ఉత్సాహంగా వేడుక సాగింది. పీహెచ్‌డీ పూర్తి చేసిన విద్యార్థులు పట్టాలు అందుకొని మురిపిపోయారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ ఆఫ్ ఫైంటెఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ కలైసెల్వి హాజరై టెక్నాలజీతోనే మార్పు సాధ్యమని పేర్కొన్నారు. ఐదేళ్లలో వరంగల్ నిట్‌ను టాప్-5కి తీసుకురావాలని, అందుకు అందరి సహకారం, కృషి అవసరమని పేర్కొన్నారు.

- నయీంనగర్, సెప్టెంబర్ 4

టెక్నాలజీతోనే మార్పు సాధ్యం



మాట్లాడుతున్న కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ కలైసెల్వి

వరంగల్ నిట్‌లో స్నాతకోత్సవ సంబురం అంబరాన్నంటింది. నిన్నటి రోజు జరిగిన కార్యక్రమానికి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ కలైసెల్వి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు, రిజిస్ట్రార్ గోవర్ధనరావుతో కలిసి విద్యార్థులకు పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలైసెల్వి మాట్లాడుతూ టెక్నాలజీతోనే మార్పు వస్తుందన్నారు. 20వ స్నాతకోత్సవం కోవిడ్ వలనగల్ వీడకు లావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతిష్టాత్మక పరిశోధన పూర్తి విద్యార్థులుగా పట్టాలు ప్రదానం చేయడం చాలా ఎక్కువ ఉందన్నారు. వచ్చే ఐదేళ్ల నాటికి వరంగల్ నిట్‌ను టాప్ 5లోకి తీసుకురావాలన్నారు. మెరుగైన ప్రపంచం కోసం పాంకేతికతను అభివృద్ధి చేయడంలో ముందుండాలని సూచించారు. జాతీయ విద్యా విధానం 2020కి బిగ్ సెల్యూట్ అని, ఈ పద్ధతి ద్వారా ఇకరులను అర్థం చేసుకోవడం, చిలువలను కలిగి ఉండడం, దేవుళ్లవడానికి దారి తీస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నానని అన్నారు. ఈ పంచవత్సరం క్యాంపస్ ప్లేమెంట్లు పెరుగడం గుర్తించదగిన విజయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఎంచుకుని, బృందాన్ని ఏర్పాటు చేసి దానిపై పనిచేయాలని సూచించారు. మనందరం కలిసి లక్ష్యాలను పాధించగలమని ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ జీవితంలో కనీసం నలుగురిని దత్తత తీసుకుని వారికి కౌన్సెలింగ్, కెరీర్ గైడెన్స్ ఇవ్వాలని కోరారు. ఒక ఆస్పైర్‌ను అయినా స్వీకరించి, ఈ రోజే దానిని ప్రారంభించడం ప్రారంభించాలని సూచించారు. వీటిలో డిజిటైనా మీరు పాధన చేయగలిగితే, అది వరంగల్ నిట్ దేశానికి చేసిన గొప్ప సేవ అవుతుందని పేర్కొన్నారు.



హాజరైన విద్యార్థులు

Date : 05/09/2022 EditionName : HANUMAKONDA PageNo : Page 04

ఆంధ్రప్రభ



డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థులు



స్నాతకోత్సవ వేడుకలో పాల్గొన్న విద్యార్థులు

నిట్ వరంగల్‌కి ప్రపంచ ఖ్యాతిని తీసుకురావాలి

- దేశంలో మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయి
- అబ్దుల్ కలాం ఆశయ సాధనలో ముందుకెళ్లాలి
- కలిసికట్టగా పనిచేస్తే సాధ్యం కానిది లేదు

కాజీపేట సెప్టెంబర్ 4(ప్రభ న్యూస్...



మాట్లాడుతున్న డాక్టర్ ఎన్.కలైసెల్వి

జాతీయ సాంకేతిక విద్యాయం నిట్ వరంగల్‌లో పద్నను అభ్యసించి ఉన్నత స్థాయిలో ముందుకెళ్తున్న ప్రతి విద్యార్థి నిట్ వరంగల్ కు ప్రపంచ ఖ్యాతిని తీసుకురావాలని అబ్దుల్ కలం ఆశయ సాధనలో విద్యార్థులు కలిసికట్టుగా ముందుకెళ్లాలని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ డీజీసీఐఆర్ డాక్టర్ ఎన్.కలైసెల్వి అన్నారు.నిట్ వరంగల్ లో 21వ స్నాతకోత్సవ వేడుకలో భాగంగా రెండవ రోజు ఆదివారం సీఎస్ఐఆర్ ఎంబెక్ ఎంబీఏ ఎంఎస్సీ ఎంఏ కోర్సులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు డిగ్రీల ప్రదానం కార్యక్రమం నిట్ ఆడిటోరియం లో నిర్వహించారు. వం దేమాతర గీతాలపన తో కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యఅతిథి కళా సెల్వి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో ఎనిమిది రాష్ట్రాల పూర్వ పరిశోధన, అభివృద్ధి ఆఫ్ అండ్ డి సంస్థలు మొదటి మహిళా డైరెక్టర్ జనరల్‌గా ఎంక్లా ప్రైమరీ కలవరీ సిస్టమ్స్ పైదృష్టిసారించి 25 సంవత్సరాలుగా తాము పరిశోధనలు చేస్తూనే ఉన్నట్లు వివరించడం జరుగుతుందన్నారు. నిట్ వరంగల్ కి రావడం సంతోషంగా ఉంది ప్రపంచాత్మక సంస్థ పూర్వ విద్యార్థులుగానిట్ వరంగల్ గురించి ప్రపంచానికి ప్రచారం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. వచ్చే ఐదేళ్ల నాటికి నిట్ వరంగల్ దేశంలో మొదటి ఐదు స్థానాల్లోకి తీసుకురావాలి అందుకు విద్యార్థుల కృషి ఎంతో అవసరమని తెలిపారు. అబ్దుల్ కలాం ఆ సాధనలో ముందుకెళ్లాలి భారతదేశం సాంకేతికంగా మానవ వనరులను కలిగి ఉందని బిక్నాజీ ద్వారా మార్పు జరుగుతుందని మెర్మో గన ప్రపంచం కోసం సాంకేతికతను అభివృద్ధి చేయడంలో విద్యార్థులు ముందుండాలి కోరుకుంటున్నారు. దేశం పట్ల అధిక గౌరవాన్ని పెంచుకొని తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా ప్రతి ఒక్కరు ఎదగాలన్నారు.నిట్ వరంగల్ ఇన్స్టిట్యూట్ సైన్స్ టెక్నాలజీ ఇంటర్ డిసిప్లినరీ విధానాల కలయికను కలిగి ఉండటం సంతోషంగా ఉందని తెలిపారు.ప్రస్తుతంక్యాంపస్‌ప్లేస్మెంట్లు అధికసంఖ్యలో పెరగడం అభినందించే విషయం అన్నారు.నిట్ వరంగల్ దేశంలోనే అత్యంత సుపన్నమైనది స్థిర లక్ష్యాన్ని ఎంచుకొని బృందంగా ఏర్పడి కష్టపడితే ఏలాంటి లక్ష్యా నైనా సాధించగలమని విద్యార్థులకు తెలిపారు. ప్రతి ఒక్కరూ జూనియర్ విద్యార్థుల్లో నలుగురిని దత్తత తీసుకొని వారి అభివృద్ధికి సూచనలు అందించాలని తెలిపారు. అనంతరం నిట్ డైరెక్టర్ ఎన్వి రమణ రావు మాట్లాడుతూ 21వ శకోత్సవంలో భాగంగా 98 పీహెచ్డీ 559 ఎంబెక్ 99 ఎంటెక్ 144 ఎంఎస్సీ 56 ఎంఏ పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయడం జరిగింది అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగి నిట్ వరంగల్ ఖ్యాతిని మరింత పెంచి జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి కోరారు. ఈ కార్యక్రమంలో నిట్ రిజిస్ట్రార్ గోవర్ధన్ రావు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

Date: 05/09/2022, Edition: Warangal, Page: 9
Source : https://epaper.prabhanews.com/

ముగిసిన నిట్ కాన్వొకేషన్

కాజీపేట, వెలుగు: వరంగల్ నిట్‌లో రెండ్రోజుల కాన్వొకేషన్ ఆదివారంతో ముగిసింది. రెండోరోజు పీహెచ్‌డీ, పీజీ స్టూడెంట్లకు పట్టాలు అందజేశారు. చీఫ్ గెస్టులుగా సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డా.ఎన్. కలై సెల్వి హాజరయ్యారు. నిట్ డైరెక్టర్ ఎన్ వీ రమణారావుతోకలిసి 889 మందికి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా కలై సెల్వి మాట్లాడుతూ.. మన దేశం సాంకేతికపరంగా అనేక మనరులు కలిగి ఉందంటూ గతంలోనే అబ్దుల్ కలాం అన్నారని, నేడు అవి నిజం అవుతున్నాయన్నారు. టెక్నాలజీ ద్వారా ఎంతోమార్పు



మాట్లాడుతున్న కలై సెల్వి

వచ్చిందన్నారు. మెరుగైన సమాజం కోసం టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో నిట్ స్టూడెంట్లు ముందుండాలని ఆకాంక్షించారు.

V6 వెలుగు Mon, 05 September 2022
https://epaper.v6velugu.com/c/69991536



పట్టాలు పొందిన ఆనందంలో విద్యార్థులు

టెక్నాలజీతోనే మార్పు సాధ్యం

- మధ్య పేజీలో

- నిట్‌ను టాప్-5కి తీసుకురావాలి
- సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ కలైసెల్వి
- పీహెచ్‌డీ పట్టాలతో విద్యార్థుల సంబురాలు
- ఉత్సాహంగా ముగిసిన స్నాతకోత్సవం



నిట్‌కు ప్రపంచ ఖ్యాతిని తీసుకురావాలి

- దేశంలో పుష్కలంగా మానవవనరులు
- అబ్దుల్ కలాం ఆశయసాధనలో ముందుకెళ్లాలి
- కలిసికట్టుగా పనిచేస్తే సాధ్యం కానిది ఏది లేదు
- నిట్ స్నాతకోత్సవ వేదుకల్లో ఎన్. కలైసెల్వి

- ప్రభన్యూస్, కాజీపేట

వివరాలు 9వ పేజీలో..

ఘనంగా ఎన్ఐటి స్నాతకోత్సవం



హనుమకొండ జిల్లా నేటిధాత్రి:

వరంగల్ ఆర్ఇసి ఎన్ఐటీలో ఘనంగా 20వ స్నాతకోత్సవం నిర్వహించారు. చీఫ్ గెస్ట్ గాదాక్టర్ ఎన్ కలైసెల్వి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ సి ఎస్ అర్ ఐ డి డైరెక్టర్ జనరల్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ సెక్రటరీ. దీనితో ఆమె భారతదేశంలోని ఎనిమిది దశాబ్దాల పూర్వ పరిశోధన మరియు అభివృద్ధి ఆర్ అండ్ డి సంస్థకు మొదటి మహిళా డైరెక్టర్ జనరల్గా నిలిచింది. ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ పవర్ సిస్టమ్స్లో దృష్టి సారించి ఆమె పరిశోధనా జీవితం 25 సంవత్సరాలుగా విస్తరించింది."2030 కాన్వొకేషన్ కోసం ఎన్ ఐ టి వరంగల్ కు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రతిష్టాత్మక సంస్థ పూర్వ విద్యార్థులుగా, ఎన్ఐటి వరంగల్ గురించి ప్రపంచానికి ప్రచారం చేయడంలో మీ అందరి బాధ్యత చాలా ఎక్కువ. వచ్చే ఐదేళ్ల నాటికి ఎన్ఐటి వరంగల్ ను టాప్ 5లోకి తీసుకురావడానికి మీరందరూ సహకరించాలని మరియు కృషి చేయాలని కోరుకుంటున్నానన్నారు.

అబ్దుల్ కలాం "భారతదేశం సాంకేతికంగా మానవ వనరులను కలిగి ఉంది" అని అన్నారు. టెక్నాలజీ ద్వారా మార్పు జరుగుతుందని మీరు నమ్ముతున్నాను. మెరుగైన ప్రపంచం కోసం సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో మీరు ముందుండాలని కోరుకుంటున్నాను.

మీ తల్లిదండ్రులు, సంస్థ మరియు దేశం పట్ల అధిక గౌరవం చూపండి

ఎన్ ఈ పి 2020కి బిగ్ సెల్యూట్: ఇతరులను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం మరియు ఎన్ ఈ పి యొక్క ఇటీవలి అమలు ఇతరులను అర్థం చేసుకోవడం మరియు విలువలను కలిగి ఉండటం నేర్చుకోవడానికి దారితీస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను.

తరగతి గది అభ్యాసం మరియు ఇమ్మర్షివ్ ఉన్న ప్రపంచానికి బాధ్యతగా చేయడం రెండు ముఖ్యమైన భాగాలు మరియు విద్యార్థిగా. మీరు బాధ్యతగా చేయడానికి చాలా ప్రాముఖ్యత ఇవ్వాలి. ఇన్నోవేషన్ సైన్స్. టెక్నాలజీ మరియు ఇతర ఇంటర్ డిసిప్లినరీ విభాగాల కలయికను కలిగి ఉండటం నాకు సంతోషంగా ఉంది.కనీసం ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఎంచుకుని, బృందాన్ని ఏర్పాటు చేసి దానిపై పని చేయండి. మనమందరం కలిసి లక్ష్యాలను సాధించగలం. మీరు కార్బన్ ఫుట్ ప్రింట్లను తగ్గిస్తారని, నీటి వృధాను తగ్గిస్తారని మరియు వాటిపై పని చేస్తారని ప్రతిజ్ఞ తీసుకోండి.

మీలో ప్రతి ఒక్కరు మీ జూనియర్లలో కనీసం నలుగురిని దత్తత తీసుకుని వారికి కౌన్సిలింగ్ మరియు కెరీర్ గైడెన్స్ ఇవ్వండి.

ఓక అవ్వీల్ని అయినా స్వీకరించి, ఈరోజే దానిని ప్రాక్టీస్ చేయడం ప్రారంభించండి. వీటిలో దేనినైనా మీరు సాధన చేయగలిగితే, అది ఎన్ఐటి వరంగల్ మరియు దేశానికి గొప్ప సేవ అవుతుంది.తల్లిదండ్రులకు, విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

మెరుగైన ప్రపంచం కోసం సాంకేతికత కోసం కృషి చేయాలి

డా.ఎన్. కలైసెల్వి డైరెక్టర్ జనరల్



ఏఎం న్యూస్ / వరంగల్

మెరుగైన ప్రపంచం కోసం సాంకేతికతలను అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్‌కి డైరెక్టర్ జనరల్ డా.ఎన్.కలైసెల్వి అన్నారు. పీహెచ్ డీ ప్రధాన.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వరంగల్ నిట్ విద్యార్థులకు విలువైన సలహాలను సూచించారు. ఎలక్ట్రోకెమికల్ పవర్ సిస్టమ్స్‌లో దృష్టి సారించినాపరి శోధనా జీవితం 25 సంవత్స రాలుగా విస్తరించిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. మీ తల్లిదండ్రులు, సంస్థ దేశం పట్ల అధిక గౌరవం చూపాలని తెలిపారు. ఎన్ఐటి 2020కి బిగ్ సెల్యూట్ ఇత రులను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం తెలిపారు.ఈ సంవత్సరం మీ క్యాంపస్ ప్లేస్మెంట్లు మంచి సంఖ్యలో పెరిగాయని నేను విన్నాను. ఇది చాలా గర్వించదగిన విజయం అన్నారు. విద్యార్థి యొక్క క్యాలిబర్ గురించి మూడవ పక్షం నుండి గుర్తింపు ఉందన్నారు. ఎన్ఐటి వరంగల్ దాని వనరులకు దేశంలోనే అత్యంత సంపన్నమైనదని అన్నారు. వరంగల్ మొదటి స్థానంలో ఉంది. మీరందరూ కలసి కృషి చేయాలన్నారు.. మీ తల్లిదండ్రుల తర్వాత మీ గురువులు మీ గురించి గర్వపడతారని. మీ గురువులు చాలా బాగా చదువుకున్నారని గుర్తుంచుకోవాలని సూచించారు. కనీసం ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఎంచుకుని, బృందాన్ని ఏర్పాటు చేసి దానిపై పని చేయండని తెలిపారు.వీటిలో దేనినైనా మీరు సాధన చేయగ లిగి తే, అది ఎన్ఐటి వరంగల్ దేశానికి గొప్ప సేవ అవు తుందన్నారు. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ఎన్వీరమణ రావు మాట్లాడుతూ సంస్థ గత ఏడాది కాలంలో సాధించిన పురోగతిపై నివేదికను సమర్పించారు. ప్రస్తుతం యూనివ ర్సిటీ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంక్ 21గా ఉందని,టాప్టెన్ ఇన్స్టిట్యూట్ లలో నిలిచేందుకు వ్యూహాలను రూ పొందిస్తున్నామని చెప్పారు. 893 మంది యువి విద్యార్థులకు ఈరోజు పట్టాలు ప్రదానం చేశారు 2021 22లో 646 యువి విద్యార్థులు. 486 పిజి విద్యార్థులతో సహా రికార్డు స్థాయిలో 1132 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు.

Members of Institute Information Advisory Committee (IIAC)

Sl. No.	Department	Name of In charge of Department Information	Designation	Mobile number	E-mail
1	ADVISOR (QA&AA)	Dr. S. Srinivasa Rao	Professor	8332969313	Advisor_qaaa@nitw.ac.in sneni@nitw.ac.in
2	ASSOCIATE DEAN (ACADEMIC AUDIT)	Dr. K. Thangaraju	Professor	8332969720	asd_aa@nitw.ac.in
3	CIVIL	Dr. R. Ramesh Nayaka	Assistant Professor	9962262909	rameh.n@nitw.ac.in
4	ELECTRICAL	Dr. T.VinayKumar	Assistant Professor	9885281148	vinaykumar@nitw.ac.in
5	MECHANICAL	Dr V.P. Chandramohan	Professor	8332969329	vpcm80@nitw.ac.in
6	ECE	Dr. G. Arun Kumar	Assistant Professor	9491065971	g.arun@nitw.ac.in
7	M&M	Dr. G. Brahma Raju	Associate Professor	8332969389	gbraju@nitw.ac.in
8	CHEMICAL	Dr. Sampath Kumar	Assistant Professor	8497968889	pskr@nitw.ac.in
9	CSE	Dr. Sangharatna Godboley	Assistant Professor	7013306805	sanghu@nitw.ac.in
10	BIOTECH	Dr. Soumya Lipsa Rath	Assistant Professor	7978293479	slrath@nitw.ac.in
11	MATHEMATICS	Dr. Y. Srinivasa Rao	Assistant Professor	9494776866	ysr@nitw.ac.in
12	PHYSICS	Dr. Jayalakshmi	Associate Professor	8332969477	jayalakshmiv@nitw.ac.in
13	CHEMISTRY	Dr.K. Hari Prasad	Associate Professor	9550803036	harikokatla@nitw.ac.in
14	SOM	Dr. P. R. C. Gopal	Assistant Professor	9843716992	prcgopal@nitw.ac.in
15	HUMANITIES&SOCIAL SCIENCES	Dr. Madhumathi P.	Assistant Professor	9943401929	madhumathi.p@nitw.ac.in
16	Centre for Career Planning & Development	Dr. M J Devidson	Head, (CCPD)	9490165357	ccpd_hod@nitw.ac.in
17	General Coordinator-I	Dr. S. Vidyasagar	Associate Professor	9490164976 8332969463	vidyasagars@nitw.ac.in
18	General Coordinator -II	Dr. T. Rahul	Assistant Professor, SOM	8978264848	rahult@nitw.ac.in

Published by Institute Information Advisory Committee (IIAC), NIT Warangal

Email: editor_newsletter@nitw.ac.in